ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

12-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 252, పేజీలు : 10+6 వెల : 6.50

మహాకాళ్ కారిడార్‌ను ప్రారంభించిన ప్రధాని

భారత్ ఆర్థికవృద్ధి 6.8 శాతం మాత్రమే 5లో

# వచ్చేనెల నుంచి ధాన్యం కొనుగోళ్లు



## సుప్రీం కొత్త చీఫ్ జస్టిస్‌గా చంద్రచూడ్!

### నామినేట్ చేసిన ప్రస్తుత సిజెఐ లలిత్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** దేశ అత్యున్నత న్యాయస్థానానికి కొత్త ప్రధాన న్యాయమూర్తి రాబోతున్నారు. ఆయన 50వ చీఫ్ జస్టిస్ కాబోతున్నారు. సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ మంగళవారం ఈ మేరకు సిఫారసు చేశారు. నవంబర్ 9వ తేదీన కొత్త సిజెఐ ప్రమాణ స్వీకరాం చేయనున్నారు. జస్టిస్ యుయు లలిత్ వచ్చే నెల 8వ తేదీన పదవీ విరమణ చేయబోతోన్నారు. ఫలితంగాకొత్తసిజెఐ పేరును ఆయన సిఫారసు చేయాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తదుపరి సిజెఐగా నియామకం కానున్నారు. ఈమేరకు ఆయన పేరును ప్రస్తుత సిజెఐ యుయు లలిత్ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. దీనికి సంబంధించిన అధికారిక లేఖను జస్టిస్ చంద్రచూడ్ చేతికి అందచేశారు. ఇదే అంశంపై ఆయన కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖకు లేఖ రాయనున్నారు. కొత్త ≫2



ధాన్యం సేకరణ, అనుబంధ రంగాలపై సిఎం జగన్ సమీక్ష

పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్కెట్లో ప్రభుత్వ జోక్యం

నూకల నుంచి ఇథనాల్ తయారీ

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవం బరు మొదటివారం నుంచి ధాన్యం కొనుగోళ్ళను ప్రారంభిస్తామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు ఇందుకోసం మొత్తం 3,423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొగా కు రైతులకు నష్టం రాకుండా తగిన రీతిలో చర్యలు తీసుకుం టున్నామన్నారు,పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్కెట్లో ప్రభుత్వ అధికారులు నిరంతరం జోక్యం చేసుకోవాలన్నారు.దీని వల్ల ధరలు పతనం కాకుండా రైతులకు మేలు జరుగుతుం ద న్నారు.బ్రోకెన్ రైస్‌ను ఇథనాల్ తయారీకి వినియోగిస్తామన్నారు. ఇఫ్కో ద్వారా ఒకప్లాంటు, మహీంద్రా ద్వారా మరో ప్లాంటు ఇథనాల్ తయారీ కాబోతుం దన్నారు.ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సాయిల్ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. దీని ద్వారా ఆధునిక పద్దతుల్లో మట్టిపరీక్షలు జరి పించి.నేలకు అనుకూల పంటను సూచిస్తామన్నారు.రాష్ట్రంలో ధాన్యానికి ఎక్కడైన తగిన ధర రాకుంటే వెంటనే సీఎం యాప్ ద్వారా సమాచారాన్ని అందించాలన్నారు.ఈ నెల 17న ఈ ఏడాది రైతు భరోసా రెండో విడుతకు అన్ని విధాలుగా సిద్దమవుతున్నట్లు సీఎం జగన్ తెలిపారు.ధాన్యం సేకరణ, వ్యవసాయ అనుబంధ కార్యకలపాలపై వ్యవసాయ పౌకసరఫరాలశాఖలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో మంగళవారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదిలోగా రైతుల అథంటికేషన్ పూర్తి చేయాలన్నారు.ఇందుకు సంబంధించి పకడ్బందిగా సోషల్ ఆడిట్ కుడా పూర్తి చేయాలన్నారు. నిర్దేశించుకున్న టైంలైన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. 14.10లక్షల హెకార్టుల్లో వరి పండించాలని అధికారులు అంచనా వేసారు.అన్న సమయానికే ధాన్యం కొనుగోళ్ళకు రంగం సిద్దం చేస్తున్నామన్నారు.మాయిశ్చరైజర్ మీటరు,అనాలసిస్ కిట్,హస్కరిమూవర్,ఫోకర్స్,ఎనామెల్ ప్లేట్స్, జల్లించే పరికరాలతో సహా వీటన్నింటిని కుడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో రైతులను మోసగిస్తున్న దళారీ వ్యవస్థను సమూల నిర్మాణం చేస్తామన్నారు.ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి అత్యంత శక్తివంతమైన ఆదాయ వనరుగా వ్యవసాయాన్ని భావిస్తాం దన్నారు.ఈ రంగం అభివృద్దికి వ్యయంతో నిమిత్తం లేకుండా అత్యంత ఉపయుక్తశక్తివంతమైన వ్యవస్థలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్థగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు.ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు వేసామన్నారు ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డా యన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు.రైతులందరికి శాశ్వతంగా ఆర్డీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ నిర్మాణాలు నిర్దిష్ట వ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు.సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభి స్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్దితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత్తనంగాని,ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్‌చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్దితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్ధను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తకు వ ధరకు పంటను అమ్ముకోవాల్సి న పరిస్దితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలాకాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడంజరుగుతుందన్నారు. ఇదంతా కూడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇవన్నీ కూడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ ≫2

# వారి కుట్రలు సాగనివ్వం



మంగళవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయిరెడ్డి

విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదనే వారి పన్నాగం

ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్నారు.

త్వరలో మీడియా రంగంలోకి వస్తా : ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదని కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కుట్రలు సాగుతున్నాయని, టీడీపీతో పాటు ఆ పార్టీ అనుకూల మీడియా ఇష్టానుసారంగా రాతలు రాస్తున్నాయని ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా దసపల్లా భూములు, ఇతర భూముల విషయంపై ఇతర విషయాలపై వైఎస్సార్‌సీపీపై దురుద్దేశంతో టీడీపీ అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. విశాఖ పరిపాలన రాజధాని కాకూడదనే దురుద్దేశంతోనే ఈ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. అమరావతిలో భూములు ద్వారా లక్షల కోట్లు ఆర్జించాలనే యోచనతోనే ఈ విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దసపల్లా భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేశామని, ప్రభుత్వ నిర్ణయంతో 400 కుటుంబాలకు మేలు జరిగిందని వివరించారు. దసపల్లా భూముల విషయంలో బిల్డర్లు, యజమానులు కలిపి అది ప్రభుత్వ భూమికాదని క్లారిటీ ఇచ్చారని, ప్రయివేటు భూమిని 22ఎ నుంచి తీసేస్తే తప్పు ఏముందన్నారు. అక్కడి భూముల్లో 64 మందికి 54 మంది చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారేననిచెప్పారు. ఇందులోనూ బెనిఫిట్ అయ్యింది చంద్రబాబు సామాజికవర్గం వారేనని వివరించారు.విశాఖకు పరిపాలనారాజధాని రాకూడదని టీడీపీ, కొన్ని పత్రికలు కుట్రలు చేస్తున్నాయని తెలిపారు. వికేంద్రీకరణపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని, కొన్ని పత్రికలు టీడీపీ కరపత్రం కంటే దిగజారిపోయాయని అసహనం వ్యక్తం చేశారు. ఆయా యాజమానులకు నైతిక విలువలు లేవన్నారు. తనకు విశాఖలోని సీతమ్మధారలో ఒకే ఒక్కప్లాట్ వుందని, అది తప్పా విశాఖలో ఎటువంటి ఆస్తులు లేవని స్పష్టం చేశారు. భూముల కొనుగోళ్ళు, అమ్మకాల్లో తన పాత్ర ఎక్కడ లేదని, తన కుమార్తె కుటుంబం 40ఏళ్ళ నుంచి వ్యాపారంలో వుందన్నారు. ఫార్మా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్ అనేక రంగాల్లో వున్నారన్నారు. అమరావతిలో జరిగింది ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని, బ్రాహ్మిణి సంపాదిస్తే బాలకృష్ణది అవుతుందా లేక బ్రాహ్మిణిది అవుతుందా అని ప్రశ్నించారు. తన అల్లుడికి ప్రపంచవ్యాప్తంగా 100 బ్రాంచ్‌లు ఉన్నాయని, దేశంలోని టాప్ 5 కంపెనీలో ఒకటని ఆయన వివరించారు. దసపల్లా భూములపై నిర్ణయం చంద్రబాబు తీసుకోవాలని, అతను తీసుకోలేదు కాబట్టే తాము నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా భూములు విషయంపై, ఇతర విషయాలపై వైసీపీ పార్టీని దురుద్దేశంతో టీడీపీ అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తుందని, విశాఖ రాజధాని ఏర్పాటు కాకూడదనే ఈ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. టీడీపీ దాని అనుకూల శ్రేణులు ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కార్యక్రమం చేపడుతున్నారని, అమరావతిలో భూములు ద్వారా లక్షల కోట్లు సంపాదించాలని వారు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. దసపల్లా భూములపై అనేక రాతలు రాస్తూ విజయసాయిరెడ్డి సమాధానం చెప్పాలంటున్నారని, ఆ భూములపై యాజమానులు, బిల్డర్లు ఇప్పటికే సమాధానం ఇచ్చారని స్పష్టం చేశారు. దసపల్లా భూములపై వంద కేసులు ఉన్నాయని, అధికారులపై కోర్టుధిక్కరణ కేసులున్నాయని, అందుచేతనే ప్రభుత్వ పరంగా22ఎనుంచి తీసే చర్యతీసుకున్నామని ఆయన వివరించారు.

**మీడియా రంగంలోకి నేను వస్తున్నా:** మీడియా రంగంలోకి త్వరలో వస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఛానెల్ పెడతున్నానని, ఇంకా పత్రికను కూడా పెడతానని, అవసరమనుకుంటే రియల్ ఎస్టేట్ రంగంలోకి కూడా దిగుతానని ఆయన స్పష్టం చేశారు. ఏ మీడియా వుందని మిడిసిపడుతున్నారో.. అదే మీడియా రంగంలోకి వస్తానని ఆయన వివరించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, అనకాపల్లి ఎంపీ సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లాఅధ్యక్షులు ముత్తంశెట్టిశ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, అదీప్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం బిజెపి ఓబిసి సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

# కుటుంబ పార్టీల వల్ల బిసిలకు అన్యాయం

### రాష్ట్రంలో బిసి మంత్రులకు స్వేచ్ఛ లేదు: సోము వీర్రాజు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** బిసి సంక్షేమంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉత్తిమాటలు తప్ప,వారి సంక్షేమానికి ఏమీ చేయడం లేదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఒక రోజు పాటు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు గోపి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసారు.అనంతరం సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రంలో బిసి సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్నదేమి లేదన్నారు.దేశ వ్యాప్తంగా బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పనిచేస్తున్న పార్టీ బిజెపి అన్నారు. డినోటిఫైడ్ ట్రైబ్స్ కోసం ప్రధాన మంత్రి 10వేల కోట్ల బడ్జెట్‌ను ప్రతేఉ్యకంగా కేటాయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం వల్లే బిసిలకు సముచిత గౌరవం దక్కుతోందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అన్నివర్గాల వారిని అభివృద్ధి వైపు మోడీ తీసుకెళ్తున్నారన్నారు. దేశాన్ని ఆర్థికంగా ప్రపంచంలో 5వ స్థానానికి తీసుకెళ్ళిన ఘనత మోడీదేనన్నారు. నిమ్న ≫2

## 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రా'గా



# ఎపిని ప్రకటించండి

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ,అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ అరాచకాలకు పరిమితి లేకుండా పోయిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆరోపించారు.అధికార,పాలనా వికేంద్రీకరణపేరిట దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ఏపీ ప్రభుత్వ విధానాలపై పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే దిశలో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాను ఒక రాష్ట్రంగా మార్చాలన్నారు.ఏపీ సంయుక్త రాష్ట్రాలుగా ప్రకటించాలని పవన్ కీలక వ్యాఖ్యలు చేసారు. ఏపీ లోని అధికార వైకాంగ్రెస్ పార్టీపై పవన్ కల్యాణ్ ట్వీటరు వేదికగాను,వీడియోల ద్వారాను విరుచుకుని పడుతున్నారు.ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ తనదైన శైలిలో ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ వస్తున్నారు. దేనికీ గర్జనలు? అంటూ ఆయన నిన్న ట్వీటరు వేదికగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆయన తీవ్ర స్దాయిలో ధ్వజమెత్తారు.ఈ నెల15న అధికార పార్టీ తలపెట్టిన విశాఖ గర్జన కార్యక్రమాన్ని ఆయన ఏద్దేవా చేసారు,అస్సలు ఈ కార్యక్రమం ఎవ్వరి కోసమని ప్రశ్నించారు.ఈ నేపధ్యంలో ఆయన మంగళవారం కూడ వైకాంగ్రెస్ పార్టీపై ఘాటైన విమర్శలు చేశారు.ఈ మేరకు ఆయన ట్వీట్‌లు చేశారు. ఏపీని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రగా ప్రకటించాలని పవన్ ఎద్దేవా చేశారు. వికేంద్రీకరణే సర్వతోముఖాభివృద్ధికి మంత్రం అనుకుంటే మూడు రాజధానులే ఎందుకు, 26 జిల్లాలను రాష్ట్రాలుగా ప్రకటించి,26 రాజధానులను ఏర్పాటు చేయమన్నారు. చట్టం,న్యాయవ్యవస్థ,రాజ్యాంగానికి మీరు అతీతం అన్నట్లు భావిస్తుంటారని,అలాగే ప్రవర్తిస్తుంటారని కదా,ప్రజల అభిప్రాయంతో సంబంధం లేదు కదా వీకు ఏ మాత్రం సంకోచించకండన్నారు,రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అమలు చేయంటూ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో పరిపాలన వికేంద్రీకరణ అంటుందోనంటూ నిలదీసారు. ఆయన ట్వీట్‌లపై అధికార వైకాంగ్రెస్ ≫2

## నెల్లూరు పౌరసరఫరాల సంస్థలో

# నిధులు పక్కదారి!

రెండున్నరేళ్లలో రూ. 29కోట్లు స్వాహా!

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే పాత్రధారి?



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని జిల్లా పౌరసరఫరాలసంస్ధ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా అక్షరాలా రూ. ఇరవైతొమ్మిది కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు (రూ. 29,78, 28,804)నిధుల పక్కదారి పట్టాయి. జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ అవినీతి భాగోతం అంతర్గత ఆడిట్‌లో బయటపడింది. 'పౌరసరఫరాలసంస్ధలో పక్కదారి పట్టిన నిధులు' పేరిట వార్త' దినపత్రిక ఆదివారం జిల్లా టాబ్లాయిడ్‌లో ప్రచురించిన కధనానికి స్పందించిన రాష్ట్ర పౌరసరఫరాలసంస్ధ అధికారులు, జిల్లా అధికారులు ఈ వైనంపై ఆరా తీయడంతో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పౌరసరఫరాలసంస్ధ కార్యాలయంలోని అకౌంట్‌సెక్షన్‌లో పనిచేస్తున్న ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఈ భారీస్కామ్‌కు ప్రధాన సూత్రదారి కావడం గమనార్హం. 2020-21, 2021-22, 2022-23 (సెప్టెంబర్ నెల)కు సంబంధించి రెండువారాలుగా ఆడిట్ జరుగుతుండగా ఆ సమయంలోనే రూ. 68.79కోట్లు ప్రభుత్వ నిధులు పక్కదారిపట్టినట్లు బయటపడింది. పౌరసరఫరాసంస్ధకు సంబంధించిన అద్దెగోడవున్లకు చెల్లించాల్సిన అద్దె డబ్బులతో పాటు. ధాన్యం తోలిన రైతులకు చెల్లించాల్సిన రవాణాఛార్జీలు వరకు ఈ ప్రబుద్దులు పక్కదారి పట్టించడం గమనార్హం. మొత్తం రూ. 29.78 కోట్లు కొంతవరకు ఆన్‌లైన్ పేమెంట్ల ద్వారా పక్కదారిపట్టగా మరికొంత చెక్కుల రూపంలో పక్కదారిపట్టడం గమనార్హం. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి, స్టేజ్-2 కాంట్రాక్టర్ వారితో కుమ్మక్కైన కార్యాలయ అధికారులు రూ.లక్షల ≫2



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

## హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోం

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

**కడప కార్పొరేషన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** రాయలసీమ వాసులు గతంలో రాజధాని కోల్పోయారు ఇప్పుడు హైకోర్టు వస్తే అభివృద్ధి అవుతుంది. కర్నూలులో హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోమని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. రాయలసీమ అభివృద్ధి కోసం హైకోర్టు కోసం జేఏసీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. టిడిపి, బిజెపి, సీపీఐలు అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలని కోరుకున్నారని గుర్తు చేశారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకించటం భావ్యం కాదన్నారు. ఉత్తరాంధ్ర వైసీపి ఎమ్మెల్యేలు రాజీనామాలకు భయపడిపోయామనడం సరైంది కాదన్నారు. రాజీనామాలలు చేయడం మాకు కొత్త కాదన్నారు. మంగళవారం కడప నగరంలో వైసిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ.లక్ష కోట్లు వెచ్చించినా ప్రయోజనంలేదు. టిడిపి హయాంలో రూ. 15వేల కోట్లు ఖర్చు చేసిన ఏమి నిర్మించగలిగారన్నారు. ఇప్పుడు మరో రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒరిగేది ఏమీలేదని తెలిపారు. కొన్ని నెలలుగా వికేంద్రీకరణపై చర్చలో భాగంగా కొందరుప్రాంతీయ విద్వేషాలు ≫2

## అధికార లాంఛనాలతో ములాయం అంత్యక్రియలు 2లో




మంగళవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో ఆరోగ్యరక్షణ సదస్సును ప్రారంభించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రా'గా ఏపిని ప్రకటించండి

≫ పార్టీ నేతలు, మంత్రులు పూటైన ప్రతి విమర్శలు చేసారు.ఆయన తెలుగుదేశం పార్టీ ఆడిచినట్లు ఆడుతున్నారన్నారు.ఆయన ఉండేది హైదరాబాద్‌లోనే అన్నారు.ఆయన విదేశాల్లో సినిమా షూటింగ్‌ల్లో గడుపుతూ ఏపీలో పరిస్థితులపై అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్నారు. చంద్ర బాబు రాసిచ్చిన స్క్రిప్టునే పవన్ కల్యాణ్ చదువుతున్నారని ఆరోపించారు.ఆయన ఉత్త రాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి వ్యతిరేకమన్నారు.అధికార పార్టీ నేతల తీవ్ర ఆరోపణల నడుమ తాజాగా పవన్ కల్యాణ్ ట్వీటరు వేదిక ఘాటుగా బదులిచ్చారు. మరో వైపు అమెరికాలోని సౌత్ డకోటాలో ఉన్న మౌంట్ రష్‌మోర్ ఫోటోని పవన్ పోస్ట్ చేస్తూ, దాన్ని రుషికొండకు అన్వయించారు. ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛ,విశ్వాసాలకు మౌంట్ రష్‌మోర్ చిహ్నమని పేర్కొన్నారు. రుషికొండ పర్వత శ్రేణుల్లో ఉన్న మౌంట్ డిల్ మాంగే మోర్ ధన,వర్గ, కుల స్వామ్యానికి చిహ్నమంటూ కొంతమంది వ్యక్తులఫోటోలతో ఉన్న కార్టూన్‌ను ఆయన పోస్ట్ చేశారు. రాష్ట్ర ప్రజా ఆకాంక్షలు భిన్నంగా స్వార్థ ప్రయోజనాల కోసం దురా గ్రహంగా వ్యవహరించ వద్దని ఆయన సీఎం జగన్‌ను హెచ్చరించారు.

# కుటుంబ పార్టీల వల్ల బిసిలకు అన్యాయం

≫ వర్గాల వర్గీకరణ చేయమన్న వైసిపి పట్టించుకోవట్లేదన్నారు. వైసిపి,టీడీపీ పార్టీలు తమలపాకులు బిసిలకు,తాంబూలాలు అగ్ర వర్గాలకు ఇవ్వారన్నారు.ఏపీలో బిసిలకు,ఎస్‌లకు పదవులు ఇవ్వారు కాని వారికి పవర్ ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో మైండ్ గేమ్ పాలిటిక్స్ నడుపుతుంది వైసిపి.క్యాపిటల్ కట్టకుండా నాటకాలు ఆడుతున్నారన్నారు. రాయలసీమకు నీళ్ళు ఇవ్వని కెసిఆర్‌పై మాట్లాడే దమ్ము వైకాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. నడి రోడ్డుపై రైతులు రాజధాని కోసం నడుస్తుంటే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి నాయకులకు వ్యక్తిత్వం లేదని, సీఎం ఇచ్చిన స్క్రిప్ట్‌ను మంత్రులు,ఎంఎల్‌ఏలు చదువుతున్నారన్నారు.కుటుంబ రాజకీయాలు,దందాలు, అవినీతి కోసం ప్రాంతీయ పార్టీలున్నాయన్నారు. బాధ్యతగా ఏపీ అభివృద్ధి కోసం ఆలోచన చేస్తున్న ఏకైన పార్టీ బిజెపి పార్టీ మాత్రమే నన్నారు. 60 సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్రమోడీ 8 సంవత్సరాల్లో చేశారని,అదే విధంగా అభివృద్ధి విషయంలో బ్రిటన్ దేశాన్ని దాటుకుని ఉన్నామన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. సోలార్ పవర్‌ను విదేశాలకుఇచ్చే పరిస్థితి త్వరలో చేరుకోబోతున్నామని ఆ విధంగా ప్రధాని నరేంద్రమోడీ బాటలు వేస్తున్నారన్నారు. ఓబీసి మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్పాల్జీ మాట్లాడుతూ ఓబీసిలకు న్యాయం చేసిన ఏకైక ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరేనన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వచ్చిన తర్వాత మాత్రమే ఓబీసిలకు న్యాయం జరిగిందని పలు ఉదాహరణలు పేర్కొన్నారు. ఓబీసి మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారథి,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు,జిల్లా అధ్యక్షుడు బబ్బూరి శ్రీరాం,ఓబిసి మోర్చా నేతలు పట్నాయక్,వీరాంజనేయులు తదితరులు వేదికను అలంకరించారు.

## నెల్లూరు పౌరసరఫరాల సంస్థలో నిధులు పక్కదారి!

≫ రూపాయల విలువైన సెల్‌ఫోన్లు వాడుతున్నా...రూ. కోట్లాది రూపాయల విలువైన విల్లాలు కొనుగోలు చేస్తున్నా...ఒక్కొక్కరు ఒకటికి మూడు కార్లు, బుల్లెట్‌వాహనాలు కొనుగోలు చేసి తిరుగుతున్నా పౌరసరఫరాలసంస్థ ఉన్నతాధికారులు-జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడం, జిల్లా మేనేజర్ కార్యాలయంలో ఏం జరుగుతుందో..తెలుసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. భారీస్థాయిలో నిధులు దుర్వినియోగమైనట్లు ఆడిట్‌లో బట్టబయలు కావడం గమనార్హం.

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే పాత్రధారి..?:** పౌరసరఫరాలసంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయంలో అకౌంట్‌సెక్షన్‌లో పనిచేస్తున్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే ఈ భారీ అవినీతి పాత్రదారిగా నిర్ధారణ అయింది. ఆయనతో పాటు జిల్లాలో పౌరసరఫరాలసంస్థకు చెందిన ఓ స్టేజ్-2 కాంట్రాక్టర్‌కు కూడా ఇందులో భాగస్వామ్యం వున్నట్లు స్పష్టమైంది. నెట్‌బ్యాంకింగ్ ద్వారా రూ.కోట్లాది రూపాయల నిధులను పంపాల్సినవారికి కాకుండా ఆ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తన బంధువులకు, స్నేహితుల అకౌంట్లకు పంపినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించడం గమనార్హం. అకౌంట్ సెక్షన్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఒక అసిస్టెంట్ మేనేజర్ ఆ పైనా జిల్లా మేనేజర్ వున్నప్పటికీ వారు ఈ అవినీతి భాగోతాన్ని సంవత్సరాలుగా పట్టించుకోకపోవడం విమర్శలకు..అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ మేనేజింగ్ డైరెక్టర్-వైస్‌చైర్మన్ వీరప్యాండన్, కమిషనర్ అరుణ్‌కుమార్‌లు గత నెల నెల్లూరుకు రాగా అంతకు ముందు రోజు నుండే జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో ఆడిట్ జరుగుతుండడం అది నిన్నటివరకు కొనసాగడం గమనార్హం. మేనేజింగ్ డైరెక్టర్-కమిషనర్‌లు వచ్చి వెళ్ళిన మరుసటి రోజే ఈ అవినీతి భాగోతం బయటపడగా జిల్లా మేనేజర్ కలెక్టరేట్ ఆవరణంలోని బ్యాంకుకు వెళ్ళి నిర్ధారణ చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి అంశంలోనూ అవినీతి జరిగినట్లు నిర్ధారణ చేసుకున్న ఆడిట్ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఆ రికార్డులను విజయవాడకు పంపుతూ తర్వాత రికార్డులను ఆడిట్ చేస్తుండడం గమనార్హం. సదరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి 2007లో ఉద్యోగంలో చేరగా ప్రస్తుతం రెండున్నర సంవత్సరాలకు సంబంధించి ఆడిట్ జరుగగ నేపధ్యంలో 2007 నుండి ఆడిట్ జరిగితే ఇంకెంత నిధులు పక్కదారి పట్టాయో వెలుగులోకి వచ్చే అవకాశం వుంది.

**డిఎంతోపాటు ఐదుగురు అధికారుల సస్పెన్షన్:** జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ కార్యాలయం వేదికగా జరిగిన రూ. కోట్లాది రూపాయల కుంభకోణానికి సంబంధించి ప్రాథమికంగా బాధ్యులుగా గుర్తించిన ఐయిదుమంది అధికారులపై వేటు పడింది. జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మతోపాటు గతంలో నెల్లూరులో పనిచేసి ప్రస్తుతం బాపట్లలో పనిచేస్తున్న సిహెచ్.జయశంకర్ (అసిస్టెంట్ మేనేజర్-అకౌంట్స్),గతంలో నెల్లూరులో పనిచేసి ప్రస్తుతం ప్రకాశంజిల్లాలో పనిచేస్తున్న ఎస్.రామయ్య (అసిస్టెంట్ మేనేజర్-జనరల్), నెల్లూరులోనే పనిచేస్తున్న ఎంవీపీవీశర్మ (అసిస్టెంట్ మేనేజర్-జనరల్), నెల్లూరులోనే పనిచేస్తున్న టి.అరుణ్‌కుమార్ (డీలింగ్ అసిస్టెంట్-క్యాష్)లను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ మేనేజింగ్ డైరెక్టర్-వైస్‌చైర్మన్ వీరప్యాండన్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. అంతర్గత ఆడిట్‌లో బయటపడ్డ నిధుల దుర్వినియోగానికి సంబందించి వీరిపై ఈ వేటు పడింది. జిల్లా పౌరసరఫరాసంస్థ మేనేజర్ పద్మను సోమవారంరాత్రి విధుల నుండి తప్పించి రాష్ట్ర పౌరసరఫరాసంస్థ కార్యాలయంలో రిపోర్టుచేసుకోవాలని ఆదేశించగా పక్కరోజే ఆమెపై సస్పెన్షన్ వేటు పడడం గమనార్హం.

**అక్షరాలా రూ. 29,78,28,804 కోట్ల నిధులు దుర్వినియోగం:** జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్‌సెక్షన్ వేదికగా జరిగిన ఈ స్కామ్‌లో అక్షరాలా రూ. 29,78,28,804 రూపాయలు పక్కదారిపట్టినట్లు అధికారికంగా నిర్ధారించడం గమనార్హం. టి.సునీల్‌కుమార్ టీమ్‌లీడర్‌గా గల ఆడిట్‌బృందం రెండువారాల పాటు జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో అంతర్గత ఆడిట్ నిర్వహించింది. 2020-21, 2021-22, 2022-23 (సెప్టెంబర్ వరకు)లకు సంబందించి జరిపిన ఈ ఆడిట్‌లో ఆ మేరకు (రూ. 29.78 కోట్లు) నిధులు పక్కదారి పట్టడం గమనార్హం. ఆడిట్ బృందం ఇచ్చిన నివేదిక మేరకు 2020-21 ఆర్థిక సంవత్సరంలో 4,26,63,760 రూపాయలు, రూ. 2,25,78,061 రూపాయలు (మొత్తం రూ. 6,52,41,821 రూపాయలు), 2021-22లో 2,59,01,522 రూపాయలు, రూ. 13,11,50072 రూపాయలు ( మొత్తం రూ. 15,70,51,594 రూపాయలు). 2022-23 సెప్టెంబర్ నెల వరకు రూ. 7,55,35,389 రూపాయలు దుర్వినియోగం కావడం గమనార్హం. మొత్తంమీద రూ. 29,78,28,804 రూపాయలు పక్కదారిపట్టినట్టు ఆడిట్ బృందం తేల్చింది. కాగా ఈ నిదులన్నీ ఆన్‌లైన్ పేమెంట్ల రూపంలో-చెక్కులరూపంలో పక్కదారి పట్టడం గమనార్హం. 01,04,2020 నుండి 30.09.2022 వరకు ఎస్‌బీఐ, యుబీఐల ద్వారా ఈ నిధులు ఇతరుల అకౌంట్లలో జమ అయినట్లు ఆడిట్‌బృందం తేల్చింది. ఇందులో రూ. 6,16,03,118 రూపాయలుకలెక్టరేట్‌లోని ఎస్‌బీఐశాఖద్వారా ఆన్‌లైన్ పేమెంట్లు జరిగినట్లు, రూ. 23,62,25,686 రూపాయలు చెక్కులరూపంలో (ఎస్‌బీఐ-యుబీఐ) చెల్లించినట్లు ఆడిట్‌బృందం పేర్కొంది. ఇవన్నీ రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారుల అనుమతి లేకుండా జరిగినట్లు ఈ అనధికార చెల్లింపులలో డిఎం కార్యాలయంలో డేటాఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సందెపూడి శివకుమార్, స్టేజ్-2 కాంట్రాక్టర్ అయిన సిహెచ్.దయాకర్, జి.ప్రశాంతి, చీపురుపల్లిరాజులతోపాటు శివలావణ్య ఏజెన్సీస్ బాధ్యులుగా ఆడిట్ బృందం నిర్ధారించడం గమనార్హం.



మంగళవారం యుపిలో ములాయం భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

# ములాయంకు కన్నీటి వీడ్కోలు

## అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

### హాజరైన రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్, సిఎంలు ఆదిత్యనాథ్, భూపేశ్ బఘేల్, గెహ్లాట్, కెసిఆర్, మాజీ సిఎం చంద్రబాబు ప్రభృతులు

**లక్నో:** సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో ఘనంగా జరగాయి. మంగళవారం సాయంత్రం ములాయం పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తయ్యాయి. కుటుంబసభ్యులు, అభిమానులు అశ్రునయనాలతో తమ నేతాజీకి అంతిమ వీడ్కోలు పలికారు. ములాయం స్వగ్రామం యుపిలోని మైన్‌పురి జిల్లా సైఫయిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన పార్థివదేహాన్ని తరలిస్తున్నంతసేపు నేతాజీ అమర్ రహే అన్న నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. తండ్రి అంత్యక్రియల్ని ఎస్పి అధినేత అఖిలేశ్‌యాదవ్ నిర్వహించారు.

దిగ్గజ నేతకు అంతిమ వీడ్కోలు పలికేందుకు దేశంలోని పలు పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. దహన సంస్కారాలకు ముందు ఆయన పార్థివదేహాన్ని సైఫయిలోని నుమాయిష్ గ్రౌండ్‌లో ఉంచగా..ఆయా పార్టీల నేతలు నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోపాటు పలువురు రాష్ట్ర మంత్రులు ములాయం అంత్యక్రియలకు హాజరయ్యారు. కాంగ్రెస్ నేతలు మల్లికార్జునఖర్గే, కమల్‌నాథ్, ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బఘేల్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్,ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్, ఆర్‌ఎల్‌డి చీఫ్ జయంత్‌చౌదరి, సమాజ్‌వాదీపార్టీ ఎంపి జయాబచ్చన్,ఆమె కుమారుడు అభిషేక్ బచ్చన్, ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్, తదితరులు అంత్యక్రియలకు హాజరైనవారిలో ఉన్నారు.

ములా యం అంత్యక్రియలకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్,ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబు నాయుడు కూడా హాజరయ్యారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ములాయం సోమవారం ఉదయం గురుగ్రామ్‌లోని మేదాంత ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన గౌరవార్థం యుపి ప్రభుత్వం మూడు రోజుల సంతాప దినాలను ప్రకటించింది.

# హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోం

≫ రెచ్చగొడుతున్నారు. అమరావతి నిర్మాణం పేరుతో భ్రాంతి కలిగించారు. టిడిపి నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాఉ. ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందనేది సాక్ష్యాలతో అసెంబ్లీలో నిరూపించామన్నారు. అమరావతి రైతుల పాదయాత్ర ఒక బూటకమన్నారు. అమరావతి ఉద్యమం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం తగదన్నరు. ఒక ప్రాంత ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఉద్యమం చేస్తున్న రైతులు నిజమైన రైతులు కాదని, కమర్షియల్ ఐఫోన్. ఐ వాచ్‌లు వాడుతున్న వారు రైతులు కాదన్నారు. ప్రాజెక్టుల కోసం త్యాగం చేసిన వారు నిజమైన రైతులని తెలిపారు. అసాధ్యమైన రాజధానిని నిర్మించామని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం అక్కడ టి కోట్టు కూడా లేదన్నారు. అమరావతికి పెట్టిన ఖర్చు వైజాగ్‌లో పెట్టి ఉంటే అన్ని విధాలుగా అభివృద్ధి అయ్యేదని పేర్కొన్నారు. కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటును ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టుటను పరిశీలించాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రోజుకు ఒక స్టాండ్ మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన తన విధానాలు పలుమార్లు మార్చారన్నారు తెలిపారు. బిజెపి నేతలు కూడా అమరావతి రాజధాని అంటున్నారు. రాయలసీమ డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్ కుమార్, గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ కరిముల్లా, వైసిపి సీనియర్ నాయకులుఅప్జల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 'హాస్టళ్లకు వెళ్లి సమస్యలు పరిష్కరించండి'

**సచివాలయం, అక్టోబర్11, ప్రభాతవార్త:** జిల్లాల వ్యాప్తంగా ఉండే సంక్షేమ హాస్టళ్లకు వెళ్లి క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవాలని డీడీల సమావేశంలో మంత్రి మేరుగ నాగార్జున సూచించారు. సచివాలయంలో మంగళవారం జిల్లా స్థాయి అధికారుల సమావేశం సందర్భంగా హాస్టల్లలో సమస్యలు పెరిగిపోవడానికి వార్డెన్లు ఉండకపోవడం కారణమని చెప్పారు.

## సవరణ

11వ తేదీ 'వార్త' మెయిన్ ఎడిషన్‌లో ప్రచురితమైన 'దసరా పండుగసందర్భంగా ఆర్టీసీకి 10 కోట్ల ఆదాయం' వార్తలో మంత్రి కొట్టు సత్యనారాయణ ఫొటో పొరబాటున ప్రచురితమైనందుకు చింతిస్తున్నాం.

\- ఎడిటర్

# వచ్చే నెల నుంచి ధాన్యం కొనుగోళ్లు

≫ స్మార్ట్ టీవీలు పెడుతున్నాం ఇందుకు అనుగుణంగా ఛానల్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.దీని ద్వారా రైతులకు సంబంధించి చాలా విషయాలపై సమాచారాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాతావరణం ఎలా ఉంటుందని తెలియజెప్పే పరిస్థితులు ఏర్పడతాయన్నారు.వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు.ఇది కాక రైతులకు ప్రత్యేకంగా సందేహాలు తలెత్తిన సందర్భంలో అందుకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా 155251 టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇది కాక రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులు ఏవైనా సందేహాలుంటే మన సైంటిస్టులతో ఇంటరాక్టివ్ పద్ధతిలో కుడా సందేహాలు తీర్చడానికి ఒక వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాల్సిందిగా వ్యవసాయశాఖా మంత్రికి,వ్యవసాయశాఖ కార్యదర్శికి ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.ఇవన్నీ కుడా రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా,ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.వరికంటే మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వాటిని పండించాలి. ఈ దిశగా రైతులకు శిక్షణ ఇస్తున్నాం. ఈ ఖరీఫ్‌లో రెండులక్షల ఎకరాల్లో పంట మార్పిడి జరిగింది. రైతుభరోసా కేంద్రాల (ఆర్‌బికె)లో 9వేలకుపైగా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని మెరుగైన సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే రైతులకు 1035పైగా కోత యంత్రాల అందజేత లక్ష్యంగా నిర్దేశించుకుని కార్యచరణ చేపట్టినట్లు సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. పౌర సరఫరాలశాఖ మంత్రి కామూరి నాగేశ్వరరావు,ఏపీ అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ నాగిరెడ్డి.ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనంమాలకొండయ్య. వ్యవసాయ మార్కెటింగ్, సహకార కార్యదర్శి ప్రద్యుమ్న,వ్యవసాయశాఖ కమిషనర్ హరికిరణ్, పౌరస రఫరాల శాఖ వీసీ అండ్ ఎండీ జీ వీరపాండ్యన్, ఏపీఎస్‌డీసీఎల్ వీసీ అండ్ ఎండీజీ శేఖర్‌బాబులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సుప్రీం కొత్త చీఫ్ జస్టిస్‌గా చంద్రచూడ్!

≫ సిజెఐ పేరును సిఫారసు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం కిందటి వారమే సిజెఐ యుయు లలిత్‌ను కోరిన విషయం విదితమే. ఇది వరకు సుప్రీంకోర్టు జస్టిస్‌గా పనిచేసిన ఎన్వీ రమణ ఆగస్టు 26వ తేదీన పదవీ విరమణ చేశారు. ఆయన తర్వాత దేశ 49వ సిజెఐగా జస్టిస్ లలిత్ బాధ్యతలు స్వీకరించారు. న్యాయమంత్రిత్వ శాఖ ప్రోటోకాల్ ప్రకారం తన వారసుడెవరనే విషయాన్ని సిజెఐ నెల రోజులు ముందుగానే కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాల్సి ఉంటుంది. సిజెఐ పదవీ విరమణ తేదీకి 28 నుంచి 30 రోజుల ముందుగానే వారసుడిని పేరును వెల్లడించాల్సి ఉంటుంది. ఆ సంప్రదాయాన్ని అనుసరిస్తూ సిజెఐ యుయు లలిత్, సీనియారిటీ పరంగా జస్టిస్ డివై చంద్రచూడ్‌ను తన వారసుడిగా సిఫారసు చేశారు. సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడం ఇక లాంఛనప్రాయమే. 2016నుంచి చంద్రచూడ్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా కొల్లిజియం సభ్యునిగాపనిచేస్తున్నారు. అంతకుముందు అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను పనిచేసారు. 2000వ సంవత్సరంలో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా ఆయన కెరీర్‌ను ప్రారంభించారు. అలహాబాద్ హైకోర్టు ఛీఫ్‌జస్టిస్‌గా నియమితులయ్యేంతవరకూ అక్కడే ఉన్నారు. జస్టిస్ డివై చంద్రచూడ్ 1998లో అదనపు సొలిసిటర్ జనరల్‌గా పనిచేశారు. 2013లో తొలిసారిగా అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలను స్వీకరించారు. 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నామినేట్ అయ్యారు. జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ వైవి చంద్రచూడ్ కూడా సిజెఐగా పనిచేశారు. 16వ సిజఐగా ఆయన బాధ్యతలను నిర్వర్తించారు. 1978 ఫిబ్రవరి 2 నుంచి 1985 జులై 11వ తేదీ వరకు వైవి చంద్రచూడ్ దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. నాడు తండ్రి-నేడు కుమారుడు ఈ అత్యున్నత పదవిని అధిరోహించినట్లయింది. ముంబయి వర్సిటీలో ప్రొఫెసర్‌గా కూడా పనిచేసారు. అమెరికాలోని ఓక్లహామా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లాలో కూడా పనిచేసారు. యేల్‌లాస్కూలు, విట్‌వాటర్‌స్రాండ్ దక్షిణాఫ్రికా, హార్వర్డ్ లా యూనివర్సిటీల్లోపనిచేసారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలనుంచి గ్రాడ్యుయేట్‌గా ఉత్తీర్ణుడయి అదే వర్సిటీలో లా పూర్తిచేసారు. అక్కడే ఎల్‌ఎల్‌ఎం కూడా పూర్తిచేసి హార్వర్డ్ లా స్కూలునుంచి డాక్టరేట్‌కూడా తీసుకున్నారు. ప్రస్తుత సిజెఐ లలిత్ వచ్చే నెల8వ తేదీ పదవీవిరమణచేయనున్నారు. తదనంతరం 50వ న్యాయమూర్తిగా చంద్రచూడ్ బాధ్యతలు స్వీకరిస్తారు. ఒక్కరుగా ఉంటున్న మహిళలు కూడా అబార్షన్లకు అర్హులేనని ఇచ్చిన తీర్పుతోపాటు గోప్యత ప్రాథమిక హక్కు అన్న కేసును సైతం విచారించిన న్యాయమూర్తుల్లో ఒకరు. రామజన్మభూమి స్థల వివాదంపై ఉన్న ఐదుగురుసభ్యుల ధర్మాసనంలో చంద్రచూడ్ కూడా పనిచేసారు. అలాగే గ్యానవాపి మసీదుపరంగా జిల్లా కోర్టుకు బదలాయించి సకాలంలో విచారణపూర్తి చేయాలని కూడా వివాదం లేకుండా సర్దుబాట్లు చేసారు.

## వారం - వర్జ్యం

12-10-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త

తదియ రా.01-14; భరణి సా.05-40

వర్జ్యం లేదు

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**మిథునం:** అనుకోని ధన లాభం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలించే సూచనలు.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్త్రీలకు అనుకూలం.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**కన్య:** విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**తుల:** సాహస యాత్రలు చేస్తారు. కోరుకున్న ఉద్యోగం లభిస్తుంది.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ రంగంలోనివారికి లాభం.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**కుంభం:** శుభ వార్తలు వింటారు. సాహితీ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**మీనం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

\- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 786428
2nd Prize Rs.7000/- 96700
3rd Prize Rs.3500/-
01369 18283 31231 36172 41770
42884 54281 59893 77144 79460
4th Prize Rs.200/-
0203 0357 1790 2678 3119 5291 5673
6333 9688 9940
5th Prize Rs.100/-
4674 5562 6647 7118 7302 7752 8111
9283 9365 9602
6th Prize Rs.50/-
0260 1409 3403 4867 6187 7567 8751
0498 1411 3506 4924 6194 7577 8839
0556 1428 3532 4959 6237 7620 8999
0633 2134 3535 5023 6253 7672 9072
0710 2182 3660 5099 6706 7710 9100
0794 2343 3673 5203 6755 7781 9271
0874 2344 3855 5378 6774 8153 9547
0918 2477 3865 5578 6949 8262 9635
0993 2717 3932 5622 7007 8297 9730
1086 3006 3984 5778 7130 8468 9958
1207 3015 4116 5782 7185 8533
1355 3049 4207 5867 7298 8680
1357 3262 4500 6068 7344 8682
1376 3318 4633 6118 7439 8726
1392 3337 4671 6138 7525 8735

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 316267
2nd Prize Rs.7000/- 83951
3rd Prize Rs.3500/-
00199 02325 13925 24005 37007
48083 51846 52553 90217 92564
4th Prize Rs.200/-
0475 0896 1112 6034 6624 6788 6931
7590 7619 7822
5th Prize Rs.100/-
0373 1636 1645 4379 4498 4709 5155
6231 6392 6685
6th Prize Rs.50/-
0195 2385 3653 5129 6431 7995 9094
0203 2401 3825 5148 6664 8026 9100
0215 2418 3916 5240 6907 8041 9107
0239 2507 4165 5247 7013 8182 9495
0434 2561 4229 5363 7222 8298 9695
0539 2584 4335 5489 7349 8494 9725
0552 2840 4415 5663 7437 8506 9751
0623 2909 4432 5670 7529 8537 9787
1135 3207 4566 5849 7534 8638 9834
1220 3290 4601 5933 7641 8655 9901
1315 3303 4689 6297 7671 8673
1479 3363 4705 6309 7831 8831
1739 3427 4850 6330 7899 8978
1928 3504 4904 6356 7907 9057
1998 3516 5062 6363 7958 9089

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:11/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 673517
2nd Prize Rs.7000/- 50559
3rd Prize Rs.3500/-
12559 13513 18413 26073 57160
57774 68996 75474 77993 89889
4th Prize Rs.200/-
0206 0582 0827 1543 5711 6083 7221
8501 9533 9605
5th Prize Rs.100/-
0270 0750 2459 3934 4443 5348 5950
6183 6501 9504
6th Prize Rs.50/-
0052 1515 3412 4903 6379 7506 8853
0072 1548 3463 5022 6396 7874 9075
0143 1581 3501 5107 6467 7927 9119
0488 1686 3579 5194 6552 7934 9270
0556 1919 3706 5261 6568 8015 9446
0587 2185 3781 5287 6606 8025 9474
0670 2438 4111 5333 6846 8139 9523
0715 2650 4201 5337 6876 8141 9532
0819 2925 4484 5701 7015 8460 9874
0889 2995 4543 5720 7040 8480 9920
0905 3157 4742 5846 7073 8542
1228 3186 4793 5911 7120 8547
1290 3217 4804 6078 7191 8589
1448 3269 4837 6143 7259 8755
1453 3355 4871 6281 7456 8773

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 467781
2nd Prize Rs.7000/- 40137
3rd Prize Rs.3500/-
03198 04658 28654 32248 41860
49444 61191 61246 65962 92150
4th Prize Rs.200/-
1286 1318 1375 3734 5486 5813 7778
8772 9006 9683
5th Prize Rs.100/-
1374 2103 3046 3197 4238 6274 6930
7622 7843 8686
6th Prize Rs.50/-
0009 0934 3099 4535 6291 7755 8859
0049 1583 3114 4636 6309 7789 8860
0068 1662 3149 4751 6622 8072 8977
0229 1741 3282 4791 6753 8131 9016
0289 1968 3301 4932 6773 8189 9019
0330 2054 3451 5008 6814 8193 9191
0400 2263 3513 5042 7206 8200 9615
0526 2299 3892 5253 7210 8224 9693
0558 2310 3908 5385 7245 8292 9786
0573 2662 3909 5427 7315 8420 9862
0638 2776 3932 5579 7346 8508
0669 2810 4091 5674 7481 8535
0837 2821 4164 5736 7483 8574
0845 2923 4399 5894 7573 8655
0920 3056 4421 6176 7708 8661

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 189894
2nd Prize Rs.7000/- 84353
3rd Prize Rs.3500/-
02138 18654 30712 35485 37445
40770 49854 77873 84007 84752
4th Prize Rs.200/-
0658 1793 5376 5947 6816 8011 8613
8786 8807 8877
5th Prize Rs.100/-
0530 3673 4240 5560 7133 7841 8738
9619 9652 9797
6th Prize Rs.50/-
0026 1627 2926 4516 6340 7664 9382
0135 1629 2937 4594 6471 7683 9461
0228 1702 3255 4901 6609 7804 9533
0468 1851 3373 4917 6696 7811 9548
0762 1919 3500 5014 6740 8270 9558
0931 1960 3709 5158 6772 8338 9590
0956 2049 3753 5541 6822 8363 9729
0979 2267 3865 5613 6919 8436 9735
0987 2372 3907 5656 6969 8506 9977
1226 2437 3978 5996 7023 8868 9983
1375 2562 4032 6113 7134 8883
1528 2597 4058 6125 7422 9028
1577 2697 4257 6179 7525 9063
1581 2701 4271 6215 7553 9234
1596 2861 4431 6289 7558 9308

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 249639
2nd Prize Rs.7000/- 44124
3rd Prize Rs.3500/-
07291 15044 16402 65090 65470
66242 66302 68462 83158 98266
4th Prize Rs.200/-
0334 1022 1975 2079 3467 3930 4262
6730 7663 7866
5th Prize Rs.100/-
0218 0885 3203 4418 5873 6114 7754
7912 8712 9487
6th Prize Rs.50/-
0000 1330 2901 4606 6060 7046 8908
0094 1353 2975 4770 6068 7276 9035
0159 1502 2997 4839 6184 7307 9044
0219 1514 3193 4846 6314 7316 9208
0250 1671 3251 5008 6330 7357 9444
0253 1797 3471 5061 6342 7390 9465
0359 2170 3643 5262 6442 7597 9477
0436 2254 3963 5436 6494 7627 9549
0482 2282 4066 5496 6500 7676 9787
0706 2443 4218 5652 6518 7705 9917
0725 2477 4317 5659 6714 8056
0814 2506 4346 5720 6847 8245
0888 2526 4393 5798 6873 8765
0926 2645 4560 5896 6910 8826
1207 2697 4589 6010 7006 8896

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 613202
2nd Prize Rs.7000/- 99046
3rd Prize Rs.3500/-
04881 15651 30538 39492 47293
72623 82144 86748 91221 95573
4th Prize Rs.200/-
1004 4926 5532 5668 5757 6483 7050
7634 7865 8927
5th Prize Rs.100/-
0276 0592 1104 2379 5431 5498 5821
8286 8910 9491
6th Prize Rs.50/-
0040 1200 2794 4191 5353 7476 9118
0121 1202 2930 4419 5493 7607 9149
0167 1242 3022 4532 5745 7666 9374
0169 1546 3049 4600 5758 7853 9425
0400 1784 3103 4607 5966 7894 9452
0427 1878 3279 4654 6191 7903 9546
0543 2039 3557 4806 6312 8071 9553
0572 2160 3622 4901 6314 8161 9583
0670 2218 3646 4940 6476 8246 9697
0695 2230 3916 5045 6627 8369 9953
0774 2356 3937 5102 6639 8371
0811 2378 4025 5271 6659 8466
0874 2631 4063 5309 7000 8550
1001 2709 4077 5333 7029 8615
1166 2736 4119 5345 7309 8817

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 277935
2nd Prize Rs.7000/- 79876
3rd Prize Rs.3500/-
09745 17432 18905 45406 74247
74464 83529 84875 93991 98984
4th Prize Rs.200/-
1562 2238 4526 5321 6185 7125 7604
8274 8885 9194
5th Prize Rs.100/-
2152 3404 3751 3868 4849 5931 8544
9156 9214 9688
6th Prize Rs.50/-
0010 1595 3011 4154 5167 6981 8696
0061 1650 3256 4161 5186 6998 8950
0113 1670 3306 4206 5287 7199 9124
0483 1702 3340 4283 5519 7240 9163
0502 1891 3424 4286 5549 7245 9302
0543 2026 3581 4534 5581 7320 9421
0602 2156 3729 4553 5828 7381 9580
0672 2209 3730 4678 5864 7443 9670
0693 2459 3732 4737 5940 7569 9751
0700 2610 3742 4758 6008 7952 9772
0719 2624 3894 4799 6023 8244
0837 2717 3958 4848 6492 8258
0880 2905 4030 4894 6545 8383
0961 2935 4038 4937 6684 8461
1245 2997 4121 5057 6862 8469

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 728528
2nd Prize Rs.7000/- 37381
3rd Prize Rs.3500/-
13424 14235 18404 26138 30471
54419 66699 72462 87912 96575
4th Prize Rs.200/-
0496 0639 0708 3265 3368 3414 6210
7578 7919 9999
5th Prize Rs.100/-
0421 1114 2015 2050 3967 4844 6160
6566 8227 8800
6th Prize Rs.50/-
0048 0713 2893 4344 6101 7160 9123
0058 0800 3045 4456 6246 7178 9138
0078 0987 3077 5045 6278 7242 9263
0104 1324 3078 5055 6430 7343 9419
0108 1384 3203 5305 6454 7414 9517
0259 1398 3309 5335 6537 7680 9589
0278 1470 3405 5403 6559 8099 9719
0348 2236 3547 5405 6560 8170 9747
0365 2284 3592 5546 6624 8200 9770
0390 2315 3795 5631 6634 8529 9823
0486 2325 3801 5719 6760 8785
0488 2584 3854 5727 6771 8836
0593 2621 3884 5746 6865 8880
0616 2757 3961 5804 6983 9056
0621 2848 4128 5900 7089 9101

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 946437
2nd Prize Rs.7000/- 42140
3rd Prize Rs.3500/-
27076 65514 75342 79662 83537
84882 86354 89051 93653 94835
4th Prize Rs.200/-
2359 3927 4551 5087 5992 7512 8262
8943 9026 9739
5th Prize Rs.100/-
0782 1566 3089 3678 3707 4300 5268
5525 6654 7970
6th Prize Rs.50/-
0050 2017 3235 4545 6258 7492 8775
0086 2025 3289 4695 6267 7554 8863
0162 2141 3348 4790 6348 7566 9116
0198 2255 3363 4808 6576 7641 9119
0466 2259 3418 4889 6668 7668 9138
0677 2421 3620 5039 6759 7729 9162
0775 2478 3670 5075 6764 7835 9360
0810 2630 3754 5209 6782 7927 9370
1176 2671 3802 5217 7014 7995 9589
1242 2712 3839 5371 7021 8360 9811
1342 2732 4129 5463 7023 8434
1387 2851 4138 5606 7069 8566
1506 2914 4158 5840 7290 8602
1661 3022 4178 5860 7325 8723
1812 3191 4469 6190 7479 8763

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 351406
2nd Prize Rs.7000/- 73410
3rd Prize Rs.3500/-
16441 27747 38643 49228 51118
62596 62815 73620 84231 95320
4th Prize Rs.200/-
0864 1765 1963 2354 4750 5217 6940
7008 7235 8596
5th Prize Rs.100/-
3387 4046 4781 5054 5497 6090 7761
8120 9043 9046
6th Prize Rs.50/-
0142 1529 3093 4336 6290 7139 8333
0274 1550 3169 4423 6425 7177 8593
0395 1827 3207 4590 6484 7277 8675
0463 1884 3217 4819 6521 7324 8857
0539 2008 3221 4831 6544 7359 8938
0690 2026 3226 5171 6558 7461 9071
0760 2127 3318 5183 6630 7616 9102
0887 2293 3440 5216 6633 7637 9524
1030 2437 3755 5479 6682 7988 9904
1056 2542 3895 5650 6717 8086 9949
1236 2577 3958 5697 6747 8137
1307 2602 4052 5785 6796 8164
1421 2662 4083 5786 6819 8189
1433 2707 4093 6206 6836 8250
1526 2751 4220 6273 7065 8319

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 672798
2nd Prize Rs.7000/- 59224
3rd Prize Rs.3500/-
15971 26672 37264 37855 48658
59671 61544 72340 83624 94572
4th Prize Rs.200/-
0503 2196 4176 4406 4476 5231 6227
6798 7963 9617
5th Prize Rs.100/-
0217 3068 3535 5300 5564 6531 7305
8063 9099 9674
6th Prize Rs.50/-
0134 1401 3550 5126 6605 7526 8901
0235 1411 3560 5249 6718 7561 9360
0251 1482 3606 5301 6736 7619 9563
0284 1592 3642 5532 6771 7648 9566
0443 1623 3774 5702 7031 7983 9568
0461 1631 3908 5791 7060 8128 9586
0468 1891 3947 5961 7144 8161 9745
0499 1902 3953 5970 7228 8171 9776
0581 2086 3979 6131 7277 8204 9811
0623 2178 3984 6163 7346 8221 9911
0825 2472 4109 6380 7359 8231
0951 2536 4535 6423 7380 8505
1091 2902 4644 6488 7426 8604
1223 3166 4740 6490 7439 8695
1242 3507 4900 6571 7489 8787

# భక్తుల 'మొర' వినేదెవరు!?

## సర్వదర్శన క్యూలైన్లలో తోపులాటతో గొడవలు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ...కిలోమీటర్ల దూరం విస్తరించిన చాంతాండంత క్యూలైన్లు ....గంటలుగంటలు నిలబడి ఓపికనశించిన భక్తులు ముందువెనుకా వెళ్ళే సమయంలో తోపులాట గొడవలు పడుతున్నారు. ప్రధానంగా సర్వదర్శనం క్యూలైన్లలో తరచూ ఎదురవుతున్న సమస్యలు. తిరుమల వైకుంఠమ్ వెలుపల అదనపు క్యూలైన్లను పర్యవేక్షించేవారే లేకపోవడం, అడపాదడపా శ్రీవారిసేవకులు తాగు నీరు, అల్పాహారం, కాఫీ సరఫరా చేస్తున్నా మిగిలిన సమయాల్లో బారులు తీరిన క్యూలైన్లలో పరిస్థితిని పట్టించుకునే కరువయ్యారంటే అతిశయోక్తి లేదు. గత వారం రోజులుగా తిరుమలకొండపై పెరిగిన విపరీత భక్తుల రద్దీతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 1,2 కంపార్టుమెంట్లు, క్యూలైన్లు నిండిపోయి నారాయణగిరి ఉద్యానవనాల క్యూలైన్లు జనంతో కిక్కిరిస్తున్నాయి. అదనపు లైన్లను ఏకంగా పాపవినాశనమ్ మార్గంలోని గోగర్భండ్యామ్ వద్ద నుంచి భక్తులను సర్వదర్శనంలో అనుమతిస్తున్నారు. ఈ అదనపు లైన్లు తిరుమల ఔటర్‌రింగురోడ్డుపై మేదరమిట్ట ప్రాంతంలో అతిథిగృహాల వెనుక అటవీప్రాంతంలో శిలాతోరణం,అక్కడ నుంచి ఎస్వీమ్యూజియం మీదుగా ఏటిసి కారుపార్కింగ్ ప్రాంతంలోని క్యూలైన్లలోనికి చేరుకుంటున్నారు. ఇలా క్యూలైన్లలోనికి చేరుకున్న భక్తులు మలమూత్రవిసర్జనకు వెళ్ళాలన్నా, లేదా ముందువెళుతున్న భక్తులను కొంత పక్కకు పంపి కదలడానికి వీలులేని పరిస్థితి ఉంటుంది. ఈ సమయంలో భక్తుల మధ్య అవగాహన లేకపోతే గొడవలు జరగడం, తోపులాడుకోవడం చోటుచేసుకుంటాయి. తాజాగా సోమవారం మధ్యాహ్నం ఏటిసి కారుపార్కింగ్ ప్రాంతంలోని సర్వదర్శనం క్యూలైన్లలో తమిళనాడు మధురైకు చెందిన భక్తులు గుంటూరు పట్టణానికి చెందిన భక్తుల మధ్య గొడవలు జరిగాయి. ఇక్కడ ఇద్దరు భక్తుల మధ్య భాష తేడారావడం, బేధాభిప్రాయాలతో గొడవకు కారణమైంది. ఈ సమాచారం బయటకు చెప్పేందుకు భక్తులకు ఎలాంటి అవకాశం లేకపోయింది. దీంతో భక్తులే వారిమధ్య గొడవను పరిష్కరించారు. తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగితే తరచూ వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో కూడా ఇదే పరిస్థితులు ఎదురవుతుంటాయి. భక్తులు గోవింద నామస్మరణతో ఎంతో భక్తితో తిరుమలకు చేరుకుంటే వారికి కనీసం మనశ్శాంతి లేకపోవడం వంటివి ఇలాంటి ఘటనలకు కారణంగా మారుతున్నాయి.



**హడావిడి...విఐపిలతో ఫొటోలకే:** ఏడుకొండలపైకి ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షలాదిమంది భక్తులు వస్తున్నారు. ఇలా వస్తున్న భక్తులను ఎక్కడ నుంచో కొన్నికిలోమీటర్ల దూరం నుంచి క్యూలైన్లలో అనుమతినిస్తున్న టిటిడి అధికారులు భక్తుల కనీస సౌకర్యాలు గాలికి వదిలేయడం, భక్తుల భద్రత, వారికి తగిన రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నారు. తిరుమలకు ఎవరైనా విఐపిలు వచ్చిన సమయంలో నిఘాభద్రత విభాగం సిబ్బంది, అధికారులు, టిటిడి సిబ్బంది చూపుతున్న హడావిడి సామాన్యభక్తుల సమస్యలపై పట్టించుకోవడం లేదనే విమర్శలు శ్రీవారి భక్తుల్లో వ్యక్తమవుతోంది. తిరుమలకు అల్లంతదూరంలో అటవీప్రాంతంలో క్యూలైన్లు ఏర్పాటుచేసి సామాన్యభక్తులను అనుమతించేలా చూస్తున్న అధికారులు ఆ తరువాత వారికి క్యూలైన్లలో కష్టాలు పట్టించుకోవడంలేదంటే అతిశయోక్తి కాదు. తిరుమలలో జరిగే పర్వదినాలు, ప్రముఖుల పర్యటనల సమయంలో ఆలయంలో, ఆలయం వెలుప ల నాన హంగామా చేసే భద్రత సిబ్బంది సామాన్యభక్తుల పట్ల చూపడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సహజంగానే తిరుమలకు దేవుని దర్శనార్థం ప్రముఖులు, విఐపిలు వస్తుంటారు. అది వారి వ్యక్తిగత విషయం. అందరి భక్తుల్లాగే ప్రముఖులు వెంకన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అయితే వారిని స్వాగతించి తిరిగి సాగనంపే వరకు టిటిడి సిబ్బంది, భద్రత సిబ్బంది అత్యుత్సాహం మరీ శృతి మించిపోతోందనే బహిరంగ వ్యాఖ్యలు భక్తుల్లోనే వ్యక్తమవుతున్నాయి.



## శ్రీవారిని దర్శించుకున్న అభిషేక్‌బచ్చన్ కుటుంబం

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామివారిని మంగళవారం ఉదయం పారిశ్రామికవేత్త అనిల్‌అంబానీ, బాలీవుడ్ సినీకుటుంబం అభిషేక్‌బచ్చన్ కుటుంసభ్యులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వేర్వేరుగా స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 నూతన సంవత్సర క్యాలెండర్లు, చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయంలో, తిరుమలలో భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.



## భగవంతుని నామస్మరణతోనే ముక్తి
### తిరుమలలో విద్యాధీశతీర్థస్వామి

**తిరుమల,అక్టోబర్11ప్రభాతవార్తప్రతినిధి:**కలియుగంలో భగవంతుని నామస్మరణతోనే ముక్తి కలుగుతుందని ఉడిపి పాలిమర్ మఠం మఠాధిపతి విద్యాధీశతీర్థస్వామి అనుగ్రహభాషణం చేశారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న స్వామి శిష్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, గురురాజరావు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.

## మళ్లీ అనూహ్యంగా పెరిగిన భక్తులు
### సర్వదర్శనానికి 40 గంటలు

**తిరుమల,అక్టోబర్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసిమాసంలో లక్షలాదిమంది భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి మళ్ళీ మంగళవారం ఉదయానికి భారీగా చేరారు.వైకుంఠం-2లో 35కంపార్టుమెంట్లునిండిపోయి క్యూలైన్లు చాంతాండంత దూరం కిలోమీటర్లుకిలోమీటర్లు పెరిగాయి. అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీతో ఔటర్‌రింగురోడ్డులోని క్యూలైన్లలో భక్తులను అనుమతించిన అధికారులు నాలుగుకిలోమీటర్లు చుట్టూచుట్టి భక్తులు వైకుంఠమ్ -2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్‌లకు చేరుకునేందుకు 20 గంటలు సమయంపైగానే పడుతోంది.

## నిర్మానుష్య ప్రదేశాల్లో దిశ వాహనాల సిబ్బంది ఎక్కువగా గస్తీ తిరగాలి : సిపి క్రాంతి రాణా టాటా



పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న కమిషనర్ క్రాంతి రాణా టాటా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త:** దిశ వాహనాల సిబ్బంది నిర్మానుష్య ప్రదేశాల్లో ఎక్కువగా గస్తీ తిరగాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ముఖ్యమైన ఫిర్యాదులు,విశేషాల వంటి వాటిని పై అధికారుల దృష్టికి చేరే విధంగా చూడాలని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.మంగళవారం ఆయన కమీషనరేట్ పరిధిలోని ఎస్‌లు,అధికారులతో తన కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో చిన్న చిన్న సమస్యలలో అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని,మహిళా సంబంధిత కేసుల్లో ఎటువంటి అలసత్వం లేకుండా విచారించాలని, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని,బ్లేడ్ బ్యాచ్,రౌడీ,కేడీ, సస్పెక్ట్, గంజాయి సేవించే, విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. అవసరమయితే వారికి కౌన్సెలింగ్ చెయ్యాలని పేర్కొన్నారు.అన్ని పోలీస్ స్టేషన్‌లలో క్రమం తప్పకుండా పుట్ పెట్రోలింగ్,వాహన తనిఖీని నిర్వహించి అనుమానిత వ్యక్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు విశాల్ గున్ని, మేరీ ప్రశాంతి,ఇన్‌ఛార్జి డిసిపి కొల్లి శ్రీనివాసరావు,ఎస్‌బి ఏడిసిపి లక్ష్మీపతి,ఎస్‌బి ఏసిపి రవికాంత్,ఏసిపి డాక్టర్ కె.హనుమంతరావు,అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్‌ఐలు, అధికారులు పాల్గొన్నారు.



మొబైల్ కోర్టులో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న మెజిస్ట్రేట్ రామ్మోహన్

## మొబైల్ కోర్టులో రూ.10,360 జరిమానా
### మరలా ఇదే తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలుంటాయి

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త:** ప్రతి మంగళవారం ఒక్కొక్క సర్కిల్‌లో నిర్వహించే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ సర్కిల్-2 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. ఇందులో మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించడం,రోడ్లపై చెత్తను వేయడం,రోడ్లపై పశువులను కట్టివేయడం వంటి కారణాలపై మున్సిపల్ అధికారులు పలువురు వ్యక్తులపై 28 కేసులు నమోదు చేసి సంబంధిత వ్యక్తులను న్యాయమూర్తి రామ్మోహన్ ముందు హాజరుపర్చారు.వారికి న్యాయమూర్తి రూ.10వేల360ల జరిమానాను విధించారు. మరోసారి ఇదే తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని పేర్కొంటూ వారికి ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు.సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలకనుగుణంగా అమలు చేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు శానిటరీ సూపర్‌వైజర్లు,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు,ప్రతి రోజు ఆయా డివిజన్‌లలో ప్లాస్టిక్ అమ్మే షాపులను తనిఖీ చేసి అందరూ విధిగా ప్లాస్టిక్ బ్యాన్‌ను అమలు చేయాలని ఆదేశించారు. కోర్టు నిర్వహణలో బెంచి క్లర్క్ గేదెల కుమార్,ఎస్‌టిసి క్లర్క్ కొత్వాల్ అఫ్జల్ ఆలి,చారి,సూపరింటెండెంట్ రామకృష్ణ,ఎపిపి సిద్ధిక్ అహ్మద్,జోనల్ కమిషనర్,హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు,ఇతర అధికారులు,కక్షిదారులు పాల్గొన్నారు.

## పద్మావతిలో 729 గుండె శస్త్రచికిత్సలు
### ఎస్వీ ఆపన్న హృదయాలయం పథకం ఏర్పాటు

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం(గుండె శస్త్రచికిత్సల ఆస్పత్రి)లో ఏడాదికాలంలో 729 గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించి, చిన్నారులకు పునర్జన్మ ప్రసాదించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. పద్మావతి చిన్న పిల్లల హృదయాలయంలో తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం, సిఎంఒ మురళీధర్, చిన్నపిల్లల హృదయాలయం ఆర్‌ఎంఒ డాక్టర్ భరత్‌తో కలసి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 11న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 70 పడకలు,3 ఆపరేషన్‌థియేటర్లతో ఆస్పత్రిని ప్రారంభించారన్నారు. ప్రారంభమైన ఏడాదిలోనే దేశంలోనే అత్యున్నత వైద్యసేవలు అందించే 10 ఆస్పత్రులలో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి ఆపరేషన్లు చేయించే స్థోమత లేని పేద తల్లిదండ్రులకు వైఎస్‌ఆర్‌ఆరోగ్యశ్రీ క్రింద రాష్ట్ర ప్రజలు, ఆయుష్మాన్‌భారత్ ద్వారా ఇతర రాష్ట్రాల రోగులకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఒక గుండె శస్త్రచికిత్సకు లక్షల రూపాయలు ఖర్చుఅవుతుందని, ఆ ఖర్చును భరించే దాతల కొరకు శ్రీవేంకటేశ్వర ఆపన్న హృదయాలయం స్కీమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్కీంకు విరాళాలు అందించే దాతలకు ఐదు బ్రేక్ టిక్కెట్లు అందిస్తున్నామన్నారు. ఒక పేషెంట్‌కు సర్జరీ చేసిన అవకాశం వస్తుందన్నారు. ఇప్పటివరకు ఎస్వీ ఆపన్న హృదయలయం స్కీమ్‌కు 150మంది దాతలు విరాళాలు ఇచ్చారన్నారు. జీవన్‌దాన్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసినట్లు, దాతలు ఎవరైనా గుండె ఇస్తే పిల్లలకు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ చెప్పారు. ప్రముఖ వైద్యనిపుణులు ఆస్పత్రిలో ఉన్నారని ఆయన తెలిపారు. రోగులకు మరింత త్వరితగతిన నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని చెప్పారు. త్వరలో స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.



## భారత్ జోడోను విజయవంతం చేద్దాం
### మాజీ మంత్రి రఘువీరారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో :** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జూడో యాత్ర ఆంధ్రలో ప్రవేశించనుండటంతో మడకశిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్వగ్రామం నీలకంఠాపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి అతని స్వగృహంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర ఈ నెల 14వ తేదిన కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అనంతపురంజిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి హీరేహాళ్ మండలం మొలకలమూరు గ్రామంలో ఆ యాత్ర ప్రవేశం కానుంది. అందుకు ఈ యాత్రలో వస్తున్న వారికి స్వాగతం పలికి రఘువీరారెడ్డితోపాటు నియోజకవర్గంలో దాదాపు 50వాహనాల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నట్లు అందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. దేశంలో భారతీయ జనతాపార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై ధర భారం మోపడం, ఆ పార్టీ అనుసరిస్తున్న ప్రజా బ్యతిరేక నిర్ణయాల గురించి ప్రజలకు తెలియ జేయడానికి రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర చేపట్టారని అందులో భాగంగా మన రాష్ట్రంలో ఈ నెల 14తేదీన ఉండటంతో అక్కడికి వెళ్లి వారికి స్వాగతం పలికి, దాదాపు తొమ్మిది కిలోమీటర్ల మేర మన రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో పాదయాత్ర చేరుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన మండల కన్వీనర్లు, ముఖ్యనాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు తదితరులతో ఈ యాత్రపై రఘువీరారెడ్డి చర్చించారు.



జోడో యాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

## రేపూడి విఆర్వో సస్పెన్షన్


**ఎ కొండూరు, అక్టోబరు 11 ప్రభాత వార్త :** ఎన్‌టిఆర్‌జిల్లా ఎ కొండూరు మండలం పాతరేపూడి గ్రామానికి చెందిన బోదనపు వెంకయ్యకు చెందిన సాగు భూమి రికార్డులను తారుమారు చేసి, ఆ సన్నచిన్నకారు మృతికి కారణ మైన విఆర్వో ఎస్‌కె నాగుల్ మీరాను రికార్డుల అవకతవకల పరిశీలన అనంతరం సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఢిల్లీరావు విలేకరులకు తెలిపారు. ఈ విఆర్వో తో పాటు గతంలో పనిచేసి బదిలీపై వెళ్ళిన తహశీల్దార్, ప్రస్తుత ఆర్‌ఐ'లపై కూడా శాఖాపరమైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పురాణం అప్పయ్యనుండి 99లో కొనుగోలు చేసిన బోదనపు వెంకయ్యకు భూమి రిజిస్ట్రేషన్ కాకుండా, భూస్వామి అప్పయ్యకు వత్తాసుపలికి, అవినీతికి పాల్పడిన విఆర్వో'ను కలెక్టర్ విధుల నుండి సస్పెండ్ చేయడం పట్ల మండల ప్రజలు, రైతులు కలెక్టర్ ఢిల్లీరావు నిర్ణయాన్ని హర్షించారు. అలాగే గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన తహశీల్దార్‌ను ప్రస్తుతం ఎ కొండూరులో పనిచేస్తున్న రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పైశాఖాపరమైన చర్యలుతీసుకొని సస్పెండ్ చేయా లని మండలంలో సన్న,చిన్నకారు రైతులు, ప్రజలు కలెక్టర్ ఢిల్లీరావుకు విజ్ఞప్తి చేశారు.

## తాడేపల్లిగూడెంలో రేపు వాసవీ మాత వెండి రథోత్సవం
### చినజీయర్ స్వామి రాక

**తాడేపల్లిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపలిగూడెంలో ఈ నెల 13వ తేదీ గురువారం శ్రీ వాసవీ మాత వెండి రథోత్సవం జరగనుంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి చేతులు మీదుగా గురువారం సాయంత్రం 3గంటల 6 నిముషాలకు వాసవీ మాత వెండి రథోత్సవాన్ని ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్ననాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి మండ బ్రహ్మాజీ, కోశాధికారి నున్న బాల త్రిపుర సుందరరావు,ఉత్సవకమిటీ ఛైర్మన్ చలంచర్ల మురళి,కోఛైర్మన్ ఒబిలిశెట్టినటరాజ్, రథోత్సవ కమిటీ ఛైర్మన్ చలంచర్ల హరిప్రసాద్‌లు మాట్లాడారు.

## మిలాద్ ఉన్ నబీ సూఫీ మహాత్ముల ఉర్సు
### విశ్వ మానవ కళ్యాణానికి వేదికగా హిందూ ముస్లిం

**ఎ కొండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ నఖీబుల్ ఔలియా నిరతాన్నదాత బాబా హజరత్ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బొగ్దాది బాబా ఆశీస్సులతో జగత్ ప్రవక్త హజరత్ మొహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైహివ సల్లం వారి జన్మదిన వేడుకలు, అలాగే కలియర్ షరీఫ్‌లో వేంచేసి వున్న హజరత్ అలావుద్దీన్ అలీ అహ్మద్ సాబిర్ పాక్ (ర.జి) మహాత్ముల ఉర్సు గంధ మహోత్సవాన్ని పురస్కరించుకొని దర్బార్‌లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొని బాబా వారి భక్తులతో దైవ చింతనతో కళకళలాడుతుంది. ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది జగత్ ప్రవక్త మిలాద్ ఉన్ నబీతో పాటు కలియర్ సాబిర్ పాక్ ఇంకా సూఫీ మహాత్ములు అజ్మీర్ హజరత్ ఖ్వాజా బాబా, నాగపూర్ బాబా తాజుద్దీన్ మహాత్ముల ఉర్సు ఉత్సవాలు, జెండా గంధ మహోత్సవాలను అత్యంత భక్తి శ్రద్దలతో, సాంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో నఖీబుల్ ఔలియా వారసుడు రెండో పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ ఆధ్వర్యంలో కులమతాల కతీతంగా విచ్చేసిన భక్తులు బాబా దర్బార్‌ను సందర్శించి దువా (వేడుకలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాజా మొహియుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని, తద్వారానే మానసిక ప్రశాంతత ఏర్పడి మానవుడిలో అసూయ, ద్వేషం దూరమవుతుందని, అప్పుడే మానవ మనుగడకు సార్థకత ఏర్పడి సమాజం శాంతి సౌఖ్యాలతో విరాజిల్లుతుందని, ప్రేమ శాంతి కలిగి ఉండాలని అన్నారు. సూఫీ మహనీయుల బాట ఇస్లాం శాంతి బాటకు నిర్వచనమని ఆ బాటను ప్రతి ఒక్కరు అలవర్చుకుని ఇహపర లోకాల్లో ముక్తిమార్గమని అన్నారు. భారతదేశం నలు మూలల నుండి వచ్చిన బాబా వారి భక్తులకు లంగర్ షరీఫ్ (అన్నప్రసాద వితరణ) ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వాస్తుశిల్పి జాఫర్ సాదిక్, ఖాదర్ బాబు బొగ్దాద్ వేలాదిమంది భక్తులకు ఈ మహాక్రతువులో పాల్గొని ఎటువంటి లోటుపాట్లు రాకుండా లంగర్ షరీఫ్ నిర్వహించారు. అనంతరం అమ్మాజాన్ సమాధిని సందర్శించి భక్తులు ప్రత్యేక దువా చేశారు.



నఖీబుల్ ఔలియా వద్ద జెండా గంధ మహోత్సవంలో పీఠాధిపతి, భక్తులు

## వెంకన్న సేవలో విశాఖపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:**

శ్రీవేంకటేశ్వరస్వామిని విశాఖశారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతిస్వామి దర్శించుకున్నారు. మంగళ వారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన స్వామి అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని వెంకన్న మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, గురురాజరావు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.


రక్షణ మంత్రిత్వశాఖ
నేవల్ డాక్ యార్డ్, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816329/6371, 6371 ఫ్యాక్స్: 0891 2511140)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. GEM/2022/B/2571153 తేదీ:30 సెప్టెంబర్ 22
1. ND(V) వద్ద ఒక సంవత్సర కాలానికిగాను GeM ప్రొక్యూర్‌మెంట్ ద్వారా అప్లికేషన్ డెవలప్‌మెంట్ కోసం వృత్తి నిపుణుల (ERP అప్లికేషన్స్ నిర్వహణ కొరకు 07 సాఫ్ట్‌వేర్ డెవలపర్స్) నియామకానికి టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లను వెబ్ "www.gem.gov.in" నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఇఎండి కోసం బిడ్డర్లు 'బిడ్ సెక్యూరిటీ డిక్లరేషన్'ను సమర్పించవలసి ఉంటుంది. GEM బిడ్ యందు బిడ్ సెక్యూరిటీ డిక్లరేషన్ నమూనా అప్‌లోడ్ చేయబడినది.
ప్రతీ కార్యం దేశపు పేరిట
DGM (MS)
CBC 10702/11/0082/2223

IL&FS Transportation Networks Limited (ITNL) & Group Companies,
Regd. Off: The IL&FS Financial Centre, Plot no. C-22, G-Block, Bandra- Kurla Complex, Bandra (E), Mumbai 4000 051
CIN: L45203MH2000PLC129790
IL&FS Maritime Infrastructure Company Ltd (IMICL)
Regd. Off: The IL&FS Financial Centre, Plot no. C-22, G-Block, Bandra- Kurla Complex, Bandra (E), Mumbai 4000 051
CIN: U45201MH2006PLC165803
&
IL&FS Engineering and Construction Company Limited (IECCL)
Regd. Off. Door No. 8-2-120/113, B-Block, First Floor, Sanali Info Park, Road No.2, Banjara Hills, Hyderabad – 500033, Telangana
CIN:L45201TG1988PLC008624
SALE OF PLANT & MACHINERY EQUIPMENT MATERIAL, SHUTTERING AND SCAFFOLDING, VEHICLES, FURNITURE & FIXTURE, TEMPORARY INFRASTRUCTURE, IT ASSETS, MISCELLANEOUS ASSETS, INVENTORY AND SCRAP ASSETS.
Expression of Interest is invited for lump sum sale of used Plant & Machinery Equipment, Material, and Vehicles assets ("the Materials") on "AS IS WHERE IS BASIS" and "AS IS WHAT IS BASIS" lying at the project sites in the states of

| | | | |
|---|---|---|---|
| 1 | Gujarat | 8 | Jharkhand |
| 2 | Karnataka | 9 | Kerala |
| 3 | Haryana | 10 | Tamil Nadu |
| 4 | Assam | 11 | Uttar Pradesh & Delhi NCR |
| 5 | Telangana | 12 | West Bengal |
| 6 | Rajasthan | 13 | Bihar |
| 7 | Maharashtra | 14 | Andhra Pradesh |

The details of the Materials to be sold, Time & Date of Inspection, last date of submission of bids, Process for submission of bids, Terms and Conditions and other related information is provided in the Request for Proposal (RFP) uploaded on the website of the respective Companies :
Contact details of Company Officials for respective companies are given below:
1) ITNL - Kiran More / Sachin Kadam
Mobile no - +91-9820314649 / 9930127403, http://www.itnlindia.com/ad.aspx
2) IMICL- Sajal Ghosh
Mobile No: +91- 9920417233, https://www.ilfsindia.com/asset-divestment/
3) IECCL- Krishna Chandra
Mobile No: +91-9830610674, http://ilfsengg.com/html/advertisements.php

రక్షణ మంత్రిత్వ శాఖ
నేవల్ డాక్‌యార్డ్ , విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366, ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. RPYP/SER/22-23/089
1. ND (V) వద్ద QA విభాగం యొక్క వాతావరణంలో వాయు మరియు జల వ్యర్థ కాలుష్య పర్యవేక్షణ సర్వీస్‌లకు అద్దె ప్రాతిపదికన ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్లీ సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.
2. వెబ్ "WWW.DEFPROC.GOV.IN" నుండి ఇ-టెండర్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
3. టెండరింగ్ ఐటమ్ విషయంపై ఏ స్పష్టీకరణకైనా దయచేసి MYP-ENCNDV@NAVY.GOV.IN కు మెయిల్ పంపండి లేదా సాంకేతిక అంశాలపై స్పష్టీకరణకు దయచేసి MQA విభాగాన్ని టెలి: 0891-2816384 పై సంప్రదించవచ్చును.
4. ఆఫ్‌లైన్ సీల్డు టెండర్లను విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డ్ యొక్క విజయనగర్ గేట్ వద్ద "MYP" మార్క్‌తో ఉంచబడిన టెండర్ బాక్సులో వేయవలసి ఉన్నది లేదా ఈ కార్యాలయానికి 22 అక్టోబరు 2022 (1830 గం.) చేరే విధంగా రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవలెను.
CBC 10702/11/0078/2223 DGM (RP)

12-10Pg4 :Layout 1 10/12/22 12:24 AM Page 1



వార్త

మంచివారిలో పోటీ ఎప్పుడూ మంచిదే. భావ చౌర్యం చేసే పోటీ మాత్రం మంచిది కాదు.

–జాన్ లాసెటర్

# చేజారుతున్న శాంతిభద్రతలు!

శాంతిభద్రతలు లేనిదే అభివృద్ధి లేదు. ఎంత అభివృద్ధి చేసినా,మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతిభద్రతలు లోపించిన నాడు అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే. పూర్వం ఎందరో రాజులు శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమై రాజ్యాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత శాంతిభద్రతలు కాపాడేందుకు పాలకులు ఎంతోప్రాధాన్యత ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర చూసినా హోంమంత్రిగా ఎవరు ఉన్నా శాంతిభద్రతల విభాగం ఒక్క సందర్భంలో తప్పా ముఖ్యమంత్రి వద్దనే కొనసాగుతున్నది. దేశవ్యాప్తంగా ఒకటి,రెండు దశాబ్దాలుగా నేరాలసంఖ్య ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలతోపాటు సైబర్ నేరాలు కూడా లెక్కకు అందడం లేదు. చట్టమన్నా, చట్టాన్ని కాపాడే అధికారులన్నా ప్రజల్లో విశ్వాసం కాదు భయభక్తులు కూడా ఉండాలి. అవి సన్నగిల్లితే హత్యలు,దోపిడీలు ప్రారంభమై అరాచకం ప్రబలుతుంది. ఇటీవల జరిగిన, జరుగుతున్న హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, తదితర నేరాలు చూస్తుంటే చట్టాలన్నా, ఆ చట్టాలను కాపాడే పోలీసులన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయేమోననిపిస్తున్నది. మొన్న కాకినాడ జిల్లాలో ప్రేమను నిరాకరించిందని ఇరవైరెండేళ్ల యువతిని పట్టపగలు అందరు చూస్తుండగా ఒక యువకుడు గొంతుకోసి ఇష్టానుసారంగా నరికి హత్యచేశాడు. ఒక దశలో ఆ యువతి అటూఇటూ కదలకుండా కాళ్లతో తొక్కిపెట్టి కత్తితో గొంతుకోశాడు. ఆ యువతి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. పొలాల్లో పనిచేస్తున్నవారు పరుగెత్తుకుంటూ వచ్చి ఆ యువకుడిని పట్టుకొని చెట్టుకు కట్టేశారు. ఆ యువకుడిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేదు. పోలీసులకు అప్పగించమని డిమాండ్ చేస్తున్నాడంటే అర్థం చేసుకోవచ్చు. చివరకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో మొన్న బహిర్భూమికి వెళ్లిన దళిత మైనర్ బాలికపై లైంగికదాడి చేశారు. ఇక రాజస్థాన్‌లో అజీమిర్ జిల్లాలో దళితమహిళను బందీగా ఉంచి సామూహిక అత్యాచారానికి కొందరు కామాంధులు పాల్పడ్డారు. అత్యాచారానికి పాల్పడిన వీడియోను తీసి బయటపెడతామని, డబ్బులు వసూలు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇక జైపూర్‌లో మరో దారుణం జరిగింది. వందేళ్లకుపైగా వయసు ఉన్న వృద్ధురాలి కాళ్లను నరికి వెండి కడియాలు ఎత్తుకుపోయారు. తీవ్ర రక్తస్రావంలో పడివున్న వృద్ధురాలిని కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి కేసులు నిత్యం జరుగుతూనే ఉన్నాయి.ఇక కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని అనుసరిస్తూ కొందరు హత్యాపరంపరను కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా మరెన్ని నిబంధనలు విధిస్తున్నా అవేమీ పని చేయడం లేదు. వెంటాడి ప్రజలందరూ చూస్తుండగానే ఈ రాక్షసకాండ కొనసాగిస్తున్నారు. ఇక రాయలసీమలో ఫ్యాక్షన్ తగ్గినట్టు కన్పిస్తున్నా నిన్న హిందూపురంలో ఇంటిదగ్గర కాపుకాచి కారుదిగి లోపలికి వస్తున్నరాజకీయ నేతను కళ్లల్లో కారం చల్లి దారుణంగా హత్యచేశారు. పల్నాడులో అదేరోజు కారుతో గుద్ది హత్యచేశారని మృతిని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి హత్యలు, అత్యాచారాలు నిత్యం జరుగుతున్నాయి. గతంలో కడప జిల్లాలో వందలాది మంది ప్రజలు చూస్తుండగా పట్టపగలు ఒక వ్యక్తిని మరొక వ్యక్తి కదలకుండా పట్టుకోగా ఇంకొకరు వేటకొడవలితో అత్యంత కిరాతకంగా కర్కశంగా చనిపోయేవరకు నరికి ఆ తర్వాత తాపీగా నడిచిపోయారు. కొందరు ఈ కిరాతకాన్ని వీడియోలో చిత్రీకరించారు. అలా చంపిన నిందితులు నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు.ఈ హత్యలుఫ్యాక్షన్ కారణంగా జరుగుతున్నాయా? మరే ఇతర కారణాలు? ఏదిఏమైనా ఇవి హత్యలే. అందులోనూ ప్రజలు ప్రత్యక్షంగా వీక్షిస్తుండగా నరికి చంపుతున్నారంటే శాంతిభద్రతలు ఎంత భద్రంగా ఉన్నాయో చెప్పకనే చెబుతున్నాయి. బాధితులు ఎంతటి నేరస్తులైనా నడిరోడ్డులో అంత పాశవికంగా చంపుతుంటే వందలాది మంది వీక్షించారే తప్ప ఒక్కరైనా కాపాడే ప్రయత్నం చేయకపోవడం బాధాకరం. సాధారణ వ్యక్తులు హత్యకు గురైతే పోలీసులు కేసులు నమోదు చేసుకోవడం, కోర్టుకు పంపడంతో చేతులు దులుపుకుంటున్నారు.అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవసరమైన సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడ నడిబొడ్డులో జరిగిన ఆయేషా కేసు పరిశీలిస్తే దర్యాప్తులోని డొల్లతనమే చెప్పకనే చెబుతున్నది. ఎనిమిదేళ్లు శిక్ష అనుభవించిన తర్వాత ఆ యువకుడికి ఆ కేసుతో సంబంధంలేదనిన్యాయస్థానం తీర్పు ఇచ్చింది నిర్దోషిగా బయటకువచ్చాడు. కానీ అసలు దోషిఎవరు?దర్యాప్తులో ఎందుకు ఇలా జరిగింది? కారణాలేమిటి?కారకులు ఎవరు? అన్నీప్రశ్నలే.ఇలా ఎన్నోకేసులు కోర్టుల్లో వీగిపోతున్నాయి. ఇందుకు రాజకీయాలతోపాటు ఎన్నో కారణాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని త్రికరణశుద్ధిగా అమలు చేస్తే ఇవి రూపుమాపడం పెద్దకష్టం కాక పోవచ్చు. అంతేకాని హంతకులను రక్షించడానికి కేసును నీరుగార్చడానికి అధికారులు తమ చదువును, తెలివిని అధికారాన్ని ఉపయోగిస్తే శాంతిభద్రతలు ప్రశ్నార్థకంగా మారుతాయి. ఈ నేరాల పరంపర ఇలా కొనసాగుతూనే ఉంటుంది.



పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం. జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే.

–జె.హావెస్



ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.

–అబ్రహాం లింకన్

# ఉప ఎన్నికల్లో ఉచితాల ఉప్పెన రానున్నదా?

**వచ్చేతరాల ప్రయోజనాల గూర్చి ఆలోచించాల్సిన నాయకగణం తక్షణ ఎన్నికల ప్రయోజనాలనే పరమావధిగా భావిస్తున్నాయనడానికి రాష్ట్రంలోని పార్టీల ఎన్నికల వాగ్దాన పత్రాలు అద్దంపడుతున్నాయనేది అక్షర సత్యం. జనాకర్షణ పథకాలను ప్రారంభించిన తరువాత వాటిని విమరించడం, ప్రజలను మరిపించడం అంత తేలికకాదు. కొత్తవాటిని పెట్టకపోయినా, ఉన్నవాటిని ఊడగొట్టకుండా చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. జనాకర్షణ పథకాల అమలులో ప్రజాధనం ఇతోధికంగా దుర్వినియోగమవుతున్నందున ఇకముందైనా తాము వాటికి వ్యతిరేకమని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణస్థాయిని పెంచడమే తమ లక్ష్యమని ప్రకటించే స్థాయికి పార్టీలు ఎదగాలి.**

డా॥చాగంటి బుచ్చయ్య

మునుగోడులో ఉప ఎన్నికల అలజడి ముంచుకొస్తున్నది. ప్రధాన పార్టీలన్నీ ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టాయి. స్వేచ్ఛాయుత, నిష్పక్షిక ఎన్నికలు ప్రజాస్వామ్యానికి జీవకర్రలాంటివి. గత కాలపు ఎన్నికల్లో వినవచ్చిన ఆదర్శాలు అటకెక్కినాయి. సిద్ధాంత, రాద్ధాంతాలు కనుమరుగయినాయి. తదనంతర కాలపు ఎన్నికల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సమాలోచనలలో ఎన్నికల హామీల పత్రాలు అలరారుతుండేవి. రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల అభివృద్ధికోసం వివిధ పార్టీలు చేపట్టిన చర్యలు ప్రముఖ చర్చనీయాంశంగా ఉండేవి. ప్రస్తుతం ఇవన్నీ చారిత్రక సత్యాలుగా మారాయి.కాగా ప్రస్తుతం ఎన్నికల తరుణంలో అన్నిపార్టీలు తమఎన్నికల ప్రణాళికలను ప్రకటించడం ఆనవాయితీగా మారింది.వీటన్నింటిలో జనాకర్షణ పథకాలే ప్రముఖంగా ఉంటున్నాయనేది నిర్వివాదాంశం. ఒకవైపు దేశవ్యాప్తంగా ఉచితాలను నిలిపివేయాలని అటు సుప్రీంకోర్టు, ఇటు ఎలక్షన్ కమిషన్ సూచనలు చేస్తుంటే ఈఅంశాన్ని పెడచెవినపెట్టి అనేకనూతన ఉచితాలను పంచడంలో పార్టీలు ఒక దానితో మరొకటి పోటీపడుతున్నాయి. ప్రజల తక్షణ అవసరాల కోసం లక్షలకొద్ది ప్రజాధనాన్ని ఏరులుగా పారిస్తున్నాయి.పార్టీలన్నీ జనాకర్షణ పథకాలే జయకేతనాలని భావిస్తున్నట్లు ఉంది. ఆరునూరైనా, అవాంతరాలెన్ని ఎదురైనా జనాకర్షక విధానాలు అప్రతిహాతంగా కొనసాగిస్తామని అన్ని పార్టీలు పోటాపోటీగా ప్రకటనలు చేస్తున్నాయి. ఫలితంగా రాష్ట్రప్రగతి కోసం పనిచేస్తాం, ప్రగతి సాధిస్తాం వంటి మాటల స్థానంలో ఇచ్చుకోవడం, పుచ్చుకోవడం అంశాలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయని గమనించాలి. పార్టీలన్నీ వనరులను దృష్టిలో పెట్టుకొని వాగ్దానాలు చేయాలని, వనరుల దన్నులేని వాగ్దానాలు నీటి మీద రాతలేనని, పార్టీన్ని ఎడాపెడా జనాకర్షణ పథకాలను చేపట్టడంలో పోటీపడితే దీర్ఘకాలిక అభివృద్ధి ప్రగతి పథకాలకు వనరుల కొరత ఏర్పడే ప్రమాదముందని, పర్యావసానంగా ప్రజల వద్దనుండి వసూలు చేసిన పన్నులు పంపకాలకు, అప్పులతో అభివృద్ధికికృషి చేయాల్సిన అగత్యం ఏర్పడింది. దీర్ఘకాలికంగా రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టక తప్పని స్థితి దాపురిస్తుందని హెచ్చరిస్తున్న వారున్నారు. సిద్ధాంతాలు దీర్ఘకాలిక విధానాల కంటే తాత్కాలికంగా లబ్ధిని చేకూర్చే విధానాలు పథకాల ద్వారా నేడు ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నంలో రాష్ట్రంలోని పార్టీలు నిమగ్నమై ఉన్నాయి. ఒక్కొక్క పారీ ఒక్కటికి బదులుగా రెండు మూడు హామీ పథకాలను విడుదల చేయడం మరింత ఆసక్తికరమైన అంశంగా భావించాలి. ఎన్నికలు రాగానే పార్టీలన్నీ కొత్త ప్రణాళికతో వాగ్దానాల జడివానలతో ఓటరు ముందుకు వస్తున్నాయి. గెలిచిన తరువాత హామీల తీరు హామీలదే. ప్రభుత్వం తీరు ప్రభుత్వానిదే. నిబద్ధత, చట్టబద్ధత లేని ఈవాగ్దానాలు ఏమైనాయని వెనక్కి తిరిగి ఆలోచించే తీరిక, ఓపిక అధికార పార్టీకి కొరవడుతున్నది. వీటిని గురించి ఓటు వేసిన ఓటరు కానీ, ఎన్నుకోబడిన నాయకుడు గాని వైరిపక్షంగాని పట్టించుకున్న పాపాన పోలేదు. మళ్లీ ఎన్నికలొస్తేనే వాగ్దానాల గొడవ వాటికి గుర్తొస్తోంది. కాగా మతిమరపు మానవ లక్షణమైనందున పాత వాగ్దానాలకు నీళ్లొదిలి కొత్త నినాదాలతో మళ్లీ ఓటరు ముందుకు రాగలుగుతున్నాయి.నిలదీసే చైతన్యంగల ఓటర్లు లేనంతవరకు పార్టీలు నింపాదిగా పబ్బం గడుపుకోగలుగుతున్నాయి. ఎన్నికల బరిలో విజయసాధన కోసం సబ్సిడీలను సాధానాలుగా ఎంచుకుంటే జనాకర్షణ పథకాలే జాతీయవిధానాలుగా మారే ప్రమాదమున్నది. ఒక్క మాటలో పార్టీలన్నీ జనాకర్షణ పథకాలపైనే జైత్రయాత్ర కొనసాగించడానికి యత్నిస్తే రాష్ట్రంలో ముందుతరాల వారికి మనం ఇచ్చేది అప్పులతో కూడిన అంధకారబంధమైన రాజకీయ వారసత్వమే తప్పవేరొకటి కాదని గ్రహించాలి. ఈ నేపథ్యంలో తక్షణ అవసరాలను సమకూర్చడం ద్వారా అందలమెక్కాలనే విధంగా పరిణామం చెందిన పార్టీల నాయకులు ప్రవృతిని మరింత విశ్లేషించాల్సిన



అవసరం ఎంతైనా ఉంది. బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడి దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ఏర్పర్చుకున్నాం కాని ఆర్థిక ప్రజాస్వామ్యం లేని రాజకీయ ప్రజాస్వామ్యం నిరర్థకం అని గ్రహించడానికి ఎంతోకాలం పట్టలేదు. ఫలితంగా ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే ప్రయత్నాలు ప్రారంభించాము. ప్రణాళికలే దేశ ప్రగతికి సిసలైన మార్గమని నెహ్రూ నమ్మారు. ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాల ప్రగతికి పటిష్టమైన పునాదులు వేయడం జరిగింది. 1955లో కాంగ్రెస్ సామ్యవాదరీతి సమాజస్థాపనే తన లక్ష్యమని తీర్మానించింది. సంక్షేమ రాజ్యస్థాపనే ప్రభుత్వ ధ్యేయమైనప్పటికీ సంక్షేమ కార్యక్రమాలకు, జనాకర్షణ పథకాలకు మధ్య స్పష్టమైన తేడాను నాటి ప్రభుత్వం గుర్తించిందని గమనించాలి. నెహ్రూ అనంతరం దీర్ఘకాలం దేశపాలనా భారాన్ని నిర్వహించిన ఇందిరాగాంధీసంక్షేమ రాజ్యస్థాపనకు తోడ్పడే ఆదేశసూత్రాల అమలుకే అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. సంక్షేమ రాజ్యసేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంకోసం ఆమె ఎంతో కృషి చేశారు. కాగా 1975 జులైలో ప్రవేశపెట్టిన 20సూత్రాల పథకంలో జనాకర్షణ పథకాలు లక్షణాలు కొన్ని గోచరించాయని గమనించాలి. 1977లో ఓటమి, 1980లో తిరిగి అధికారంచేపట్టిన తర్వాత పథకాలలో బలహీన వర్గాలకు రుణసహాయం, ఇళ్లస్థలాల పంపకం, పౌష్టికాహార సరఫరా పథకం వంటివి నూతన 20 సూత్రాల పథకంలో స్థానం సంపాదించుకున్నవి. తదనంతరపు గరిబీ హటావో నినాదం ప్రజాభిమానాన్ని చూరగొని జనాకర్షక పథకాలు చేపట్టడానికి తెర లేపిందనవచ్చు. కాగా 1984లో అధికారంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ నాయకత్వంలోని ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాల అమలుకే అధిక ప్రాధాన్యతనను ఇచ్చింది. కాగా కాంగ్రెస్‌పార్టీ దేశంలో అనేకరాష్ట్రాలలో కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందగలిగింది. కానీ తమిళనాటమాత్రం పొందలేకపోయిందని గమనించాలి. కారణం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు చేపట్టిన జనాకర్షణ పథకాలు జనాదరణకు నోచుకోవడమే. మధ్యాహ్నభోజన పథకాన్ని అక్కడి ప్రజలు మహాప్రసాదంగా భావించారు.బడిపిల్లలకు భోజన పథకం సబ్సిడీ బియ్యం ఉచిత దోవతులు, చీరల పంపకాలతో ప్రారంభమై నేడు టి.వీలు, లాప్‌టాప్‌లు పంచేదశకు జనాకర్షణ పథకాలు చేరుకున్నాయి. తమిళనాడులోని జనాకర్షణ పథకాల పట్ల జనానికి ఉన్న ఆకర్షణను పసిగట్టిన ఎన్టీరామారావు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో వీటికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం సాధించిన తిరుగులేనివిజయాల్లో ఈపథకాలే ప్రముఖ పాత్ర వహించాయనేది జగద్విదితమే. తదనంతరం ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో సబ్సిడీలరద్దు, స్వావలంబనమే ముద్దు అనే నినాదం తెరపైకి వచ్చింది. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి కనీసం రెండు పూటల అన్నానైనా అందివ్వాలనేదే తమ సబ్సిడీ విధానం వెనుక ఉన్న తాత్విక పునాది అని నాటి ప్రభుత్వం తమ విధానాలను సమర్థించుకున్నది. కాగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మొదటి ముందస్తు ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటాపోటీగా జనాకర్షణ సేద్యంతో ఓట్ల పంట పండించడానికి ప్రయత్నించాయి. అణగారిన వర్గాలను ఆదుకోవాల్సిన అవసరమున్నప్పటికి ఓటర్లలో ఉచిత వరాల పట్ల మొగ్గుచూపే మనస్తత్వం దీర్ఘకాలంలో అభిలషణీయమైన విధానం కాదనేవారున్నారు. ఇటువంటి విధానాలు ప్రజలలో పరాతీనత భారాన్ని పెంచుతాయని 'చేపలు పట్టడం నేర్పడానికి బదులుగా చేపలను పట్టి ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నది. అనుత్పాదక పథకాలపై పెట్టే ఖర్చు ఆ తరువాత ఆర్థిక వ్యవస్థను గుదిబండలా తయారు చేస్తుందని అంటున్నారు. వచ్చేతరాల ప్రయోజనాల గూర్చి ఆలోచించాల్సిన నాయకగణం తక్షణ ఎన్నికల ప్రయోజనాలనే పరమావధిగా భావిస్తున్నాయనడానికి రాష్ట్రంలోని పార్టీల ఎన్నికల వాగ్దాన పత్రాలు అద్దంపడుతున్నాయనేది అక్షర సత్యం. జనాకర్షణ పథకాలను ప్రారంభించిన తరువాత వాటిని విమరించడం, ప్రజలను మరిపించడం అంత తేలిక కాదు. కొత్తవాటిని పెట్టకపోయినా, ఉన్నవాటిని ఊడగొట్టకుండా చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. జనాకర్షణ పథకాల అమలులో ప్రజాధనం ఇతోధికంగా దుర్వినియోగమవుతున్నందున ఇకముందైనా తాము వాటికి వ్యతిరేకమని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణస్థాయిని పెంచడమే తమ లక్ష్యమని ప్రకటించే స్థాయికి పార్టీలు ఎదగాలి. ●

# తెలుగుభాషను బతికించుకోవాలి!


సి.హెచ్.ప్రతాప్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భాషా సంస్కృతుల పరిరక్షణ దిశగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందన్నది నిర్వివాదాంశం. తెలుగు భాషా సంఘాన్ని పూర్తిగా పునరుద్ధరించి వాటికి నిర్దిష్టమైన కార్యక్రమాలను రూపొందించి, పర్యవేక్షణకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. అధికారికంగా అంతర్జాతీయ తెలుగుభాషా సమావేశాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ప్రముఖ తెలంగాణ కవుల అముద్రిత రచనలను ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వెలుగులోనికి తీసుకురావడం,తెలంగాణ కవులు,కళాకారులను గౌరవించి వారికి గౌరవ వేతనాలను అందించడం,కాళోజీ ,దాశరథిల పేరిట ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానం,ఆరోగ్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టడం, తెలంగాణ తెలుగు సాహిత్య అకాడమీ పునః ప్రారంభం వంటి చర్యలద్వారా రాష్ట్రప్రభుత్వం తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే చర్యలు చేపట్టింది. రాష్ట్రప్రభుత్వం నుండి తెలుగు భాష,సాహిత్య పరిరక్షణకు మరిన్ని క్రియాశీలక చర్యలు ఆశిస్తుండగా,ఈవిద్యాసంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడం తెలుగు భాషాభిమానులకు కొరుకుడు పడని విషయం అయింది. ఎందరోవిద్యావేత్తలు, శాస్త్రవేత్తలు మాతృభాషలోనే కనీసం పదవ తరగతి వరకు విద్యాబోధనసాగాలని సూచిస్తున్నారు. మాతృభాషలో విద్యాబోధన వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రపంచ దేశాలలో కూడా ఎన్నో విస్తృత పరిశోధనలు జరిగాయి. అబ్దుల్ కలాం, శ్రీనివాసన్ రామానుజం, స్వామినాథన్, ఆర్‌కె మీనన్, సర్వేపల్లిరాధాకృష్ణన్,ఎందరో శాస్త్రవేత్తలు, మేధావులు మాతృభాషలోనే చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం తెలుగు భాషాభిమానులకు మింగుడుపడని విషయం. పాశ్చాత్య సంస్కృతి వేగంగా చొచ్చుకొస్తున్న వేళ తెలుగు భాష కాస్తంతైనా బతికిబట్టకట్టగలుగుతోంది అంటే అదిప్రభుత్వ పాఠశాలల దయ వలనే. ప్రాథమిక స్థాయిలో తెలుగులోనే విద్యాబోధన జరిగేలా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషాదీపం ఆరిపోకుండా ఉండాలంటే కనీసం ప్రాథమికోన్నత స్థాయి వరకైనా తెలుగు మాధ్యమంలోనే చదవాలని నిబంధన రావాలి. అంతేగాక ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయిలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ఎంచుకునే అవకాశాన్ని రద్దు చేయాలి. విద్యార్థులందరూ విధిగా తెలుగునే చదివి తీరాలనే నిబంధన పెట్టాలి. తెలుగును 'ద్వితీయ భాష' అని పిలవడమే ఎంతో అసహ్యంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ద్వితీయ భాష కావడం ఏమిటి? ఎక్కడి నుంచో వచ్చిన ఆంగ్లం ప్రథమ భాష కావడం ఏమిటి? ఇది మనల్ని అవమానించుకోవడం కాదా? ఈ తీరు మారాలి. జాతి జనులలో తెలుగుభాషా పునాదులు గట్టిపడాలంటే ప్రాథమిక పాఠశాలలోనే తెలుగు భాషా ఉపాధ్యా యులను నియమించాలి. అలాగే భాషాభివృద్ధికి కృషిచేయడానికి తెలుగు భాషకు ఒక మంత్రిత్వశాఖను కేటాయించాలి.అధికార భాషా సంఘానికి కూడా హైకోర్టుకున్న అధికారాలను ఇవ్వాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగును అమలుపర్చకపోతే జరిమానాలు విధించే అధికారం, శిక్షలు వేసే అధికారం, ఉద్యోగులను సస్పెండ్ చేసే అధికారం అధికారభాషా సంఘానికి ఉండాలి. అప్పుడు కాని తెలుగు భాష అమలు సవ్యంగా సాగదు. త్వరగా అంతరించిపోయే భాషలలో తెలుగు భాష కూడా ఉందని యునెస్కో రెండేళ్ల క్రితమే హెచ్చరించినా మాతృభాషను పరిరక్షించుకోవడానికి చేస్తున్న కృషి అతిస్వల్పం. 2020 నుండి నేటివరకు నిరాదరణ కారణంగా ఉన్నో దిన, వార, పక్ష, మాస పత్రికలతోపాటు చాలా ఆన్‌లైన్ పత్రికలు మూతపడినట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. ప్రసార మాధ్యమాలు, సినిమాల ద్వారా తెలుగు భాష దారుణంగా ఖూనీ అవుతోంది. స్కూళ నుండి తెలుగు నెమ్మదిగా మాయమవుతూ పరభాషలు వేగంగా ప్రవేశిస్తున్నాయి. తెలుగువారి ఇళ్లలో తెలుగు తప్ప ఇతర భాషలే వినవస్తున్నాయి. తెలుగు భాషకు నిస్సందేహాంగా ప్రమాద ఘంటికలు మొగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు వారందరూ త్వరగా మేల్కొని భాషను బతికించుకునే ప్రయత్నం చేయాలి. ●

# ఆత్మహత్యల్లో కూలీలే అధికం!

రావుశ్రీ

జాతీయ నేర రికార్డ్స్ బ్యూరో (యన్.సి.ఆర్.బి) 2021 నివేదిక ప్రకారం దేశంలో 2021లో 1,64,033 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు అని తెలిపింది. వీరిలో 42,004 మందిరోజువారీ కూలీలే ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ఆత్మహత్యల సంఖ్యలో 2014లో 12 శాతంగా ఉన్న రోజువారీ కూలీలు నేడు అనగా 2021 నాటికి 25 శాతం ఉండుట దేనికి సంకేతం?ఒకపక్క సెనెక్స్ నిఫ్టీ సూచికలు పైపైకి, మిలియనీర్ల సంఖ్య వేల సంఖ్యలో పెరగడం, జిఎస్టీ వసూలు ప్రతి నెలా లక్ష రూపాయలు పైబడి ఆర్జించుట, బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను పక్కకు నెట్టి మనదేశం ముందుకు వెళ్లడం పైకి చూడడానికి, మాధ్యమాల్లో ముందు వరుసలో ఉండుట చూస్తూ ఉంటే మన అభివృద్ధి మేడిపండు చూడ మేలిమై ఉండు అనే చందంగా ఉంది అని అనుటలో సందేహం లేదు.కనీసం రోజుకు ఒక పూట తిండి లేని జనం కోకొల్లలుగా ఉన్నారు. ఆకలి కేకలు, పోషకాహార లోపంతో దేశంలో సగం మంది జనం ఆక్రందన చెందుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ఉద్యోగ ఉపాధిఅవకాశాలు లేకపోవడం. నిరుద్యోగం రోజురోజుకు సరికొత్త రికార్డు సృష్టిస్తుంది. అధిక ధరలు, నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు సామాన్య మానవుడి నడ్డి విరుస్తున్నాయి. దీనికి తోడు గత రెండు సంవత్సరాలు కొవిడ్ కారణంగా పలు పరిశ్రమలు, నిర్మాణ రంగం కుదేల్ అయింది. రోజువారీ పనులు 'ఈవెంట్ ఇండస్ట్రీ' పర్యాటకరంగం వంటివి అన్‌స్కిల్ వర్కర్లకు,సెమీ స్కిల్డ్ వర్కర్లకు పని కల్పించేవిగా ఉండేవి. ఈ కరోనా కాలంలో లాక్‌డౌన్, కర్ఫ్యూలతో మొత్తంవ్యవస్థ చిందరవందరగా మారి, వలస కూలీల బతుకులు దుర్భరం అవుతున్నాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో ఆఖరి శరణ్యంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. క్రెడిట్ కార్డులు వినియోగం, లోన్‌యాప్‌లు వాడుతూ తిరిగి చెల్లించే పరిస్థితి లేక వందల కొద్దీ ప్రజలు బతుకులు ముగించుట మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం. 2021 ఆత్మహత్యల విశ్లేషణ చేస్తే 25.6 శాతం మంది డైలీ వేతనజీవులే (రోజువారీ కూలీలే), 14.1 శాతం గృహిణులు, 12.3 శాతం స్వయం ఉపాధి పొందుతున్న వారు, 9.7శాతం వేతనజీవులు, 8.4శాతం నిరుద్యోగులు, ఎనిమిది శాతంస్టూడెంట్స్, 6.6 శాతం రైతులు, 0.9 శాతం పదవీ విరమణ చేసిన వారు, మిగిలిన 14 శాతం ఇతర వర్గాలకు చెందినవారు. సాక్షాత్తు దేశరాజధాని న్యూఢిల్లీలో ఒక సెంటర్ వద్ద ఉదయాన్నే 200 మంది పనుల కోసం గుమిగూడి ఉంటారు. కేవలం ఒకరికి లేదా ఇద్దరికి మాత్రమే పని దొరుకుతుంది. మిగిలిన వారంతా నిరాశతో వెనుదిరుగుతారు. ఆకలితో పడుకుంటున్నారని తెలిపారు. వారానికి కనీసం రెండు రోజులు



కూడా పని దొరకడం లేదు అని తెలిపారు.కొవిడ్ అనంతరం కూడా నేటికీ అన్ని రంగాలు పూర్తిస్థాయిలో పని ప్రారంభం కాలేదు. అదే సమయంలో స్వస్థలాలకు వెళ్లిన వలస కార్మికులు తిరిగి రాలేదు. దీంతో వ్యవసాయ రంగంలో పనులు చేయడం వల్ల ప్రచ్ఛన్న నిరుద్యోగం పడగ విప్పింది. కష్టానికి తగ్గ వేతనాలు రాక, కుటుంబాలు పోషించడం కత్తిమీద సాములా తయారైంది. దీంతో పిల్లలు చదువులు కొండెక్కినాయి. వివిధ రకాల అనారోగ్యాలు, తల్లిదండ్రుల సంరక్షణ వేతన జీవులపై పెనుప్రభావం చూపుతూ, నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 32 శాతం కుటుంబ సమస్యలతో, ముఖ్యంగా ఒడిషాలో 4,033 మంది అతి ఎక్కువగా కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. అనారోగ్యంతో ఎక్కువగా ఆత్మహత్య చేసుకున్న వారు పంజాబ్, సిక్కింలో అధికంగా ఉన్నారు. మొత్తం ఆత్మహత్యల్లో ఎక్కువగా 1,09,749 మంది వివాహితులు. మహారాష్ట్రలో అధికంగా 22,207 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. నూటికి 72 శాతం పురుషులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అదే సమయంలో మహిళలు 27 శాతం ఉంటున్నారు. 2020 నుంచి 2021 నాటికి 7.2 శాతం ఆత్మహత్యలు పెరిగాయి అని నివేదికలు చెబుతున్నాయి. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద అర్హులైన వారికి ప్రభుత్వాలు ఆహార ధాన్యాలు ఇవ్వడం ద్వారా కొంతమంది బతుకులు సజీవంగానే ఉన్నా 2011 సెనెక్స్ జనాభా లెక్కల ప్రకారం ఇచ్చుట వలన ఈ దశాబ్దకాలంలో పెరిగిన జనాభాకు సరిగా అందకపోవడంతో ఆకలి బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. జెయన్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ రోజువారీ కూలీల బతుకులు చిందరవందర అయ్యాయి అని, నిర్మాణరంగం కుదేల్ అవుటచే పనులు దొరక్క వీరి జీవితాలు దుర్భరం అవుతున్నాయి అని తెలిపారు.కేవలం ఈ ఏప్రిల్-జులై నెలల మధ్య కాలంలో నిర్మాణ రంగం 15శాతం వేగం మందగించింది. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం అమలు చేసి ప్రతీ ఒక్కరికి పని కల్పించాలి అని పలువురు పేర్కొంటున్నారు. ఆత్మనిర్భర్ భారత్, గతిశక్తి వంటి పథకాల ద్వారా ఎమ్ఎస్ఎమ్ఇ పరిశ్రమలను బలోపేతం చేయాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయాలి. పైపై అభివృద్ధి సూచికలు చూసి మురిసిపోకుండా, వాస్తవంగా దేశంలో ఉన్న పేద మధ్యతరగతి సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులు గుర్తించి, వారి అభివృద్ధికి కృషి చేయాలి. విద్య, వైద్య రంగాలకు నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. ప్రజల అందరికీ సామాజిక, ఆర్థిక భద్రత అందించడానికి ఇకనైనా పటిష్ట ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. పన్నుల వ్యవస్థ పునఃసమీక్ష చేయాలి. స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్యవ్యవస్థ నిర్మించడమే నేటి పాలకుల భుజస్కంధాలపై ఉన్న అత్యంత ప్రాధ్యాత కలిగిన అంశం. దేశ శతాబ్ది ఉత్సవాల నాటికైనా భారత ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించడానికి నేటి పాలకులు కంకణం కట్టుకోవాలి. అదే అందరి ఆశయం కావాలి. ●

# ప్రజావాక్కు



## ప్రాథమిక పాఠశాలలకు గదుల కొరత

రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాథమిక పాఠశాలలు, గదుల కొరతతో ఇబ్బందులు పడుతున్నవి.ప్రాథమికపాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో మండలాల్లో దాదాపుగాప్రాథమిక పాఠశాలకు విద్యార్థులకు సరిపోయేవిధంగా తరగతిగదులు లేకపోవడంతో చెట్ల కింద ఆరుబయట విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే పరిస్థితి దాపురించింది. ప్రతి యేటా బడ్జెట్లో విద్యారంగానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించినా ప్రాథమిక పాఠశాల రూపురేఖలుమారడంలేదు.అనేకప్రాథమిక పాఠశాలలో కరోనా అనంతరం విద్యార్థుల సంఖ్య అధికంగా పెరిగింది. విద్యార్థుల సంఖ్య అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం వలన విద్యార్థులు నానాఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు కూడా సతమతమవుతూ ఒక గదిలోనే ఐదు తరగతులను కూర్చుండబెట్టి విద్యాబోధనగావిస్తూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల జాబితాలను సేకరించి ప్రతి తరగతికి ఒక్కో తరగతి గది ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్,భూపాలపల్లిజిల్లా

## దొందుదొందే

పది సంవత్సరాల పాటు దేశాన్ని పట్టి పీడించే జన జీవనాన్ని అతలాకుతలం చేసిన యుపిఏ పాలనను మరచిపోవడం దేశ ప్రజలకు సాధ్యంకాదు. వారికి సంబంధించినంతవరకు అది వారికొచ్చిన పీడకల.పీడకలలు మళ్లీమళ్లీ రావాలని వారు కోరుకోలేదు. కాని వెనువెంటనే ఎన్డీయే రూపంలో మరింత భయంకరమైన పీడకల వారి ప్రమేయం లేకుండానే వచ్చేసింది. ఆ కల ప్రజలకు భరించలేనంత బాధ కలిగించింది. ఆ బాధ మళ్లీ కలగకుండాఉండాలంటే 2024ఎన్నికలలో ఈ రెండుకూటములు ఓడిపోవాలి. పేద ప్రజలకు మంచి చేయగల ప్రభుత్వం కేంద్రంలో ఏర్పాటుకావాలి.అలాకాక బిజెపి, కాంగ్రెస్‌లలో ఏ ఒక్క పార్టీ అధికారాన్ని చేపట్టినా ప్రజలకు కష్టాలు తప్పవు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## సకాలంలో వేతనాలు ఇవ్వాలి

ప్రతినెలసకాలంలో జీతాలురాక ప్రభుత్వ ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారు. దాదాపుగా పదిహేను తారీఖు వరకు జీతాలు జమవుతున్న పరిస్థితి. రావలసిన బకాయిలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయం.పండుగలు జరుపుకోవాలంటే ఒకటోతారీఖున జీతాలు పడితేనే కుటుంబ సభ్యులందరితో ఆనందంగా జరుపుకునే వేడుక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాలు ఇస్తే ఉద్యోగులకు ఊరట.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, సిద్దిపేట

## భారంగా ఆలయ సేవా రుసుములు

కుటుంబ సభ్యులందరూ ప్రతి యేడాది తమ ఇష్ట దైవాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం పరిపాటి.కరోనా కారణంగా రెండేళ్లపాటుపుణ్యక్షేత్రాల సందర్శనకుదూరమైన భక్తులు ఇప్పుడు తీర్థయాత్రలకు క్యూకడుతున్నారు. భక్తుల తాకిడి పెరగడంతో దేవాలయ అధికారులు ఆదాయ మార్గాన్ని పెంచుకునేందుకు అన్వేషిస్తున్నారు.వివిధ రకాల సేవలను రెట్టింపు చేసేశారు. ప్రత్యేక దర్శనాలు, అభిషేకాలు, ప్రసాదాలు, వాహన పూజలు, తలనీలాల టికెట్ ధరలు భారీగా పెంచేశారు. వసతి గదుల రుసుము, వాహనాల టోల్‌గేట్ రుసుములు రెట్టింపయ్యాయి. పూజా సామాగ్రి ధరలు కూడా పెరిగాయి. ఇటీవల ఆర్టీసీ బస్సు ఛార్జీలు కూడా భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లాలంటే భయపడుతున్నారు.

- చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## హరిస్తున్న పౌరుల హక్కులు

రాజకీయంలో పాలకులు పార్టీలపరంగా ప్రజామోదాన్ని బట్టి ఎన్నుకోబడుతుంటారు. ఆయా పాలకులు వారి పార్టీ అధిష్టాన సిద్ధాంతాలకు,ఒడంబడికలకు,అభిమానానికి కట్టుబడిఉంటారు. ప్రజలకందే సదుపాయాలపై పార్టీల సిద్ధాంతాల ప్రభావముండదు. ఆ ప్రాంతంఅభివృద్ధికి ఎవరు కృషి చేస్తే వారిని ఆయా ప్రాంత వాసులు కనీస కృతజ్ఞతతో అభిమానించి ఆనందిస్తుంటారు. చెడుజరిగితే అదే పంథాలో పుంఖానుపుంఖాలుగా విమర్శలు కూడా గుప్పిస్తుంటారు.ఇవి పౌరులఅభిప్రాయాన్ని వ్యక్తం చేసే కనీస హక్కులు. ఈ భావాభిప్రాయ వ్యక్తీకరణ పౌరునిది కాని పార్టీదికాదు.వీలుంటే మంచిచెడులు వివరించి ఆకట్టుకోవాలితప్ప రాజకీయ ప్రమేయంతో పార్టీలకంట గట్టుకొని బెదిరింపులకు పాల్పడితే పౌరుల హక్కులు హరించినట్లే. ఇది విజ్ఞులు, మేధావివర్గం గ్రహించగలిగి ముందుకు సాగాలి.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## క్రీడా మైదానాలు ఉండాలి

నేడు కొన్ని పాఠశాలలు,కాలేజీలు కేవలం విద్యాబోధనకు మాత్రమే ప్రాముఖ్యం ఇస్తూపిల్లల శారీరకఆరోగ్యం మీద దృష్టిపెట్టడం లేదు. ఇదివరకు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వ్యాయమా తరగతులుండేవి. అందువల్ల పిల్లలు శారీరకంగా కూడా దృఢంగా ఉండేవారు. నేడు విద్యాసంస్థలు కూడా ఈ విషయం మీద దృష్టిపెట్టాలి. తల్లిదండ్రులు కూడా క్రీడామైదానాలు ఉన్న స్కూళ్లు, కాలేజీలలో తమ పిల్లలని చేర్పించాలి. విద్యతోపాటు పిల్లలకు మానసిక ఉల్లాసం కలిగించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

12-10Pg5:Layout 1 10/12/22 12:23 AM Page 1



# వరద పీడిత పాకిస్థాన్‌లో నోబెల్ గ్రహీత పర్యటన



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** బాలికలు విద్యావంతులు కావాలని, బాలికా విద్యపై విస్తృత ప్రచారంచేసి తాలిబన్ మిలిటెంట్ల కాల్పులకు గురైన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్ పదేళ్ల తర్వాత మళ్లీ పాకిస్థాన్‌లో పర్యటనకు వచ్చారు. ఇటీవల పాకిస్థాన్‌లో సంభవించినప్రకృతివైపరీత్యాల్లో జరిగిన అపార నష్టంనుంచి కోలుకునేందుకు అంతర్జాతీయ మానవతా సాయం అవసరమని ప్రపంచానికి చాటిచెప్పేందుకే ఆమె పాకిస్థాన్‌లో పర్యటించారు. బాలికావిద్యపై ఆమె విస్తృత ప్రచారంచేస్తుండగా తాలిబన్ మిలిటెంట్లు ఆమెతలకు ఎక్కుపెట్టి కాల్పులుజరిపారు. అప్పటినుంచి ఆమెప్రాణరక్షణకోసం బ్రిటన్‌లో చికిత్సలు పొందింది. ప్రపంచ విద్యా న్యాయవాదిగా ఆమె నోబెల్ శాంతిబహుమతిని కూడా పొందింది. నోబెల్‌పురస్కారం పొందిన పిన్నవయస్కురాలిగా కూడా ఆమె గుర్తింపుపొందారు. ఆమెపై దాడిజరిగే సమయానికి ఆమె వయసు 15 ఏళ్లు.తర్వాత పదిసంవత్సరాలకు ప్రస్తుతం పాకిస్థాన్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాల బాధిత కుటుంబాలను సందర్శించేందుకు ఆమె పాక్‌లో అడుగుపెట్టారు. పాకిస్థాన్ వరదల ప్రభావంపై అంతర్జాతీయ దృష్టిని మళ్లించేందుకు తనవంతు కృషిచేసేందుకే ఆమె రెండోసారి పాకిస్థాన్‌లో పర్యటిస్తోంది. పాకిస్థాన్‌లోప్రకృతి విపత్తులు సంభవించి అత్యధికభాగం వరదనీటి అడుగునే ఉండిపోయాయి. సుమారు 80 లక్షలమంది జనాభా ఇపుడు ఆరోగ్యసంక్షోభం ఎదుర్కొంటున్నారు. 2800 కోట్ల డాలర్లవరకూ ప్రకృతివైపరీత్యాలకారణంగా నష్టం వాటిల్లినట్లు పాక్‌ప్రభుత్వంకూడా అంచనావేసింది.

గత ఏడాది ఆఫ్ఘనిస్తాన్‌లో మిలిటెన్సీ తాలిబన్‌పాలన ప్రారంభం అయినప్పటినుంచి సరిహద్దుల వెంబడి మళ్లీ తాలిబన్ మిలిటెన్సీ పెరుగుతోంది. ఇదిలా ఉంటే ముందురోజు పాఠశాల బస్సుపై జరిపిన దాడిలో ఒక డ్రైవర్‌ను కాల్చివేసారు. మరో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆ స్కూలునుంచే రెండువేలమంది విద్యార్థులను బయటికిపంపించివేసారు. ఈఘాతుకం పాకిస్థాన్ తాలిబన్ల పనేనని స్థానికులు నిందించినా తాలిబన్లు మాత్రం తాము కాదని ప్రకటించారు.



## భారత్ పాక్‌ల మధ్య విమాన, రైలు సర్వీసులు నిలిపివేత

**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** భారత పాకిస్థాన్ దేశాలమధ్య నిర్వహించిన విమానసర్వీసులు, రైలు సర్వీసులను నిలిపివేసామని, ఈ రెండు సర్వీసులను పునరుద్ధరించేప్రతిపాదన ఏదీపరిశీలనలో లేదని పాకిస్థాన్ రైల్వే విమానయానశాఖ మంత్రి ఖ్వాజాసాద్ రఫీక్ వెల్లడించారు. 2019లో జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపదిని రద్దుచేయాలని భారత్ తీసుకున్న చర్య తర్వాత రెండుదేశాలమధ్య విమానసర్వీసులు, భూమి అనుసంధానం కూడా నిలిపివేసామని, సంఝౌతా ఎక్స్‌ప్రెస్,లాహోర్ ఢిల్లీ బస్సు సర్వీసులను కూడా నిలిపివేసినట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య సంబంధాలు కొనసాగేందుకు ముందే పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌సంస్థ లాహోర్‌నుంచి న్యూఢిల్లీకి వారానికి రెండుసార్లు విమాన సర్వీసులు నడుపుతున్నట్లు ప్రకటించారు. 2017లో వాణిజ్యకారణాలకారణంగా కరాచీనుంచి ముంబైకి పాక్ ఎయిర్‌లైన్స్ వారానికి ఒకసారి విమానసర్వీసును ట్రాఫిక్ తగ్గడంతో నిలిపివేసింది. 2016లో పఠాన్‌కోట్ వైమానిక దళస్థావరంపై పొరుగుదేశంలోని తీవ్రవాదగ్రూపులుజరిపిన ఉగ్రదాడి తర్వాత భారత్‌పాకిస్థాన్‌లమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. యూరిలోని భారత ఆర్మీక్యాంపుపై దాడితోసహా తదుపరి దాడులు సంబంధాలను మరింత దెబ్బతీసాయి. 2019 ఫిబ్రవరి 26వ తేదీ పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు మరణించినందుకు ప్రతిస్పందనగా భారత యుద్ధవిమానాలు పాకిస్థాన్‌లోపల ఉన్న జైషే మహ్మద్ ఉగ్రవాదశిక్షణా శిబిరాన్ని ఢీకొట్టిన తర్వాత ఈ బంధం మరింత క్షీణించింది. 2019 ఆగస్టులో జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలను ఉపసంహరించుకోవడంతోపాటు రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజిస్తున్నట్లు భారత్‌ప్రకటించిన తర్వాత సంబంధాలు క్షీణించాయి. భారత దేశ నిర్ణయం తర్వాత పాకిస్థాన్ న్యూఢిల్లీతో దౌత్యబంధాలను తగ్గించి భారత రాయబారిని బహిష్కరించింది. అప్పటినుంచి భారత్ పాకిస్థాన్‌లమధ్య వాణిజ్యబంధాలు కూడా తెగిపోయాయి.

# భారత్ ఆర్థికవృద్ధి 6.8% మాత్రమే

## వృద్ధిరేటు తగ్గించిన ఐఎంఎఫ్



**వాషింగ్టన్, అక్టోబరు 11:** అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ (ఐఎంఎఫ్)భారత ఆర్థికసంవత్సరం వృద్ధి అంచనాలను 6.8శాతంగా నిర్ణయించింది. 60 బేసిస్‌పాయింట్లు కోత విధించి జిడిపి వృద్ధిరేటు తగ్గుతుందని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా జీవన వ్యయ సంక్షోభం పెరుగుతోందని, ద్రవ్యోల్బణ సంక్షోభ ఛాయలు ప్రపంచ వ్యాప్తంగా నెల కొనడంతో ఆప్రభావం భారత్ పైనే ఉంటుందని అంచనా వేసింది. అంతకుముందు జులైలో వేసిన అంచనాలకంటే 0.6పర్సంటేజి పాయింట్లు తగ్గించినట్లు వెల్లడించింది.ప్రపంచ ఆర్థిక ముఖచిత్ర నివేదికలను జులైలో విడుదలచేసింది. ఆనాడు భారత వృద్ధిరేటు 7.4శాతంగా ఉంటుందని అంచనా వేసింది. 80 బేసిస్ పాయింట్లుపెరుగుతాయనిక ఊడా వెల్లడించింది. అయితే ఇతర అంతర్జాతీయ సంస్థల తరహాలోనే ఇపుడు ఐఎంఎఫ్ కూడా భారత జిడిపి వృద్ధిరేటును 7శాతంలోపే ఉంటుం దని వెల్లడించింది. ప్రపంచబ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకులు కూడా ఇదే గణాంకాలను ప్రకటించాయి. ఐఎంఎఫ్ మాత్రం 2024 ఆర్థిక సంవత్సరానికి 6.1శాతంగా ఉంటుందని ప్రకటించింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీవ్రస్థాయి సవాల్లను ఎదుర్కొంటున్నదని, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, ద్రవ్యోల్బణం కారణంగా జీవన వ్యయ సంక్షోభంపెరగడం చైనాలో ఆర్థిక మందగమనం వంటివి చవిచూస్తామని ఐఎంఎఫ్ ఆర్థిక ప్రతినిధి పియర్రీ ఒలివర్ గౌరించాస్ వెల్లడించారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికవృద్ధి 2022 సంవత్సరానికిగాను స్థిరంగా 3.2శాతం వద్దనే ఉంటుందని, 2023లో మాత్రం 20 బేసిస్ పాయింట్లు తగ్గి 2.7శాతంగా ఉంటుందని తెలిపింది. మరో 25శాతం వరకూ తగ్గి ఒకదశలో రెండుశాతానికి కూడా చేరవచ్చని అంచనావేసింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మూడోవంతు 2023లోనే తగ్గుతుందని అమెరికా, యూరోపియన్ యూనియన్, చైనాలు ఆర్థికవృద్ధికి విఘాతం కలిగిస్తాయని అంచనావేసింది. 2023లో ప్రపంచదేశాల్లో అనేకమందిప్రజలు మాంద్యం తరహా పరిస్థితులు ఎదుర్కొనవచ్చని కూడా హెచ్చరించింది. అంతర్జాతీయ ద్రవ్యోల్బణం 4.7శాతంగా ఉంటే ఇపుడు 2022లో 8.8శాతానికి చేరుతుందని, 2023లో 6.5శాతంగా ఉండవచ్చని అంచనావేసింది. 2024లో ద్రవ్యోల్బణం 4.1శాతానికి దిగిరావచ్చని కూడా ఐఎంఎఫ్ వివరించింది. రెండుత్రైమాసికాలు ప్రపంచంలోని మూడోవంతు దేశాల్లోప్రతికూల అభివృద్ధిని నమోదుచేసాయని ఐఎంఎఫ్ వెల్లడించింది. అనేక దేశాలకు 2022కంటే 2023 మరింత అధ్వాన్నంగా మారుతుందని తెలిపింది. ఇప్పటికే ఆర్థిక వృద్ధిపరంగా భారతీయ స్టేట్‌బ్యాంకు 6.8శాతం, ప్రపంచ బ్యాంకు 6.5, సిటీగ్రూప్ 6.7శాతం, ఐఎంఎఫ్ 6.8, ఫిట్చ్‌ఏడు, ఇండియా రేటింగ్స్ 6.9, ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏడు, రిజర్వుబ్యాంకు ఏడుశాతంగా ఉంటుందని అంచనావేసిన సంగతితెలిసిందే.

## ఆస్కార్ రేసులోని ‘ ఛెల్లో షో’ బాలనటుడు

# రాహుల్ కోలీ కన్నుమూత

## కేన్సర్ వల్ల మరణం, 14 తర్వాత అంత్యక్రియలు




**ముంబయి, అక్టోబరు 11:** భారత్ తరఫున ఆస్కార్ బరిలోకి దిగుతున్న ‘ఛెల్లో షో బాల నటుల్లో ఒకరైన రాహుల్ కోలీ కన్నుమూశాడు. కొన్నాళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్న రాహుల్ ఈ నెల 2న మరణించినట్లు ఆయన తండ్రి రామూకోలీ తెలియజేశారు. రామూకోలీ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో సినిమా విడుదల కానుండగా రాహుల్ మరణించడం చిత్రబృందాన్ని కలిచివేసింది. రాహుల్‌కు ఇప్పుడు 15 ఏళ్లే. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. అదేరోజున తమ కుటుంబం సినిమా చూస్తుందని రామూకోలీ తెలిపారు. ఆ తర్వాతే అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు. ఈ సినిమాలో రాహుల్ కోలీ రైల్వే సిగ్నల్‌మ్యాన్ కుమారుడు. చిత్ర ప్రధాన పాత్రధారి సమయ్(భవిన్ రాబారి)కి క్లోజ్ ఫ్రెండ్‌గా నటించాడు. కొన్నాళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న రాహుల్ కోలీ, చనిపోయే తరుణంలో ఈ సినిమాలో నటించాడు. సినిమాని అమితంగా ఇష్టపడే తొమ్మిదేళ్ల కుర్రాడి కథతో ఛెల్లో షో రూపొందింది. ఈ సినిమా దర్శకుడు నళిన్‌పాన్ బాల్య అనుభవాలు ఈ సినిమా కథకు ఆధారమని చెబుతున్నారు. ఈ సినిమాలో ప్రధాన పాత్ర అయిన సమయ్‌గా భవిన్ నటించాడు. గుజరాతీ భాషలో తీసిన ఈ సినిమాను ఇంగ్లీష్‌లోకి లాస్ట్ ఫిల్మ్ షోగా అనువదించారు. అది ఈ నెల 13న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని తొలిసారి గతేడాది జూన్ 10న ట్రిబెకా చిత్రోత్సవాల్లో ప్రదర్శించారు. ఈ సినిమా ఇప్పటికే స్పెయిన్‌లో జరిగిన వల్లాడోలిడ్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో గోల్డెన్ స్పైక్ పురస్కారంతోపాటు పలు అవార్డులను అందుకుంది. ఇప్పుడు భారత్ తరఫున ఆస్కార్ 2023కు ఉత్తమ విదేశీ చిత్రంగా బరిలోకి దిగుతోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1954, మృతులు 5

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,16,394

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1954 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,16,394కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,60,198 మంది కోలుకోగా 27,374మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,28,822కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,24,985కి చేరగా, 79,74,195మంది వరకు కోలుకున్నారు. 1,48,358మంది ప్రాణాలు కోల్పోయారు .కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68, 13,848కి చేరింది.అందులో 67,37,381మంది కోలుకున్నారు. 71,267మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,65,800కి చేరింది. అందులో 40, 22, 821మంది కోలుకున్నారు. 40,288మంది మర ణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,87,255కి చేరింది. అందులో 35,44,637మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు సరఫరా చేస్తామని జోబైడెన్ హామీ



**వాషింగ్టన్, అక్టోబరు11:** ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సరఫరా చేస్తామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తెలిపారు. రష్యా క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీతో బైడెన్ సోమవారం ఫోన్ సంభాషణ జరిపారు. ఆ సందర్భంగా జెలెన్‌స్కీకి బైడెన్ ఈమేరకు హామీ ఇచ్చారు. అయితే, ఏ రకమైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఉక్రెయిన్‌కు సరఫరా చేసేది శ్వేతసౌధం వెల్లడించలేదు. గతంలో ఉక్రెయిన్‌కు నేషనల్ అడ్వాన్స్‌డ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ సిస్టమ్స్ (ఎన్ఎఎస్ఎఎంఎస్)ను ఇచ్చేందుకు అమెరికా ఆమోదం తెలిపింది. ఎన్ఎఎస్ఎఎంఎస్ వ్యవస్థ రష్యా ప్రయోగిస్తున్న క్రూజ్ క్షిపణులను సమర్థవంతంగా ఎదుర్కోగలదు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ఓ సీనియర్ అధికారి గతంలో తాము ఉక్రెయిన్‌కు తరలించిన కొన్ని ఆయుధాల జాబితాను వెల్లడించారు. వీటిలో 1400 స్టింగర్ క్షిపణులు, నిఘా కోసం వినియోగించే మల్టిపుల్ రాడార్లు ఉన్నాయి. వీటితోపాటు ఎస్..300 వ్యవస్థను అందించారు. ఇవేగాక ఆగస్టులో బైడెన్ మరో ప్యాకేజీని ప్రకటించారు. వాటిలో 8 ఎన్ఎఎస్ఎఎంఎస్ వ్యవస్థలున్నాయి. వీటిలో రెండు వ్యవస్థలు రెండు నెలల్లో ఉక్రెయిన్‌కు చేరే అవకాశముంది. ఉక్రెయిన్‌పై ఇటీవల జరిగిన క్షిపణి దాడులను బైడెన్ తీవ్రంగా ఖండించారు. దాడుల్లో గాయపడినవారికి సానుభూతి తెలిపారు. రష్యావి మతిలేని చర్యలని విమర్శించారు. ఉక్రెయిన్ ఆత్మరక్షణకు అవసరమైన సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అందిస్తామని బైడెన్ చెప్పారని శ్వేతసౌధం వెల్లడించింది. అంతేగాక ఉక్రెయిన్‌పై యుద్ధానికి పాల్పడుతున్న రష్యా తగిన మూల్యం చెల్లించుకునేలా మిత్ర దేశాలతో కలిసి ప్రయత్నాలు చేస్తున్నామని జెలెన్‌స్కీకి వివరించారు.

## రెండు బుల్లెట్లు దిగబడినా వీరోచితంగా పోరాడిన శునకం

**శ్రీనగర్, అక్టోబరు 11:** మాతృదేశాన్ని రక్షించుకునే క్రమంలో ప్రాణాల మీదకు వచ్చినా మన సైనికులు వెనకడుగు వేయకుండా వీరోచితంగా పోరాడతారు. వారి శిక్షణలో ఓ శునకం కూడా అదే తరహాలో పోరాడి వృత్తిపై తన నిబద్ధతను చాటుకుంది. జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ జాగిలం తీవ్రంగా గాయపడింది. గాయాలైనప్పటికీ అది వారితో పోరాడడంతో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులు దక్షిణ కశ్మీర్‌లోని తంగపావా ప్రాంతంలో నక్కినట్లు సైనికులకు సమాచారం అందింది. దీంతో తనిఖీలు చేపట్టిన భద్రతా బలగాలు వారిని గుర్తించే పనిని జాగిలానికి అప్పగించారు. దానిపేరు జూమ్, దానికి ఎంతో కఠిన శిక్షణ ఇచ్చాం, నిబద్ధతకు మారుపేరుగా ఉండేది, గతంలో జరిగిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు వెల్లడించారు. తనిఖీలు చేపట్టగా జూమ్ ఉగ్రవాదులను గుర్తించి వారిపై దాడిచేసింది. పోరాటం చేసే క్రమంలోనే రెండు తుపాకీ బుల్లెట్లు దిగబడ్డాయి. అయినా వెరవకుండా అది పోరాటం సాగించింది. జూమ్ వల్ల వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న దళాలు టెర్రరిస్టులను హత మార్చాయని తెలిపారు. అనంతరం దాన్ని ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్సనందిస్తున్నారు. ఇదే ఘటనలో సైనికులు కూడా గాయపడినట్లు తెలుస్తోంది. జూమ్ ఒక్కటే కాకుండా పదుల సంఖ్యలో జాగిలాలకు ఇండియన్ ఆర్మీ అత్యంత కఠినమైన శిక్షణను అందిస్తోంది. వీటివల్లే గతంలోనూ, ప్రస్తుతం పలువురు ఉగ్రవాదుల దాడులను ఇండియన్ ఆర్మీ నిరోధించగలుగుతోంది.

## మహాకాళ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

# ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయంలో పూజలు

**భోపాల్, అక్టోబరు11:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో మహాకాళ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంగళవారం ప్రారంభించారు. సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ప్రధాని తొలుత మహాకాళ్ మందిరంలో పూజలు చేశారు. ఆ తర్వాత మహాకాళేశ్వర్ ఆలయంలో మహాకాళ్‌లోక్ కారిడార్ ఫేజ్ 1ను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ..ఉజ్జయిని పవిత్ర ఆధ్యాత్మిక నగరమని కొనియాడారు. ఈ ఆలయం చరిత్రకు ఓ సాక్షాత్కారంగా నిలుస్తుందన్నారు. శ్రీ మహాకాళ్‌లోక్ ఆలయంలోని దివ్యత్వాన్ని జాతికి అంకితమిస్తున్నామన్నారు. శివుడు అన్నిచోట్లా ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్, కేంద్ర విమానయానశాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొన్నారు.900 మీటర్ల పొడవుతో నిర్మించే ఈ కారిడార్‌కు అంచనా వ్యయం రూ.856 కోట్లుగా నిర్ణయించారు. ఫేజ్ 1 నిర్మాణానికి రూ.351 కోట్లు కేటాయించారు. పాత రుద్రసాగర్ చుట్టూ కారిడార్ నిర్మిస్తారు. శిల్పకళ ఉట్టిపడేలా 108 స్తంభాలు ఏర్పాటు చేస్తారు. శివుడు, శక్తి దేవతకు చెందిన 200 విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. మ్యూజికల్ ఫౌంటెన్‌ను నిర్మిస్తారు. ఆలయాన్ని ఏకకాలంలో రెండు లక్షలమంది దర్శించుకునేందుకు వీలుగా సౌకర్యాలు కల్పిస్తారు. 12



జ్యోతిర్లింగాల్లో ఒకటైన ఉజ్జయిని మహాకాళ్ మందిరం వద్ద మహాకాళ్ కారిడార్‌ను ప్రారంభిస్తున్న సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని వేలాది ఆలయాలను సుందరంగా అలంకరించారు. దీపాలు వెలిగించారు. ఆ రాష్ట్ర ప్రజలు తమ ఇళ్లలోనూ దీపాలు వెలిగించారు.

## 26 / 11 ఉగ్రదాడుల మాస్టర్ మైండ్ సాజిద్ మిర్‌ను అమెరికాకు అప్పగించకుండా పాక్ నాటకీయత

### దర్యాప్తులో తమ సైన్యం పాత్ర బయటపడుతుందన్న భయం



**వాషింగ్టన్, అక్టోబరు11:** ముంబయిలో జరిగిన 26 బై 11 ఉగ్రదాడుల మాస్టర్ మైండ్ సాజిద్ మిర్ విషయంలో పాకిస్థాన్ నాటకీయత ప్రదర్శిస్తోంది. అతడి వివరాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బిఐ)కి అందించడంలో జాప్యం చేస్తోంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఆంక్షలు విధించే ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ గ్రే లిస్ట్ నుంచి పాక్ బయటపడాలంటే సాజిద్ వివరాలను ఎఫ్‌బిఐకి అందించాల్సిందే. సాజిద్‌మిర్ లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది. ప్రస్తుతం ఈ సంస్థ ఐక్యరాజ్యసమితి ఆంక్షల జాబితాలో ఉంది. ఒక డానిష్ పత్రిక కార్యాలయం, అందులోని ఉద్యోగులపై దాడికి 2008లో ఉగ్రకుట్ర పన్నినట్లు అతనిపై ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో 2011లో ఇల్లీనాయిస్ కోర్టు అతనిపై వారెంట్ జారీ చేసింది. దాంతోపాటు ముంబయిపై దాడులు జరిపిన కేసులోనూ ప్రశ్నించేందుకు సాజిద్‌ను తమకు అప్పగించాలని పాక్‌ను ఎఫ్‌బిఐ కోరింది. అయితే, అతణ్ని అప్పగించడం వల్ల ఉగ్రవాదుల వెనుక తమ సైన్యం, లష్కరే తోయిబా ఉన్న విషయాలు బయటకు వస్తాయని పాక్ భయపడుతోంది. యువతకు ఉగ్రశిక్షణ ఇచ్చాడన్న ఆరోపణలు కూడా సాజిద్‌పై ఉన్నాయి. ఇండియన్ ముజాహిదిన్‌ను ఏర్పాటు చేయడంలో కూడా అతడి పాత్ర ఉన్నట్లు సమాచారం. సాజిద్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించకుండా పాక్‌తోపాటు చైనా అడ్డుకుంటున్నాయి. గతంలో ఓసారి ఐరాసలో చైనా తన వీటో హక్కును కూడా సాజిద్ కోసం వినియోగించడం గమనార్హం. ముంబయిలో ఉగ్రదాడి జరిపినపుడు నారిమన్ పాయింట్ వద్ద చాబాద్ హౌస్‌లో యూదులపైనా దాడులు జరిగాయి. దాంతో, యూదులకు రక్షణ కల్పించే ఇజ్రాయెల్ కూడా సాజిద్ కోసం గాలిస్తోంది. ఆ సమయంలో యూదులను తలపై కాల్చాలని సాజిద్ ఉగ్రవాదులకు సూచించినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికే సాజిద్ తలపై ఇజ్రాయెల్ 5 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించింది. గత పదేళ్లుగా సాజిద్ చనిపోయాడని పాక్ నాటకమాడింది. ఆ తర్వాత అమెరికా ఒత్తిడిమేరకు అతణ్ని అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఓ కేసుకు సంబంధించి సాజిద్‌కు 15 ఏళ్ల శిక్ష పడగా పాక్ జైలులో ఉన్నాడు.

## వేర్పాటువాద నేత అల్తాఫ్ షా కన్నుమూత




**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** కశ్మీర్ వేర్పాటువాద నేత అల్తాఫ్ అహ్మద్ షా మృతి చెందారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. అల్తాఫ్ చనిపోయిన విషయాన్ని ఆయన కుమార్తె రువా షా ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఒక ఖైదీగా తన తండ్రి చనిపోయారని ఆమె ట్వీట్ చేశారు. తీవ్రవాదులకు నిధులు అందిస్తున్నారనే ఆరోపణలతో 2017లో ఆయన అరెస్ట్ అయ్యారు. కిడ్నీ కేన్సర్‌తో బాధ పడుతున్న ఆయన ఈ నెల ప్రారంభంలో ఎయిమ్స్‌లో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి మరింత విషమించి మృతి చెందారు.

## రష్యా డిమాండ్ తిరస్కరిస్తూ భారత్ ఓటు



**మాస్కో, అక్టోబరు 11:** ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో జరిగిన ఓటింగ్‌లో రష్యా డిమాండ్‌ను తిరస్కరిస్తూ భారత్ ఓటు వేసింది. ఉక్రెయిన్‌లోని లుహాన్స్క్, దొనెట్స్క్, ఖేర్సన్, జపోరిజియా ప్రాంతాలను రష్యాలో విలీనం చేసుకోవడాన్ని ఖండిస్తూ అల్బానియా తీర్మానం ప్రతిపాదించింది. దీనిపై రికార్డెడ్ ఓటింగ్ నిర్వహించాలని కోరింది. కానీ రష్యా మాత్రం ఈ తీర్మానంపై రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేపట్టాలని డిమాండ్ చేసింది. కానీ మాస్కో డిమాండ్‌పై ఓటింగ్ నిర్వహించగా, 107 దేశాలు తిరస్కరించాయి. వీటిల్లో భారత్ కూడా ఉంది. రికార్డెడ్ బ్యాలెట్‌కు అనుకూలంగా న్యూఢిల్లీ ఓటు వేసింది. కేవలం 13 దేశాలు మాత్రమే రష్యాకు అనుకూలంగా మద్దతు తెలిపాయి. మరో 39 దేశాలు ఓటింగ్‌కు దూరమయ్యాయి. వీటిల్లో రష్యా, చైనా కూడా ఉండడం విశేషం. మరోవైపు అల్బానియా తీర్మానం స్వీకరించే అంశాన్ని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (యుఎన్‌జిఎ) పునఃపరిశీలించాలని రష్యా కోరింది. కానీ యుఎన్‌జిఎ మాత్రం తీర్మానం స్వీకరించే విషయాన్ని పునః పరిశీలించకూడదని నిర్ణయించింది. భారత్ సహా మొత్తం 104 దేశాలు ఇందుకు అనుకూలంగా ఓటు వేయగా, 16 దేశాలు వ్యతిరేకించాయి. మరో 34 దేశాలు గైర్హాజరయ్యాయి. ఈ పరిణామాలపై రష్యా శాశ్వత ప్రతినిధి వాసిల్లీ నెబెన్జియా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి సభ్యత్వం భారీ మోసానికి చిహ్నంగా మారిందని వ్యాఖ్యానించారు. అధ్యక్ష స్థానంలోని వ్యక్తి ఇందుకు కీలక సూత్రధారి అని పేర్కొన్నారు.

# ఫేస్‌బుక్ మాతృసంస్థపై రష్యాలో నిషేధం




**మాస్కో, అక్టోబరు 11:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాను రష్యా ఉగ్రవాదులు, వేర్పాటువాదుల జాబితాలో చేర్చినట్లుప్రకటించింది. రష్యాకు చెందిన ఫెడరల్‌సర్వీస్ ఫర్ ఫైనాన్షియల్ మానిటరింగ్ సంస్థ రోజ్‌ఫిన్ మానిటరింగ్ ఈమేరకు రష్యాక సిఫా రసులు చేయడంతో ప్రభుత్వం వీటిని ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చింది. సంస్థ అమెరికా కేంద్రంగా ఉన్న టెక్నాలజీ దిగ్గజంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మెటా గ్రూపు పరిధిలో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌సంస్థలుపనిచేస్తున్నాయి. ఉక్రెయిన్‌లో రష్యా మిలిటరీ చర్యలు కొనసాగిస్తున్న తరుణంలో మెటా అనుబంధంగా ఉన్న ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్‌లపై నిషేధం ఆంక్షలు విధించింది. రస్సో ఫోబియాను పెంచుతోందని రష్యా సంస్థలు ఆరోపించాయి. దీనిపై మెటా సంస్థ రష్యాలోని మాస్కోకోర్టులో అప్పీలు చేసింది. అయినా కూడా కోర్టు అప్పీలును తిరస్కరించింది. మార్చిలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేసిందన్న ఆరోపణలపై నిషేధం విధించింది. ఉక్రెయిన్‌వాసులు చేసిన పోస్టులేకానీ మెటా సంస్థ ఎంతమాత్రం బాధ్యత వహించదని తేల్చింది. ఫేస్బుక్ ఇన్‌స్టాగ్రామ్‌సంస్థలు రష్యాలో అప్పటినుంచి అటే గత మార్చినుంచి పనిచేయడంలేదు. రష్యావాసులకు అందుబాటులో లేవు. ఇన్‌స్టాగ్రామ్ రష్యాలో అత్యంత ప్రాచుర్యం పొందిన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్. వ్యాపారప్రకటనలు, అమ్మకాలకు కీలకంగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని బిలియన్లమంది మెటాసంస్థ యాప్‌ను వినియోగిస్తారు. జాతీయ స్థాయి ఉగ్రవాదులు లేదా అతివాద భావజాలం ఉన్న వ్యక్తులుసంస్థల జాబితాలో రష్యాచేర్చడం వల్ల ఇపుడు రష్యాలో ఈరెండు యాప్‌లు పనిచేయవు. అంతేకాకుండా తాలిబన్, ఇతర రష్య విపక్ష గ్రూపులకు సంబంధించి మద్దతిస్తున్నదన్న భావజాలంతోనే రష్యా నిషేధించిందని చెపుతున్నారు.

## 62.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు 65.62 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగా పెరుగుతున్నాయి. కొత్తకేసుల్లో ఉధృతి నెమ్మదించింది. ప్రపంచదేశాల్లో మంగళవారం నాటికి 62.71 కోట్లమందికి కరోనాసోకి 65.62 లక్షలమంది చనిపోయారు. మరో 38,698 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.98 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదయి 19.26 లక్షల మరణాలు సంభవించాయి. మరో 10,009 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.09 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.68 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 7755 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 11.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.37 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.10 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 14.82 లక్షలమంది చనిపోయారు. మరో 9637 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 18.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.23 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 13.30 లక్షల మరణాలు సంభవించాయి.మరో 10,196 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

12-10Pg6exHMNWJQE:Layout 1 10/12/22 12:43 AM Page 1



# అప్పు చేసి హాస్టళ్ల నిర్వహణ!

# బడ్జెట్ ఉన్నా డైట్ బిల్లులు పెండింగ్

## తెలిసినా పట్టించుకోని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వేల్ఫేర్ ఉన్నతాధికారులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ప్రతి నెల సకాలంలో మంజూరు కావాల్సిన డైట్ బిల్లులు గత కొన్ని నెలలుగా పెండిగ్‌లో వున్నాయి. బడ్జెట్ వచ్చినప్పటికీ కూడా బిల్లులు మంజూరు చేయడంలో ఆయా సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో వార్డెన్లు చేసేదేమి లేక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి హాస్టల్స్‌ను నడుపుతుండటం గమనార్హం. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఎస్సీ వేల్ఫేర్‌లో 85, ఎస్టీ వేల్ఫేర్‌లో 20, బీసీ వేల్ఫేర్‌లో దాదాపు 120 హాస్టల్స్ వున్నాయి. ఇందులో వేలాది మంది పేద విద్యార్థులు వసతి పొంది చదువుకుంటున్నారు. 2022-23 విద్యా సంవత్సరం జూలై 5వ తేదీ ప్రారంభం అయ్యింది. ఎస్సీ వేల్ఫేర్‌లోని హిందూపురం, కదిరి, పుట్టపర్తి ఏఎస్‌డబ్ల్యూవో పాయింట్ల పరిధిలోని హాస్టల్స్‌కు జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. ఆ మూడు డివిజన్లోని హాస్టల్స్‌కు డైట్ బిల్లులకు సంబంధించిన బడ్జెట్ దాదాపు పది రోజుల క్రితమే కార్యాలయాలకు వచ్చినప్పటికీ కూడా సంబంధిత అధికారులు ఆ బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి. అంతే కాకుండా అనంతపురం, కళ్యాణదుర్గం, తాడిపత్రి, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో పరిధిలోని హాస్టల్స్‌కు డైట్ బిల్లులు మంజూరు చేస్తూ బిల్లులు పాస్ చేశారు. కానీ నేటికి ఆయా వార్డెన్ల ఖాతాల్లో నగదు జమ కాకపోవడం గమనార్హం. అంతే కాకుండా కొత్తగా ఏర్పాటైన గుత్తి ఏఎస్‌డబ్ల్యూవో పాయింట్ పరిధిలోని హాస్టల్స్‌కు కూడా బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. ఇక ఎస్టీ వేల్ఫేర్‌లోని 20 హాస్టల్స్‌కు కూడా గత మూడు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. కొన్ని రోజుల క్రితమే బడ్జెట్ వచ్చినప్పటికీ కూడా బిల్లులు మంజూరు చేయడానికి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు వార్డెన్లు ఆరోపణలు చేస్తున్నారు. అంతే కాకుండా 16 మంది ఎస్టీ హాస్టల్ వార్డెన్లకు, అందులో పనిచేస్తున్న 36 మంది వర్కర్లకు మూడు నెలలుగా కనీసం జీతాలు కూడా చెల్లించకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇక బీసీ వేల్ఫేర్‌లోని హాస్టల్స్‌కు సంబంధించి సెప్టెంబర్ నెల డైట్ బిల్లు రెండు వారాలకు పైగా గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లు పలువురు వార్డెన్లు ఆరోపిస్తున్నారు. దీంతో ఆయా వార్డెన్లు హాస్టల్స్ నిర్వహణ కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి నడుపుతున్నారు. ఎస్టీ వేల్ఫేర్‌లో అయితే డైట్ బిల్లులతో పాటు జీతాలు కూడా చెల్లించకపోవడంతో కుటుంబ పోషణతో పాటు, హాస్టల్స్ నిర్వహణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం జీతాలైనా వస్తే దానిని హాస్టల్స్ నిర్వహణకు సర్దుబాటు చేసుకొవచ్చునని, అవి కూడా మూడు నెలలుగా చెల్లించకుండా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు అదిగో...ఇదిగో అంటూ నెలలు తరబడి కాలయాపన చేస్తున్నరని పలువురు వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక వైపు అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చిన వారు తమ అప్పు వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని ఒత్తడి చేస్తుండటంతో వార్డెన్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇప్పటికైనా ఆయా సంక్షేమ శాఖల జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు, జీతాలు వెంటనే చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని, ఇక నుంచైనా ప్రతి నెల సకాలంలో చెల్లించడానికి కూడా చర్యలు తీసుకోవాలని పలువురు వార్డెన్లు కోరుతున్నారు. ఈ విషయంపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఎస్సీ వేల్ఫేర్ అనంతపురం జిల్లా డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డికి ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు. బిల్లులు పెండింగ్ ఉన్న మాట వాస్తవమే : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ వేల్ఫేర్ డిఎస్‌డబ్ల్యూవో శివరంగప్రసాద్ జిల్లాల విభజన తర్వాత శ్రీ సత్యసాయి జిల్లాలోని 36 ఎస్సీ హాస్టల్స్‌కు గత మూడు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. కొన్ని రోజుల క్రితమే బడ్జెట్ వచ్చింది.

టెక్నికల్ సమస్య వలన బిల్లులు చెల్లించడం ఆలస్యం అవుతోంది. బిల్లులు చెల్లించడానికి చర్యలు తీసుకుంటాం. డైట్ బిల్లులు, జీతాలు రాలేదన్న మాట వాస్తవమే : అనంతపురం డిటిడబ్ల్యూవో అన్నాదొరై జిల్లాల విభజన తర్వాత పలు టెక్నికల్ సమస్యల వలన 20 హాస్టల్స్‌కు డైట్ బిల్లులు, 16 మంది వార్డెన్లు, 36 మంది వర్కర్లకు జీతాలు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. టెక్నికల్ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నాం. ఆ సమస్య తీరిన వెంటనే బిల్లులు, జీతాలు చెల్లిస్తాం. మా దృష్టికి రాలేదు : బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బు కొఠారి, శ్రీ సత్యసాయి జిల్లా డిబిసిడబ్ల్యూవో నిర్మల జ్యోతి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని బీసీ హాస్టల్స్‌కు సంబంధించిన సెప్టెంబర్ నెల డైట్ బిల్లు నేటికి మంజూరు కాలేదన్న విషయం మా దృష్టికి రాలేదు. ఈ విషయంపై ఆయా ఏబీసీడబ్ల్యూవోలతో తెలుసుకొని వెంటనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటాం.



హాస్టల్ విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

# ఎక్కడైనా.. ఎంతటి వారైనా ఉపేక్షించొద్దు

## వాగులు, వంకల్లోనూ ఆక్రమణలా?



**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో:** ఆక్రమణలు ఎక్కడ జరిగినా.. ఎవరు చేసినా.. ఎంత పెద్ద వారైనా ఎవరికీ సంబంధించిన వారైనా ఏ పార్టీ వారైనా ఉపేక్షించ వద్దని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అధిక వర్షాల కారణంగా రుద్రంపేట పంచాయితీలో పలు కాలనీలో జలమయమయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే అనంత ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా రుద్రంపేట నుంచి ఆలమూరుకు వెళ్లే రోడ్డులో బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులతో పరిస్థితిని సమీక్షించారు. ఇక్కడ నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో వాహన రాకపోకలను ఆపివేశారు. హిటాచీతో నీటి ప్రవాహం కొనసాగేలా వంకలో పూడికను తీయించారు. రుద్రం పేట పై తట్టు ప్రాంతాల్లోని కక్కలపల్లి, బుక్కచెర్ల, ఆలమూరు, కాటిగాని కాలవ చెరువులు పొంగిపొర్లుతుండడంతో నీరు నగరంలోకి ప్రవేశిస్తోందని ఎమ్మెల్యే అనంత తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రధానంగా వంకలు,

**అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

వాగుల్లో ఆక్రమణల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొన్నేళ్లుగా ప్రభుత్వ భూములను ఆక్రమించేస్తున్నారు. చివరకు వాగులు, వంకలను కూడా వదలడం లేదన్నారు. అందువల్లే ఈ రోజు ఈ దుస్థితి వచ్చిందన్నారు. వారం క్రితం రుద్రం పేటలో వర్షాల వల్ల జనం ఇబ్బంది పడ్డారన్నారు. ఇప్పుడే కలెక్టర్, రెవెన్యూ అధికారులతో మాట్లాడా. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఆక్రమణలను తొలగించి అనంతపురం నగరాన్ని కాపాడండి అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతరం విశ్వశాంతి నగర్‌లో ఎమ్మెల్యే అనంత పర్యటించారు. ఆ ప్రాంతమంతా జలమయం కావడంతోపాటు స్థానికులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్డిఓ మధుసూధన్, తహశీల్దారు శ్రీధర్‌మూర్తితో కలిసి సహాయ చర్యలు చేపట్టారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

పై తట్టు ప్రాంతాల్లోని చెరువులు నుంచి నీటి ఉధృతి మరింత పెరిగే అవకాశ: ఉందని, ప్రజలకు పునరావాసం కల్పించాలని ఆర్డిఓ మధుసూధన్‌కు సూచించారు.

ఎమ్మెల్యే వెంట సర్పంచు పద్మావతి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్‌బాషా, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ విజేత శ్రీకాంత్ జట్టుకు ట్రోఫీ అందజేత



**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో నిర్వహించిన క్రిస్టియన్ పేట ప్రీమియర లీగ్ క్రికెట్ టోర్నమెంట్స్‌లో విజేతగా నిలిచిన శ్రీకాంత్ జట్టుకు మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు ట్రోఫీ అందజేశారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం రాత్రి బహుమతి ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైస్‌చైర్మన్ ప్రభాకరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, స్థానిక ఎంఎల్ఏ-ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతకు అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. క్రీడాకారులు భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి జగ్గయ్యపేటకు ఖ్యాతి తేవాలని ఆకాంక్షించారు.

# రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి

### ముఖ్యమంత్రికి మొమెంటో అందించిన పీఠాధిపతి

### ఘనంగా స్వాగతం పలికిన శ్రీమఠం అధికారులు



ముఖ్యమంత్రికి మొమెంటో అందిస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం, అక్టోబర్ 11, ప్రభాత వార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్పలు మంగళవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. శ్రీమఠంఆనవాయితీ ప్రకారం వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదిచారు. వీరివెంట రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, ఎస్‌కె శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి, డిఎస్‌పి వినోద్‌కుమార్, సిఐ భాస్కర్, ఎస్ వేణుగోపాల్ రాజు ఉన్నారు.

# రహదార్లపై గోవులను వదిలేసే వారికి పది రోజుల డెడ్‌లైన్

### - హెచ్చరించిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



గోశాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** గోవుల సంరక్షణపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటిని పురవీధుల్లోకి వదిలివేస్తూ రోడ్డు ప్రమాదాలకు కూడా కారణం అవుతున్న గోవుల యజమానులకు ఈనెల 20 వరకు గడువు ఇస్తున్నామని, ఎవరి గోవులను వారి తమ ఇండ్లవద్ద ఉంచుకోవాలని లేకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర హెచ్చరించారు. మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం పరిధిలోని బలుసుపాడు సమీపంలోని త్రిపురవరం గోశాలను ఆయన సందర్శించారు. అక్కడి గోవులకు మంచినీటి సదుపాయం లేక ఇబ్బందులు వాటిల్లుతున్న వైనంపై విచారణచేసి ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో వెంటనే సంప్రదించారు. త్వరలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని తద్వారా సమస్య పరిష్కారం కానుందని హామీ ఇచ్చారు. అలాగే జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో కూడా గోవులను వీధుల్లోకి వదిలివేస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈనెల 20వ తేదీ తర్వాత రోడ్లపై తిరిగే గోవులను గోశాలలకు పంపివేస్తామన్నారు. సంబంధిత యజమానులకు జరిమాన విధించటం జరుగుతుందన్నారు. కాగా ఈకార్యక్రమంలో కౌన్సిలర్ వి మనోహార్, వైఎస్ఆర్‌సిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, కాశీ కిషోర్, కాటగాని నరసింహారావు, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి, హుబ్లీ మీదుగా తిరిగే ఇంటర్ సిటికి గ్రీన్ సిగ్నల్

### - ఈ నెల 17 నుండి తిరుపతి నుంచి
### - 18 నుండి హుబ్లీల నుండి ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో నిలిపివేసిన తరుపతి-హుబ్లీ-తిరుపతి ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను తిరిగి నిర్వహించేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. ప్రస్తుతం రేణిగుంట-గుంతకల్లు-రేణిగుంటల మధ్య తిరిగే 07657/58 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను అటువైపు తిరుపతి వరకు, ఇటువైపు హుబ్లీ వరకు పొడిగిస్తూ సంబంధిత అధికారులుత్తర్వులు జారీ చేశారు. తిరుపతి నుంచి హుబ్లీ వెళ్ల నెంబర్ 07657 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17 నుంచి, హుబ్లీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07658 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభం కానున్నాయి. తిరుపతి నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07657 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజు ఉదయం 6:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుంట 6:30/32, కోడూరు 07:04/05, ఓబులవారిపల్లె 7:31/32, పుల్లంపేట 07:44/45, రాజంపేట 07:54/55, నందలూరు 08:09/10, ఒంటిమిట్ట 8:24/25 , కడప 08:58/09:00 కమలాపురం 9:22/23, ఎర్రగుంట్ల 09:39/40, ముద్దనూరు 9:54/55, కొండాపురం 10:15/16, తాడిపత్రి 10:49/50, గుత్తి 12:03/05, గుంతకల్లు మధ్యాహ్నం 01:10/20, బళ్లారి 02:50/55, తోరణగల్లు 03/40/42, హోస్పేట్ సాయంత్రం 04:25/30, కొప్పళ్ 05:18/20, గదగ్ 06:23/25, హుబ్లీకు రాత్రి 9:10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హుబ్లీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07658 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18 నుంచి ప్రతిరజు ఉదయం 6:00 గంటలకు హుబ్లీ నుంచి బయల్దేరి, గదగ్ 07:03/05, కొప్పల్ 08:03/05, హోస్పేట్ 9:00/05, తోరణగల్లు 09:43/45, బళ్లారి 11:35/40, గుంతకల్లు మధ్యాహ్నం 12:55/1:05, గుత్తి 01:43/45, తాడిపత్రి 2:34/35, కొండాపురం 03:17/18, ముద్దనూరు 03:37/38, ఎర్రగుంట్ల 03:53/55, కమలాపురం 04:11/12, కడప సాయంత్రం 05:18/20, ఒంటిమిట్ట 05:44/45, నందలూరు 06:14/15, రాజంపేట 06:27/28, పుల్లంపేట 6:37/38, ఓబులవారిపల్లె 06:44/45, కోడూరు 07:09/10, రేణిగుంట 8:58/09:00, తిరుపతికు రాత్రి 9:50 గంటలకు చేరుకుటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలోమా మండూరు, బాలపల్లె, శెట్టిగుంట, అనంతరాజుపేట, హస్తావరం, మంటపంపల్లె, భాక్రాపేట, కనమలపల్లె, కృష్ణాపురం, గంగయ్యపల్లె, ఎర్రగుడిపాడు, కలమల, మంగపట్నం, రేగడిపల్లె, వంగనూరు, చల్లవారిపల్లె, కోమళి, జక్కలచెరువు, పాతకొత్తచెరువు, నక్కనదొడ్డి, తిమ్మనచెర్ల, బంటనహళ్ళు, బెవినహాళ్ళు, టి.సాకిబండ, వీరాపర్, హాగరి, హద్దినగుండు, బళ్లారి కంటోన్‌మెంట్ దరోజీ, గాదిగనూరు, మునీరాబాద్, హాట్నాహాల్లు, గెనిగేర, భాణాపూర్, బన్నికుప్ప, హూల్కోటి, అణ్ణిగేరి, శిశ్వనహళ్లి రైల్వే స్టేషన్‌లలో నిలుస్తాయి.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో

# ప్రొఫెసర్ పదోన్నతులకు పాలక మండలి ఆమోదం

### సుదీర్ఘకాలం తర్వాత ఎఎన్‌యులో జరిగిన సమావేశం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు11, ప్రభాతవార్త:** ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఆచార్యుల పదోన్నతులకు పాలకమండలి పచ్చజెండా ఊపింది. కొన్ని సంవత్సరాల తర్వాత ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ సమావేశం జరగటం గమనార్హం. పాలకమండలి చైర్మన్, ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, చర్చించి ఆమోదించిన అంశాలను వీసి ప్రభాతవార్తకు వెల్లడించారు. ఇందులో సి.ఎ.ఎస్ పదోన్నతులకు ఆమోదం లభించింది. 13మంది అసోసియేట్ ప్రొఫెసర్‌లు ప్రొఫెసర్‌లుగా పదోన్నతులు పొందారు. అలాగే ముగ్గురు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు అసోసియేట్ ప్రొఫెసర్‌లుగా పదోన్నతి లభించింది. కాగా గతంలో పాత సర్వీస్ ఆధారంగా ప్రొఫెసర్‌లుగా పదోన్నతులు పొందిన వారి పదోన్నతులు సరైనవేనా? కాదా? అనే అంశాలను పాలకమండలి చర్చించినట్లు చెప్పారు. పాత సర్వీస్ అంశంపై ప్రభుత్వం జీ.ఓ ఇవ్వనుందని ఆ జీ.ఓ ప్రకారం తదుపరి నిర్ణయం పాలకమండలి తీసుకుంటుందని వివరించారు. ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ప్రారంభించిన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్- మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్‌కోర్సులకు, ఎం.ఫార్మశీలో ఫార్మకాగ్నసీ కోర్సులకు పాలకమండలి ఆమోదం లభించినట్లు వీసి వివరించారు. అలాగే నూతనంగా అరబిక్ కోర్సును ప్రారంభించే అంశంపై చర్చించామని, కోర్సు వివరాలతో కూడిన డి.పి.ఆర్‌ను ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు. ముగ్గురికి కారుణ్య నియామకాలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారన్నారు. సైన్స్, ఆర్ట్స్ కోర్సుల్లో కాంట్రాక్ట్ పోస్టుల నియామకాలపై చర్చించినట్లు వీసి చెప్పారు. రెక్టార్, రిజిస్ట్రార్‌లకు పూర్తి బాధ్యతలు: ఇప్పటి వరకు ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు నిర్వహించిన రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బి.కరుణలకు పూర్తి బాధ్యతలు అప్పగించేందుకు పాలకమండలి ఆమోదం లభించింది.

వీరు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయా పదవుల్లో పూర్తిస్థాయి బాధ్యతల్లో కొనసాగుతారని వీసి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శ్యామలారావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి, రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, డా॥ సయిద్ మస్తాన్ అలీ, డా॥ పి.వి.కృష్ణ, డా॥ గురవయ్య, డా॥జి.ఎ.షాలినీ, కె.సాంబిరెడ్డి, ఆచార్య రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.







సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్

# డిసెంబర్‌లో సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి

### మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించండి: కలెక్టర్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన పక్కాగృహాల పథకంలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసి డిసెంబర్ మాసంలో సామూహిక గృహా ప్రవేశాలకు సిద్ధం చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఇక్కడి డిబి రెసిడెన్సి సమావేశం హాలులో అధికారులతో సమీక్షించారు. ీ నవ రత్నాలు, పేదలకు పక్కాగృహాలు, గడప గడపకు మన ప్రభుత్వం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఎపి టిడ్కో ఇళ్ళ పురోగతిపై డివిజన్ స్థాయి స మీక్ష జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హౌసింగ్ లే అవుట్లలో మౌళిక సదుపాయాలైన విద్యుత్ డ్రైనేజి, మంచినీటి సదుపా యాలకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని సూచించారు. ఇక ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతా యుతంగా పని చేసి సత్ఫ ఫలితాలను సాధించాలన్నారు. అత సత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గడప గడపకు వెళ్ళినపుడు ప్రజల ఆవేదను పరిగణలోకి తీసుకొని ప్రధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని కలెక్టర్ దిశ దెశ నిర్దేశం చేసారు. పేదల ఇళ్ళ ప్రారంభానికి సిద్ధం చేయాలి: ప్రభుత్వం నిరుపేదలకు గూడు సదుపాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ నేపధ్యంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇక్కడ పేదల ఇళ్ళకు శ్రీకారం చుట్టారన్నారు. శ్రీకాళహస్తి తిరుపతి నియోజకవర్గాల పేద ప్రజలకు ఇక్కడ పక్కాగృహాల అవకాశం కల్పించారని వివరించారు. జిల్లాలో 71,855 ఇళ్ళు చేపట్టారని అయితే ప్రస్తుతం 15,466 ఇళ్ళు వివిధ దశల్లో ఉందని వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి డిసెంబర్‌నాటికి సామూహిక గృహా ప్రవేశాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 5526ఇళ్ళు పూర్తి అయినట్లు హౌసింగ్ అధికారులు చెబుతున్నారని వాటితో పాటురూఫ్ లెవల్‌లో 4177 ఉన్నాయని మరో 5763 పై కప్పుస్థాయిలో ఉన్న ఇళ్ళను పూర్తి చేయటానికి లబ్దిదారులను పనులు చేపట్టిన వారిని చైతన్య వంతుల్ని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్దిదారుల నుంచి పిర్యాదులు రాకూడదు: ప్రభుత్వం చేపట్టిన పక్కాగృహాల కాలనీల్లో ఎక్కడా మౌళిక సదుపాయాలకు సంబంధించి ఫిర్యాదులు రాకూడదని కలెక్టర్ కింది స్థాయి ఉద్యోగులను హెచ్చరించారు. కాలనీల్లో మంచినీటి సదుపాయాలు, లైటింగ్, డ్రైనేజ్‌కు సంబంధించిఎలాంటి ఫిర్యాదులు రాకూడదని పూర్తి అయిన ఇళ్ళకు సత్వరమే మంచినీటి సౌకర్యం కల్పనలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పర్యవేక్షించాలని ఎంపిడిఓలు తహశీల్దార్లు శ్లాబ్‌స్థాయి పై కప్పు స్థాయి ఇంటి లబ్దిదారులతో సమన్వయంతో పైప్‌లు కొని సిద్ధం చేయాలని ఆదేశించారు. అలసత్వంను సహించేది లేదన్నారు. అలాగే విద్యుత్ కనెక్షన్లు కోసం దరఖాస్తులు స్వీకరించి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇల్లు కట్టుకునేందుకు రుణం కావాలని కోరే లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వార ఆర్థిక సహాకారం డి ఆర్ డిఏ, మెప్మా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దలేఅవుట్‌లు ఉన్న చోట కేటగిరి 3 కింద కాంట్రాక్టర్లు గుర్తించి ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.

# దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపుల్లో రూ.3కోట్ల 95 లక్షలు ఆదాయం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకనలను మంగళవారం లెక్కింపు ప్రారంభించారు. ఈ మొదటిరోజు లెక్కింపుల్లో రు.3కోట్ల 95లక్షల 6వేల 500ల నగదుతో పాటు బంగారం 532 గ్రాములు, వెండి 13కెజిల 680 గ్రాములు వున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ధర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు. హుండీల లెక్కింపును ఇఓ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ 12, 13 తేదీల్లో కూడా హుండీ లెక్కింపులు జరుపుతామన్నారు.



- ఈనెల 25న దుర్గమ్మ ఆలయం మూసివేత: ఈనెల 25న పాక్షిక సూర్యగ్రహణం వున్నట్లు ఆలయ వైదికులు నిర్ణయించినందున ఆ మేరకు ఉదయం 11 నుండి 26 ఉదయం వరకు ఆలయం మూసివేస్తున్నట్లు ఇఓ డి భ్రమరాంబ తెలిపారు. అలాగే 26వ తేదీ ఉదయం కవాట ఉద్ఘటన చేసి ఆలయ సంప్రోక్షణ, దేవతా మూర్తులకు స్నపనాభిషేకం నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయంలోకి భక్తులను అనుమతిస్తామన్నారు. ఈ సందర్భంగా ఈనెల 25 తేదీన ఉదయం ఆర్జిత సేవలన్నింటిని ఉదయం 10 గంటల లోగా నిర్వహించి ముగిస్తామన్నారు. అలాగే 26వ తేదీ నిర్వహించే ఆర్జిత సేవలని న్నంటిని నిలిపివేస్తున్నామన్నారు. 26 సాయంత్రం కేవలం శ్రీ అమ్మవారికి నిర్వహించే పంచహారతులను మాత్రమే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

-ఘాట్‌రోడ్డు మూసివేత: ఎడతెగని వర్షాలవల్ల భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఘాట్‌రోడ్డును మూసివేస్తున్నట్లు ఇఓ డి భ్రమరాంబ మంగళవారం తెలిపారు.



వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డిని మంగళవారం ప్రభుత్వ అతిథిగృహంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఆయన తనయ ఈర్లె అనురాధ, తనయుడు వెంకటేష్‌లు కలిశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డికి ఈర్లె అనురాధ, బూడి వెంకటేష్‌లు చేతులమీదుగా వేర్వేరుగా శాలువ కప్పి సత్కరించారు.
(ప్రభాతవార్త-విశాఖపట్నం)






విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

బుధవారం 12, అక్టోబర్ 2022




# బాబు పేకలో జోకర్ పవన్‌కళ్యాణ్

**జనవాణికి వస్తున్న పవన్‌కళ్యాణ్ మూడు రాజధానులపై స్పష్టత ఇవ్వాలి**

**-ఏపీలో 25కాదు 26 జిల్లాలు ఉన్నాయని తెలుసుకోండి - పవన్‌కళ్యాణ్**

**అజ్ఞాతవాసి కాదు అజ్ఞానవాసి : మంత్రి గుడివాడ అమర్నాథ్ విసుర్లు**

అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ విశాఖ గర్జనపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వికేంద్రీకరణకు మద్దతుగా ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈనెల 15వ తేదీన విశాఖ గర్జన నిర్వహిస్తుంటే దాన్ని తప్పుదోవ పట్టించేందుకు పవన్‌కళ్యాణ్ విశాఖ పర్యటనకు వస్తున్నారని అమర్నాథ్ అన్నారు. చంద్రబాబు నాయుడు అజెండాను అమలు చేస్తున్న పవన్‌కళ్యాణ్ బాబు పేకలో జోకర్ లాంటివాడని ఆయనను బాబు ఎక్కడపడితే అక్కడ వాడుకుంటాడని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. క్యాపిటలిస్టుల ఉద్యమానికి మద్దతు తెలుపుతున్న మిగతా 11లో

# విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదనే కుట్రలు

**- దురుద్దేశంతోనే వైఎస్సార్‌సీపీపై విష ప్రచారం - ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కుట్రలు**

**- త్వరలోనే మీడియా రంగంలోకి వస్తా: వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదని కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కుట్రలు సాగుతున్నాయని, టీడీపీతో పాటు ఆ పార్టీ అనుకూల మీడియా ఇష్టానుసారంగా రాతలు రాస్తున్నాయని ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా దసపల్లా భూములు, ఇతర భూముల విషయంపై ఇతర విషయాలపై వైఎస్సార్‌సీపీపై దురుద్దేశంతో టీడీపీ అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. విశాఖ పరిపాలన రాజధాని కాకూడదనే దురుద్దేశంతోనే... ఈ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. అమరావతిలో భూములు ద్వారా లక్షల కోట్లు ఆర్జించాలనే యోచనతోనే ఈ విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దసపల్లా భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేశామని, ప్రభుత్వ నిర్ణయంతో 400 కుటుంబాలకు మేలు జరిగిందని వివరించారు. దసపల్లా భూముల విషయంలో బిల్డర్లు, యజమానులు కలిపి అది ప్రభుత్వ భూమికాదని క్లారిటీ ఇచ్చారని, ప్రయివేటు భూమిని 22ఎ నుంచి తీసేస్తే తప్పు ఏముందన్నారు. అక్కడి భూముల్లో 64 మందికి 54 మంది చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారేననిచెప్పారు. ఇందులోనూ బెనిఫిట్ అయ్యింది చంద్రబాబు సామాజికవర్గం వారేనని వివరించారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కుట్రలు సాగుతున్నాయని, విశాఖకు పరిపాలనా రాజధాని రాకూడదని టీడీపీ, కొన్ని పత్రికలు కుట్రలు చేస్తున్నాయని తెలిపారు. వికేంద్రీకరణపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని, కొన్ని పత్రికలు టీడీపీ కరపత్రం కంటే దిగజారిపోయాయని అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రకు రాజధాని రాకూడదని కొన్ని పత్రికలు విషపు రాతలు రాస్తున్నాయని, ఆయా యాజమానులకు నైతిక విలువలు లేవన్నారు. తనకు విశాఖలోని సీతమ్మధారలో ఒకే ఒక్కప్లాట్ వుందని, అది తప్పా విశాఖలో ఎటువంటి ఆస్తులు లేవని స్పష్టం చేశారు. భూముల కొనుగోళ్ళు, అమ్మకాల్లో తన పాత్ర ఎక్కడ లేదని, తన కుమార్తె కుటుంబం 40 ఏళ్ళ నుంచి వ్యాపారంలో వుందన్నారు. ఫార్మా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్ అనేక రంగాల్లో వున్నారన్నారు. అమరావతిలో జరిగింది ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని, బ్రాహ్మిణి సంపాదిస్తే బాలకృష్ణది అవుతుందా లేక బ్రాహ్మిణిది అవుతుందా అని ప్రశ్నించారు. తన అల్లుడికి ప్రపంచవ్యాప్తంగా 100 బ్రాంచ్‌లు ఉన్నాయని, దేశంలోని టాప్ 5 కంపెనీలో ఒకటని ఆయన వివరించారు. దసపల్లా భూములపై నిర్ణయం చంద్రబాబు తీసుకోవాలని, అతను మిగతా 11లో

## జేసి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెలలో నిర్వహించనున్న

# విశాఖ గర్జన విజయవంతం చేయాలి

**మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు**





వార్త 11లో

# జాతీయ ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు

**ప్రభుత్వ మెను ప్రకారం విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేయాలి**

**రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయప్రతాప్‌రెడ్డి**

ప్రభాతవార్త, విశాఖపట్నం



మధ్యాహ్న భోజన పథకం కింద పిల్లలకు అందించే ఆహారంలో పౌష్టిక విలువలు కలిగిన ఆహారం అందించాలని రాష్ట్ర ఆహార కమిషనర్ చైర్మన్ సిహెచ్. విజయ ప్రతాప్‌రెడ్డి అన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు, పర్యవేక్షణ మిగతా 11లో

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టిఐ యాక్ట్ బోర్డులు ప్రదర్శించాలి

**ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించాలి**

**సమాచార హక్కు చట్టం -2005 వారోత్సవాల్లో కలెక్టర్**

ప్రభాతవార్త, విశాఖపట్నం



సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిశీలన, నిర్దిష్ట గడువులోగా పరిష్కారానికి ప్రతి అధికారి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005 వారోత్సవాలు సందర్భంగా సమాచార హక్కు చట్టం అమలు తీరుపై కలెక్టర్ అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పక్కాగా అమలు చేయాలని దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని ఆర్టీఐ నిబంధనల మేరకు నిర్ధిష్ట గడువులోగా అందించాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు, ప్రభుత్వ కార్యకలాపాల సమాచారాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టం ఏర్పడిందన్నారు. ప్రజాధనంతో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలను తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని, ఈ విషయాలపై అడిగే సమాచారాన్ని జాప్యం లేకుండా అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్షన్4(1బి)లో పొందుపరిచిన 17 అంశాలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా కార్యాలయాల ముందు పౌర సమాచార అధికారి పేరు, అప్పిలేట్ అధికారి పేరు, ఫోన్ నెంబర్లు, అందిస్తున్న సేవలకు సంబంధించిన పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుపుతూ సమాచార హక్కు చట్టం బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ప్రతినెలా మూడో శుక్రవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై ప్రభుత్వ కార్యాలయాల్లో సమీక్షా సమావేశం నిర్వహించి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టిఐ దరఖాస్తుదారులు కూడా సమాజ హితం కోసం సమాచార చట్టం వినియోగించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఆర్టీఐ చట్టాన్ని సరైన మార్గంలో వినియోగించుకుంటే సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో సమాచార హక్కు చట్టం అమలుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆర్టిఐ దరఖాస్తుదారులు, పౌర సమాచార అధికారులు తెలిపిన సందేహాలను డిఆర్వో నివృత్తి చేశారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు తీరును వివరించారు. ఈ వర్క్ షాప్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పెందుర్తి మండలం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ మండలాల ఎమ్మార్వోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఒ ఈశ్వరరావు, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెజిహెచ్‌లో ఇంటెన్సివ్ రెస్పిరేటరీ కేర్ యూనిట్‌ను సందర్శించిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి





విశాఖపట్నం, అక్టోబర్ 11, (ప్రభాతవార్త)

కెజిహెచ్‌లో సిఎస్‌ఆర్ బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటెన్సివ్ రెస్పిరేటరీ కేర్ యూనిట్‌ను రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. తమకు అందుతున్న సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ మైథిలీ, ఇతర వైద్యాధికారులు అక్కడ అందిస్తున్న సేవలను ఎంపీకి వివరించారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఎంఎల్సీ వంశీకృష్ణ యాదవ్, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి నియోజకవర్గం జేపీసీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మగౌరవం మన విశాఖ రాజధాని



భీమునిపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ గర్జనకు మంగళవారం ఆనందపురం మండలపరిషత్ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం జేపీసీ, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో విశాఖ గర్జన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలుగా ఉత్తరాంధ్ర ఆత్మ గౌరవంను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి ప్రతీ ఒక్కరు కూడా పార్టీలకు అతీతంగా విద్యావేత్తలు వర్_క సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, అన్ని విభాగాలు వారు విశాఖ గర్జన లో పాల్గొని విజయవంతం చేసి ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని యావత్తు దేశానికే తెలియజేయాలని ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతం అలాంటి ఉత్తరాంధ్రకు ఖచ్చితంగా అభివృద్ధి అనేది అవసరం ఉత్తరాంధ్రలో ఉన్న వారికి రాజధాని అవసరం ఖచ్చితంగా అవసరమైన ఉన్నదనే విషయం గ్రహించాలని అందుకుగానూ ఈనెల 15వ తేదీ శనివారం నాడు జరగబోయే విశాఖ గర్జనకు వాడవాడల నుండి ప్రతీ ఒక్కరూ వచ్చి మన విశాఖ వాసుల గళం వినిపించాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి నియోజకవర్గం పరిశీలికులు బాలరాజు మాట్లాడుతూ వికేంద్రీకరణ వలనే పరిపాలనా సౌలభ్యం జరుగుతుందని మన భావి తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర విభజన వలన జరిగిన పరిస్థితులు మరల భవిష్యత్తు తరాలకు పునరావృత్తం కాకుండా ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనము అందరూ తోడు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ జేపీసీ సమావేశంలో నియోజకవర్గంలో వార్డు కార్పొరేటర్‌లు వార్డు ఇంచార్జ్ లు, వార్డు ప్రెసిడెంట్‌లు, మూడు మండలాల యంపిపిలు జెడ్పిటిసిలు, వైస్ యంపిపి సర్పంచ్‌లు, యంపిటిసిలు ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ స్వచ్ఛంద సేవాసంస్థల వారు, ఉద్యోగులు, వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు, విద్యా సంస్థలు అధినేతలు, మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# అన్యాయాన్ని అడ్డుకుందాం ఉత్తరాంధ్ర అభివృద్ధిని స్వాగతిద్దాం

**-కలిసిరండి.. కదిలి రండి.. మూడు రాజధానులకు మద్దతు ఇవ్వండి**

**-పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**





అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

అన్యాయాన్ని అడ్డుకుందాం...ఉత్తరాంధ్ర అభివృద్ధిని స్వాటతిద్దాం కలిసి రండి కదిలిరండి..అని మూడు రాజుధానులకు మద్దతు ఇవ్వండి అని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ పిలుపు నిచ్చారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం పశ్చిమ నియోజకవర్గంలో మన విశాఖ మన రాజధాని కార్యక్రమంలో భాగంగా విశాఖ గర్జన కార్యక్రమ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పారిశ్రామిక వాణిజ్య మరియు ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అక్టోబర్ 15న నిర్వహించబోవు విశాఖ గర్జనను జయప్రదం చేయటానికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధాని కాకుడా ఏ శక్తులు ఏ వ్యక్తులు అడ్డుకోలేరని, వారందరినీ మనందరం సంఘటితమై వారి కుట్రలను భగ్నం చేద్దామని దానికి నిదర్శనంగా మన సత్తాను విశాఖ గర్జనలో చూపిద్దామని తెలిపారు. ఈ నేపధ్యంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతిపక్ష తెలుగుదేశం చంద్రబాబు వారి బృందం తలకిందులుగా తపస్సు చేసిన వికేంద్రీకరణ అడ్డుకోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ రెహమాన్, విశాఖపట్నం నియోజకవర్గం పరిధిలో గల వార్డు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల సభ్యులు, ఉత్తరాంధ్ర నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నిధులు ఇవ్వాలంటూ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన



చోడవరం, అక్టోబరు 11, ప్రభాతవార్త

చోడవరం మండలం రాయపురాజుపేట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబరు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నిరసన తెలియజేశారు. పంచాయతీకి రావలసిన 15వ ఫైనాన్స్ నిధులు వెంటనే ఖాతాల్లో జమచేయాలని అలాగే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఈ నిధులు లేకపోవడం వల్ల గ్రామంలో వీధిలైట్లు, పారిశుద్ధ్య పనులు కాలువల అలాగే చిన్న చిన్న పనులు మంచినీటి కొళాయి రిపేర్లు చేయలేని పరిస్థితి వుందన్నారు. కావున కలెక్టర్, సీఎం తోపాటు చోడవరం ఎమ్మెల్యేకు విన్నవించుకుంటూ ఈ నిరసన కార్యక్రమం తలపెట్టామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేడ రామనాయుడు, ఉపసర్పంచ్ దాడి భూలేకనాయుడు, అలాగే వార్డు మెంబరు పసుపులేటి రామ్మూర్తి అప్పారావు ప్రవీణు తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణకు మద్దతు ఇవ్వండి : ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం, అక్టోబరు 11, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారి వికేంద్రీకరణపై తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. చోడవరం నియోజకవర్గంలో నాలుగు మండలాల యువతీ, యువకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖను పాలనా రాజధానిగా చేయాలన్న ముఖ్యమంత్రి జగన్ నిర్ణయానికి మన అందరి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ని కష్ట, నష్టాలు వచ్చిన విశాఖను పరిపాలన రాజధానిగా చేసుకునేందుకు ఏకోన్ముఖంగా ఉద్యమాన్ని నడిపించాలని ఆయన కోరారు. అభివృద్ధి అంతా ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సహకరించాలని రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. అమరావతి ప్రాంత ప్రజల ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ఉద్దేశ్యం ఉత్తరాంధ్ర వాసులకు లేదని ఆయన స్పష్టం చేశారు. జెండాలు, అజెండాలు, పక్కనపెట్టి 26జిల్లాల అభివృద్ధికి రాష్ట్ర ప్రజలు అందరూ ఒక్కటి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అజెండాలు పక్కనబెట్టి 26జిల్లాల అభివృద్ధికి రాష్ట్ర ప్రజలు అందరూ ఒక్కటి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మూడు ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న నిర్ణయానికి మెజార్టీ ప్రజలు మద్దతు తెలియజేస్తూ విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలన్న ఆకాంక్షలకు అనుగుణంగా త్వరలో నిర్వహించబోయే బైక్ ర్యాలీలో అందరూ పాల్గొనాలని కోరారు. ముఖ్యమంత్రి యువకులు, విద్యార్థులు ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## సీపీఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి



చోడవరం, అక్టోబరు 11, ప్రభాతవార్త

సీపీఐ జాతీయ 24వ మహాసభలు విజయవాడలో ఈ నెల 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో పోస్టర్‌ను విడుదల చేశారు. బడుగు బలహీన వర్గాల మరియు కార్మికుల గురించి నిరంతరం పోరాటం చేసే పార్టీ ఏదైనా వుందంటే అది సీపీఐ మాత్రమేనని జిల్లా కార్య వర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. విజయవాడలో జరగబోయే జాతీయ మహాసభలకు సీపీఐ కార్యకర్తలు సానుభూతి పనులు ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని కోరారు. చోడవరం నుంచి సుమారు 100మంది పైన మహాసభలకు వెళ్లడానికి సిద్ధంగా వున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు నేమాల హరి, మహిళ సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమహాలక్ష్మీ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మరిడియా, కార్యకర్తలు దేవి, సన్యాసమ్మ, లక్ష్మీ, సీనియర్ నాయకులు నామాల నర్సింగరావు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపికైన చోడవరం విద్యార్థులు

చోడవరం, అక్టోబరు 11, ప్రభాతవార్త



జాతీయ స్థాయి యోగ పోటీలకు చోడవరం ఎంపికయ్యారు. ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7,8,9తేదీలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యనభ్యసిస్తున్న పొట్నూరు పవన్‌కుమార్ 14 నుంచి 18సంవత్సరాల జూనియర్‌బాయ్స్ విభాగంలో బ్రౌంజ్ మెడల్ సాధించి నవంబర్‌లో బెంగుళూరులో జరగబోయే జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్టు సతీష్ తెలిపారు. ఈ విజేతను యోగ కేంద్రం గౌరవ అధ్యక్షుడు పప్పల రమణమూర్తి, యోగ కేంద్రం ఛైర్మన్ పసుమర్తి అశోక్ డాక్టర్ బంగారు కృష్ణ, యోగ గురువులు బోగవిల్లి గణేష్, కొట్టాపు హరికిరణ్, ఉషోదయ విద్యాసంస్థల ఛైర్మన్ జెర్రిపోతుల రమణాజీ యోగ కేంద్ర సభ్యులు అభినందించారు.

## నేడు పరవాడ మండల వైసిపి సమావేశం

పరవాడ, అక్టోబర్11, ప్రభాతవార్త

మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో నేడు ( బుధవారం) ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు బొద్దను చిన్నారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు తమ అధిష్టానం ఆదేశాలు మేరకు ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా ఓట్ల చేర్పులు గురించి చర్చించనున్నామని అలాగే పరిపాలనా వికేంద్రీకరణ మూడు రాజధానులకు మద్దతుగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ వారి సూచనలు మేరకు కార్యక్రమాల నిర్వాహణ వంటివాటిపై చర్చించనున్నామని తెలిపారు. ఈసమావేశంఎ ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పని సరిగా హాజరు కావాలని కోరుతున్నానని అన్నారు.

## ఎన్టీపిసి నిర్వాసితులకు డ్రైక్లినింగ్ షాపు


### అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం : ఎన్టీపిసి పిఆర్ఓ మల్లయ్య

పరవాడ,అక్టోబర్11, ప్రభాతవార్త

సింహాద్రి ఎన్టీపిసి ఉద్యోగల సముదాయంలో గల షాపుల్లో ఒక షాపును డ్రై క్లినింగ్ కొరకు కేటాయిస్తున్నామని ఎన్టీపిసి పిఆర్ఓ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీపిసి భూ నిర్వాసితులకు మాత్రమే ఈ కేటయింపు ఉండనుందని అన్నారు. అర్హులైన వారు తమకు ధరఖాస్తు చేయాలని ధరఖాస్తులు గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల్లోను, తమ హెచ్ఆర్ కార్యాలయం లోను అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన వారు ఈనెల15 లోపుగా ధరఖాస్తు చేయాలని సూచించారు. తమకు వచ్చిన ధరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి కేటాయింపు ఉంటుందని ఈ అవకాసంను భూ నిర్వాసితులు ఉపయోగించుకోవాలని కోరుతున్నామని అన్నారు.

## హెచ్ఐవి ప్రస్తుత స్థితిగతులు తెలుసుకోండి

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



హెచ్ఐవి ప్రస్తుత స్థితిగతులు తెలుసుకోండంటూ గ్రామస్థాయిలో నిర్వహించిన ప్రత్యేకసమావేశం ద్వారా అవగాహన కలుగచేసారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ఎయిడ్స్ నియంత్రణాసంస్థ అలాగే జిల్లా ఎయిడ్స్ నియంత్రణాసంస్థ చైల్డ్‌ఫర్ ఇండియా లింక్‌వర్కర్‌స్కీమ్ ద్వారా పాయకరావుపేట మండలం శ్రీరామపురం గ్రామంలో హెచ్ఐవి ప్రస్తుత స్థితిగతులు తెలుసుకోండంటూ అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింక్‌వర్కర్ జిసిహెచ్ నరసింగరావు, సెక్రటరీ వైవి సత్యనారాయణ, సర్పంచ్ గారాకృష్ణప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి డికుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఒకవైపు పెళ్లున ఎండ, మరోవైపు జోరువాన..

### మండల కేంద్రంలో చోటుచేసుకున్న 'అరుదైన' వాతావరణం

కొయ్యూరు, అక్టోబర్11, ప్రభాతవార్త



ఒకవైపు జోరుగా కుండపోత వర్షం కురుస్తుండగా, అదే సమయంలో మరోవైపు పెళ్లున ఎండకాయడంతో అరుదైన ఈ వాతావరణాన్ని చూపరులు ఆసక్తిగా తిలకించారు. మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం సుమారు నాలుగుగంటల సమయంలో ఈ వింతచోటుచేసుకుంది. ఇదిలా ఉండగా గతకొన్నిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విసిగిపోయిన ప్రజలు, ఎట్టకేలకు మంగళవారం ఉదయమంతా ఎండకాయడంతో కొంత ఊపిరిపీల్చుకున్నారు. ఈలోగా సాయంత్రసమయంలో ఆకస్మికంగా పిడుగులతో కూడిన భారీకుండపోత వర్షం కురియడంతో మరలా విచారంవ్యక్తంచేస్తున్నంతలోనే మరోవైపు పెళ్లున ఎండకాస్తుండటంతో ఆశ్చర్యచకితులయ్యారు. ఇదిలా ఉండగా మంగళవారం కురిసినవర్షం కొండవాగులు పొంగిప్రవహించాయి. పలువంతెనలపై నుండి వర్షపునీరు ప్రవహించడంతో రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది.

## మురుగునీటిలో మగ్గుతున్న కాలనీవాసులు

### మూడు నెలలుగా కాలనీవాసుల కుస్తీలు -పట్టించుకోని అధికారులు

పాయకరావుపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీలక్ష్మీథియేటర్ వెనుక కాలనీప్రజలు మురుగునీటిలో మగ్గిపోతున్నారు. తమ సమస్యలు పంచాయతీ అధికారి దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్ళినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు ఈ సమస్యను టిడిపి మాజీఎమ్మెల్యే అనీతా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత దృష్టికి తీసుకువెళ్ళారు. అనిత స్వయంగా నెలరోజుల క్రితం ఈకాలనీకి వచ్చి కాలనీవాసులతో మాట్లాడి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పంచాయితీ ఇవోతో మాట్లాడి 15రోజుల్లోపు కోలనిలో మురుగునీరు లేకుండా సమస్య పరిష్కరిస్తానని ఇవో చంద్రశేఖర్ అనితకు హామీ ఇచ్చారు. హామీఇచ్చి నెలరోజులు గడుస్తున్నా అధికారులనుంచి ఇప్పటివరకూ ఎటువంటి స్పందనలేదు. సమస్య పరిష్కారం చేయలేకపోతే కోలనివాసులతో కలిసి పోరాటం చేస్తానని పంచాయతీ ఇవోకు మాజీఎమ్మెల్యే అనిత హెచ్చరికలు జారీచేసారు. అయితే సమస్య పరిష్కరిస్తున్నాన్న ఆ అధికారి పట్టించుకోలేదు. అధికారికి వార్నింగ్ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే కూడా సమస్య పరిష్కారంపై కోలనీవాసులకు వెన్నుదన్నుగా కూడా నిలవడలేదు. నేరేళ్ళకాలువ పూడుకుపోవడంతో ఆ మురుగు నీరంతా ఈకాలనీపై వచ్చి పడుతుంది. దీంతో ఐదేళ్ల కురిసిన భారీవర్షాలకు వర్షపు నీరుకూడ ఆ తోట్ల ఏకంగా నడుములోతు నీరు ఈకాలనీలో తట్టుగా ఉండిపోయింది. మురుగునీరు ఎక్కువగా నిల్వ ఉండటం వల్ల నీరంతా నాచుపట్టి విపరీతంగా దుర్వాసన వెదజల్లు తోంది. ఈకాలనీ ప్రక్కనే ఒకప్రవేటుస్కూలు కూడా ఉంది. దుర్వాసన ఆసుపత్రి పిల్లలు కూడా సోకి పిల్లలు నానాఅవస్థలు పడుతున్నారు. ఈమురుగునీటిలో కాపురం చేయడం వలన కానివాసులు అనారోగ్యానికి గురై నిత్యం ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. కాగా నేరేళ్ళ కాలువ పూడికతీతపై పంచాయితీ అధికారులు సుమారు నెలరోజులకు పైగా ఇంజనీరింగ్ అధికారులకు ఎస్టిమేషన్ వేయమని పంపించింది. అయితే ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం వలన ఎస్టిమేషన్లు సంఘటించిన వివరాలు పంచాయితీ తెలియచేయలేదు. దీని వల్ల పనులు ఆలస్యం అవుతున్నట్లు తెలిసింది. కాగా ఇది ఇలా ఉండగా ఈనేరేళ్ళకాలువ త్రవ్వకాల విషయంలో అధికారపార్టీకి చెందిన నాయకుల జోక్యం ఉన్నట్లు తెలిసింది. ప్రతిపక్షపార్టీకి చెందిన మాజీఎమ్మెల్యే అనిత సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం ఏమిటని అధికారపార్టీ నేతల్లో అసహనం నెలకొన్నట్లు తెలిసింది. డబ్బులు మనం ఖర్చుపెట్టి పని మనంచేస్తే పేరు ప్రతిపక్షపార్టీకి వస్తుందని రాజకీయ నాయకుల ఆలోచనగా తెలిసింది. ఆ పనిపూర్తిచేస్తే మాజీఎమ్మెల్యేకి పేరు వస్తుందని అనిచెప్పి అధికారపార్టీ వారు ఈపని జరుగకుండా కొన్నిరోజులు జాప్యం చేసి తదుపరి పని మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నట్లు భోగట్టా. సమస్యలు పరిష్కరించడంలో రాజకీయాలు ప్రక్కనపెట్టి రాజకీయనాయకులు సమస్య పరిష్కారానికి ముందుకువస్తే బాగుంటుంది. మీరాజకీయాలకు జనాలను బలిపశువులను చేయకండని బాధితులు అంటున్నారు.

## పిడుగుపాటుకు గురైన తండ్రీ, ఇద్దరు కుమార్తెలు

### రాజేంద్రపాలెం పిహెచ్‌సిలో చికిత్స-స్పాట్‌లో కుక్క మృతి

కొయ్యూరు, అక్టోబర్11, ప్రభాతవార్త



మంగళవారం సాయంత్రం మండలకేంద్రంతోపాటు పరిసరగ్రామాల్లో కురిసినభారీవర్షంతోపాటు పడిన పిడుగుపాటుకు గురై కొయ్యూరు పంచాయితీ చింతవానిపాలెం గ్రామానికిచెందిన తండ్రీ,ఇద్దరు కుమార్తెలు స్వల్పగాయాలపాలవగా వారి పెంపుడుకుక్క స్పాట్‌లో మృతి చెందిన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి గ్రామానికిచెందిన జర్తా చిన్నారావు, కుమార్తెలు దుర్గ, వర్షిణి గ్రామానికి దగ్గరలోని తమ చేను మకాల్లో ఉన్నసమయంలో కురిసినవర్షంతోపాటు పడ్డ పిడుగుపాటుకు తండ్రిచిన్నారావు, పెద్దకుమార్తె దుర్గ స్వల్పంగా గాయపడగా, చిన్నకుమార్తె వర్షిణి(7) కొంతసేపు అపస్మారక స్థితిలోనికి వెళ్లిపోయింది. కాగా వారివద్దనే ఉన్న వారి పెంపుడుకుక్క మాత్రం అక్కడికక్కడే మృతిచెందింది. కాగా గాయపడిన బాధితులను బంధువులు, వైసిపినేతలు లాలంశేఖర్, సురబోయినసత్యారావు రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తరలించి ప్రథమచికిత్స చేయించారు. కాగా చిన్నకుమార్తె వర్షిణికి ఇసిజి పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వైద్యాధికారి సంపత్‌బాబు, సిబ్బంది అభిప్రాయపడ్డారు.

## గిరిజనాభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### ఎస్టీ, ఎస్సీ సంక్షేమ కమిటీ సమావేశంలో ఎంపి గొడ్డేటి మాధవి



కొయ్యూరు, అక్టోబర్11, ప్రభాతవార్త

ఆదివాసీప్రాంతాల్లో గిరిజనుల అభివృద్ధికొరకు కార్పోరేషన్ నుండి ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అరకుపార్లమెంటు సభ్యులు గొడ్డేటిమాధవి అభిప్రాయపడ్డారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ షెడ్యూలుకులాల,తెగల ఫైనాన్స్ ఒఅడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌సమావేశంలో పాల్గొన్న ఆమె కార్పోరేషన్ డైరెక్టర్లను ఈ విధంగా కోరారు. అలాగే గిరిజనులకు ఉపాధికల్పన, రిజర్వేషన్ల అంశాలపై కమిటీని ఆమె ఆరాతీసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ కమిటిసభ్యులు, షెడ్యూలుకులాల ఫైనాన్స్ అండ్ కార్పోరేషన్ డైరెక్టర్లు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నట్టు ఎంపి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## పేటలో గుడివాడ జయంతి వేడుకలు

పాయకరావుపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పాయకరావుపేట వైఎస్సార్ పార్టీకార్యాలయం వద్ద మంగళవారం దివంగత మాజీమంత్రి గుడివాడ గుర్నాధరావు 67వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో గుర్నాధరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గుడివాడ జిల్లాకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజాసేవలో ముందుండేవారని దగ్గుపల్లి సాయిబాబా తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కోడాకోటీశ్వరరావు, పన్నీరుబాబ్జి అలాగే జొన్నకూటి సూరిబాబు, అచ్చీలు, దొంగబాబు, నాగు, సన్యాశిరావు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేతో భూ వివాదాలకు పరిష్కారం: జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



పాడేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

జగనన్న భూ రక్ష భూ హక్కుల పథకం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే తో భూ వివాదాలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. అల్లూరి జిల్లా కల్కక్టరేట్ సమావేశ మందిరంలో తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సచివాలయం సర్వేయర్లుతో భూ రీ సర్వే పై మంగళవారం సమావేశం నిర్వహించారు. సమగ్రమైన రీ సర్వేపై స్పష్టమైన ఆదేశాలను అధికారులకు జారీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ భూములు సర్వే చేయవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందన్నారు. సమగ్ర సర్వేలో చేపట్టవలసిన కీలక వివరాలను ఆయన వివరించారు. అందరూ సమన్వయంతో పనిచేసి వివాదాలకు తావులేకుండా పకడ్బంధీగా రీ సర్వే చేయాలన్నారు. రీ సర్వే పూర్తి చేసిన అనంతరం జగనన్న భూ రక్ష భూ హక్కుల పథకం కింద శాశ్వత పట్టాలను పంపిణీచేస్తామని కలెక్టర్ స్పష్టం చేసారు. హక్కుదారులందరికీ పూర్తి స్థాయిలో హక్కులు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. భూముల విస్తీర్ణంలో తేడా లేకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రీ సర్వే చేసి గ్రామ హద్దులను, రైతుల భూములకు హద్దులు నిర్ణయించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. త్వరిత గతిన రీ సర్వే చేయడానికి సమగ్రమైన కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సర్వే బృందాలు, రెవెన్యూ అధికారులు ముందుగా గ్రామ సభలు నిర్వహించాలన్నారు. గ్రామస్తులు, రైతులు సహకారంతో రీ సర్వే చేపట్టాలన్నారు. తహశీల్దార్లు, మండల సర్వేయర్లు రీ సర్వేపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రైతులకు శాశ్వత పట్టా ఉంటే ప్రభుత్వ పథకాలు పొందటానికి అవకాశం ఉంటుందన్నారు. సర్వేలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రతీ గ్రామంలో శత శాతం సర్వే పూర్తి చేయాలన్నారు. సివిల్ వివాదాలు ఉంటే భూముల మ్యూటేషన్ చేయకూడదన్నారు. జాయింట్ కలెకలెక్టర్ జె. శివశ్రీనివాసు మాట్లాడుతూ 2969 గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. సర్వే బృందాలు సమయ పాలన పాటించాలన్నారు. గ్రామాలకు ముందుగా సమాచారం అందించాలన్నారు. నైతు ప్రయోజనాలే లక్ష్యంగా రీ సర్వే జరగాలన్నారు. ఈ సమావేశంలో పాడేరు సబ్‌కలెక్టర్ వి. అబిషేక్‌డిఆర్ఓ బలివాడదయానిధి, డిఎఫ్ఒ వినోద్‌కుమార్, ఎడిసర్వే వై. మోహనరావు, సర్వే ఏజెన్సీ సభ్యులు, 11 మండలాల తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18వ తేదీన విజయవాడలో మెగా జాబ్‌మేళా

### పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్స్‌పాల్ డా.వనుము చిట్టిబ్బాయి

పాడేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కమీషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యూకేషన్ వారి ఆదేశాలు మేరకు ఈ నెల 18వ తేదీన ఎస్ఆర్ఆర్ అండ్‌సివిఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల అటానమస్ విజయవాడలో మేగా జాబ్‌మేళా జరగనుందని పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. లాజిస్టిక్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ అండ్ లాజిస్టిక్ కౌన్సిల్ ఎల్ఎస్‌సివారి ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు ఈ మేగా జాబ్‌మేళాలో అవకాశం కల్పించనున్నారని ప్రిన్స్‌పాల్ తెలిపారు. 2021-22 సంవత్సరంలో డిగ్రీ పూర్తియిన బిఎ, బికాం, బిఎస్సీ విద్యార్థులు ఒరిజినల్ మూడు సెట్లు జిరాక్సు కాపీలు, ఆధార్‌కార్డు, పాస్ ఫోటో సైజు పోటోలతో హాజరుకావాలని ప్రిన్స్‌పాల్ సూచించారు. ఈ జాబ్‌మేళాలో దాదాపుగా 10 కంపెనీలు పాల్గొననున్నాయన్నారు. సూపర్‌వైజర్స్, ఇన్వెంటరీ క్లబ్స్ అండ్, టెక్నికల్‌రోల్స్, సక్సెస్ ట్రాన్స్‌పోర్ట్స్ కో ఆర్డినేటర్స్ మొదలైన పోస్టులను ఈ కంపెనీలలో ఆఫర్ చేస్తున్నారని ప్రిన్స్‌పాల్ డా. చిట్టిబ్బాయి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక మొదలైన ప్రాంతాల్లో పని చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఉద్యోగాల కోసం ముందస్తుగా కిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల వారిని సంప్రదించాల్సిందిగా ప్రిన్స్‌పాల్ డా. చిట్టిబ్బాయి సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు నిరుద్యోగ, యువతీ యువకులు, సద్వినియోగం చేసుకోవాలని జెకెసి కో ఆర్డినేటర్ సిపి కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు.

## ఆదివాసీ మాతృభాషా వాలంటీర్లను రెన్యూవల్ చేయాలి

### ఐటిడిఎ వద్ద 72 గంటలు నిరాహారదీక్షలు ప్రారంభం

పాడేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ఆదివాసీ మాతృభాషా వాలంటీర్లను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట 72 గంటల నిరాహారదీక్షను భాషా వాలంటీర్లు మంగళవారం చేపట్టారు. 72 గంటల నిరాహారదీక్షలను గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె. నరసయ్య దీక్షలు చేపడుతున్న వాలంటీర్లకు పూలదండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కె. నరసయ్య మాట్లాడుతూ ప్రాచీన గిరిజన తెగల అభివృద్ధి కోసం మాతృభాషా విద్యాభివృద్ధి పథకంప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. 721 మంది విద్యావాలంటీర్లు సుమారు 23,456 మంది గిరిజన విద్యార్థులకు 1,2వ తరగతిలో ఆదివాసీ మాతృభాషా కొండ, కువ్వి, ఒరియా బోధిస్తున్నారన్నారు. గతంలో నుండి నేటి వరకూ మాతృభాషా విద్యా బోధన ప్రరంభించలేదన్నారు. 2022-2023 సంవత్సరంలో గిరిజన విద్యార్థులు అభివృద్ధికి కేటాయించిన బడ్జెట్‌ను భాషా వాలంటీర్లకు కేటాయించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కె. నరసయ్య డిమాండ్ చేసారు. 72 గంటలు నిరాహారదీక్షలో ఆదివాసీ మాతృభాషా విద్యావాలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. శ్రీను, జిల్లా కార్యదర్శి కె. సర్బనాయుడు. జిల్లా అధ్యక్షులు పి. కుమారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. చిట్టిబాబు, కె. గణేష్, కె, కొండయ్య, కె. వీరయ్య, కె, రమణబాబు, ఎస్. సత్తిబాబు, ఈ. బంగారయ్య, ఎస్. చిన్నమ్మి, మద్దతుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభుదాస్ అధిక సంఖ్యలో మాతృభాషా వాలంటీర్లు పాల్గొన్నారు.

## సిఆర్‌టిల వేతనాలు 10 నెలలకే కుదింపు నిర్ణయం

### ప్రభుత్వం పునరాలోచించాలి - లేదంటే సమ్మెకు దిగుతాం: సిఆర్‌టిల సంఘం ప్రభుత్వానికి హెచ్చరిక

పాడేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వందల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సిఆర్‌టిలుగా 1798 మంది పనిచేస్తున్నారని గత మూడు సంవత్సరాల నుండి 12 నెలలు జీతాం ఇస్తూ ఈ విద్యా సంవత్సరంలో 10 నెలలకే జీతాలు కుదిస్తూ ఆర్థిక శాఖ ఇచ్చిన మెమోతో సిఆర్‌టిలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు గురికావలసి ఉంటుందని సిఆర్‌టిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. భీమలింగం, రాష్ట్ర కార్యదర్శి పి. కృష్ణారావు, జిల్లా అధ్యక్షులు కె. భానుమూర్తి, డి. కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న వేతనాల నెలలు కుదింపుతో సిఆర్‌టిల కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని కావునా ఆశ్రమాల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలకు 12 నెలలు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం పునరాలోచించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలు అందరూ గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె చేయడానికి వెనుకాడబోమని సిఆర్‌టిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. భీమలింగం, రాష్ట్ర కార్యదర్శి పి. కృష్ణారావు, జిల్లా అధ్యక్షులు కె. భానుమూర్తి, డి. కోటేశ్వరరావు హెచ్చరించారు.



## షెడ్ల పరిశీలన

నక్కపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో చెత్తసంపద కేంద్రాన్ని ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవోఆర్డీ వెంకటనారాయణలు సోమవారం పరిశీలించారు. ఈ మేరకు సర్పంచ్ గొర్ల రాఘవకుమారి ఆధ్వర్యంలో తడి పొడి చెత్తను వేరు చేసిన మేరకు వర్మీ కంపోస్టును తయారు చేసేందుకు ఎండివో, ఇవోఆర్డీ విడుదల చేశారు. చెత్త సంపద కేంద్రాన్ని చూసి కార్యదర్శి సాయిలక్ష్మిని అభినందించారు. వీరితో పాటు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహామూర్తి ఒరిస్సా రమణిలు ఉన్నారు.

## సాయికుమార్ యాదవ్‌కు సత్కారం

నక్కపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యాదవ సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు కొండల సాయికుమార్ యాదవ్‌ను సత్కరించారు. మండలంలోని దేవవరం గ్రామానికి వచ్చిన ఆయనకు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహామూర్తి, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణలు కలిసి సత్కరించారు. ఆయనతోపాటు పలువురు యాదవ సంక్షేమ సంఘం నాయకులు ఉన్నారు.

## రహదారులు, కాల్వలు నిర్మాణాలు చేపట్టాలి : బీజేపీ



నక్కపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా మండలంలో ప్రజలు రహదారులు సక్రమంగా లేక, కాల్వలు అధ్వానంగా ఉండడంతో నానా అవస్థలు పడ్డారని బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తక్షణమే నక్కపల్లి రాజీవ్‌నగర్ కాలనీతో పాటు మిగతా గ్రామాల్లో కాల్వలు, రహదారులు నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కాల్వలు లేక మురుగునీరు రోడ్ల పైకి రావడంతో పలు గ్రామాల్లో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీని వలన పాదచారులకు అంటురోగాలు ప్రబలే పరిస్థితి ఉందని దీనిపై స్పందించాలని కోరారు.

## అర్హత కలిగిన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోండి : కొప్పిశెట్టి

నక్కపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా పట్టభద్రుల నుంచి త్వరలో జరిగే ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి అర్హత కలిగిన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. మండలంలోని టీడీపీ పార్టీ శ్రేణులు తక్షణమే గ్రామాల వారీగా పట్టభద్రులను గుర్తించి సంబంధిత దరఖాస్తులు అందజేసి నమోదు చేసుకొనేటట్టు ప్రయత్నించాలని సూచించారు. టీడీపీ నాయకులు అల్లాడ తాతారావు, సకిరెడ్డి వెంకటరమణ, అడ్డూరి లోవరాజు, సీనియర్ టీడీపీ నాయకులు అల్లాడ రాము, సన్యాసిరావు, మాజీ సర్పంచ్ మీసాల బాబులు ఉన్నారు.

## పేపర్ బాయ్ కనకరాజుకు ఘన సత్కారం




నక్కపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త


నక్కపల్లి శాఖా గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తున్న కర్రి కనకరాజును గ్రామ ప్రజలు మంగళవారం ఘనంగా సత్కరించారు. పేపరుబోయ్ దినోత్సవం సందర్భంగా గత కొంత కాలంగా పేపరు బాయ్‌గా పనిచేస్తూ గ్రామంలో మంచిపేరు సంపాదించుకోవడంతో వైస్ ఎంపీపీ వీసం నానాజీ, అల్లాడ కొండబాబు, పాత్రికేయ ప్రతినిధులు కోరాడ చంద్రరావుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీసం నానాజీ మాట్లాడుతూ శ్రమ కోడ్చి పనిచేసే కనకరాజు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జి.గోవిందేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, గ్రామ పెద్దలు గొడుగుల బంగార్రాజు, పిట్ల రమణ, కొప్పిశెట్ట హరిబాబు, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, కొల్నాటి తాతాజీ, షేక్ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు. గ్రంథలయానికి ఒక పాఠకురాలు మూడు వేల రూపాయలు విలువ చేసే ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అందజేసినట్లు గ్రంథాలయాధికారి జి.గోవిందేశ్వరావు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

అరకులోయ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు మహిళా కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 మరియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ అధ్యక్షతన అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి తెలుసుకోవాల్సిన భాద్యత ప్రతి విద్యార్థినిపై ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ పి నాగబాబు మాట్లాడుతూ 10వ వార్షికోత్సవ థీమ్ అయిన మన సమయం ఇప్పుడు - మన హక్కులు మన భవిష్యత్ గురించి వివరించారు. ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ సభ్యులు వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి మాట్లాడుతూ విధ్యార్థినీలు హక్కులను తెలుసుకుంటూ భాద్యతాయుతంగా నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏవిఆర్ ప్రసాదరావు, ఎస్ రాజు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## గుడివాడకు సేవా నివాళులు

నక్కపల్లి, అక్టోబర్11, ప్రభాతవార్త

మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాధరావు 67వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు మంగళవారం రోగులను పరామర్శించి, పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక 50 పడకల ఆస్పత్రిలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, ఎంపిటిసి బచ్చల రాజు, గొడిచర్ల సర్పంచ్ భర్త అల్లు రమణ, వైకాపా నాయకులు సూరకాసుల గోవిందు, గొర్లబాబూరావు, నల్లల రామకృష్ణ, దివానం తదితరులు ఉన్నారు.

## దివంగత గుడివాడ గురునాధరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం

అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



దివంగత నేత, మాజీ మంత్రి కీర్తిశేషులు స్వర్గీయ గుడివాడ గురునాధరావుకి 67వ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మంగళవారం ఉదయం విశాఖపట్నంలోని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



కేక్ కటింగ్ చేసి ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సాహస వంతమైన లీడర్ గుడివాడ గురునా ధరావు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ గురునాధరావుతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఆయ న ఆశయాలు ఆద ర్శాలు, చిరస్మర ణీయమని అన్నారు. ప్రతి ప్రాంత కార్యకర్తలకు గురునాధరావు అండ దండగా నిలబడేవారు అని గుర్తుచేసుకున్నారు. నాకు రాజకీయ భవిష్యత్ చూపించింది ఆయనే అని గురునాధరావు జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మంత్రి గురునాధరావు తనయుడు గుడివాడ అమర్నాథ్, పలువురు రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు గురునాధరావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాద్రినాథుని దర్శించుకున్న ప్రముఖులు



సింహాచలం ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారిని దేవదా యశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కమి షనర్ హరిహరి జోహార్ లాల్ స్వామివారిని దర్శించు కున్నారు. వీరికి ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి నాదస్వరాలతో ముందుగా బేడా ప్రదక్షిణ చేసి కప్పస్తంభం ఆలింగనం తదుపరి స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులచే వేద ఆశీర్వచనం చేయించి ఆలయ అధికారులు ధర్మకర్తల మండలి సభ్యులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవలే మాస్టారు ప్లాన్ నిధులు విడుదల చేయాలని కిషన్‌రెడ్డిని కోరడం జరిగిందని, అదేవిధంగా పంచగ్రామాల భూసమస్య కోర్టు పరిధిలో ఉన్నది అని, అటు దేవుడుకు ఇటు ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. అర్చకుల సమన్వయ లోపాలు ఉండడం సహజమే అని, వారు సమన్వయంతో ఉంటే సమస్య పరిష్కారం అవుతుందని వారు కోర్టులో వేసిన కేసులను వెనుక తీసుకుంటే, ప్రమోషన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. వీరితో ధర్మకర్తల దినేష్‌రాజు, శ్రీదేవివర్మ, సువ్వాడ శ్రీదేవి, సాయినిర్మల, చందు, యాదవ్ ఆలయ అధికారులు డిసి, ఏసిలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ

అగనంపూడి, ప్రభాతవార్త



అగనంపూడి పెద మదకలో వున్న నర్సింహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల 75 మంది నిరుపేదలకు ఇస్తున్న పింఛన్లు ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్రాంత ఉద్యో అధికారి కె.గున్నేశ్వరరావు దంపతుల చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ట్రస్ట్ ఆరంభం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తున్న గున్నేశ్వరరావు దంపతులను శాలువతో ట్రస్ట్ సభ్యులందరూ సత్కరించారు. నర్సింహ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అగనంపూడి చుట్టుపక్కల గ్రామాల్లో నివసిస్తున్న నిరుపేదలకు నిస్వార్థ సేవలు చేస్తున్నారని ముఖ్యఅతిథి ట్రస్ట్ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గంధోలి నర్సింగరావు, ట్రస్ట్ వ్యవస్థాపకుడు గుడే సుశీల గజేంద్రరావు, ప్రధాన సలహాదారు పట్టా రామ అప్పారావు, ప్రధాన కార్యదర్శి శీరంశెట్టి గోవిందరావు, ట్రస్ట్ ప్రతినిధులు కమిమి హనుమంతరావు, జామి గణేష్, లక్ష్మణరావు రాము, పుట్టా సురేష్, గంధోలి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నీరుకొండ రామచంద్రరావుకు ఘనసత్కారం

గాజువాక, అక్టోబర్11, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు తెలుగు రాష్ట్రాల ఇంటక్ ఉపాధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా స్టీల్‌ప్లాంట్‌లో మంగళవారం కార్మిక సంఘ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ కార్మిక సంక్షేమం పై ఇంటక్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు భవిష్యత్తులో కార్మిక సంక్షేమానికి విశేష కృషి చేస్తామని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇంటక్ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి, జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ తనకు పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని కార్మిక సమస్యలపై పోరాడుతున్నారు. ఇంటక్ వర్కింగ్ ప్రెసిడెంట్ కారు రమణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటంలో అందరి సహకారంతో ప్లాంట్‌ను కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో కోవిరి అవతారం, ఎస్‌వి నాయుడు, బీటీ జగన్, ఆకుల నూకరాజు, ఎల్వీ రమణయ్య, రామమూర్తి, మద్ది అప్పలరాజు, గోపాలరాజు, కొమ్ము ప్రసాద్, డి.మోహన్, పాలిపల్లి, గోవిందరాజు, గంగవరం గోపి పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన చాలా అవసరం

### మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

అగనంపూడి, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, దివ్యజ్యోతి భవనం అగనంపూడి బ్రాంచ్‌ను సందర్శించారు. పరివారాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆధ్యాత్మిక చింతన చాలా అవసరం అన్నారు. స్వయం తెలుసుకుని క్ష్యాన్‌లో వుంటూ పరమాత్ముని స్మృతిని చెయ్యాలి ప్రకృతి ఎలా అయితే వ్యయిలే దాని స్వభావమే అలా మనం కూడా దానిని సంస్కారంగా మార్చుకోవాలి అని అన్నారు. జీవితంలో అనేక రకాల అడ్డంకులు, భగవంతుని నుంచి పొందిన శక్తి వల్ల ఎదుర్కొని నిలబడగలిగామని అన్నారు. స్వయం తెలుసుకుని క్ష్యాన్‌లో వుంటూ పరమాత్ముని స్మృతిని చెయ్యాలి ప్రకృతి ఎలా అయితే వ్యయిలే దాని స్వభావమే అలా మనం కూడా దానిని సంస్కారంగా మార్చుకోవాలి అని అన్నారు. జీవితంలో అనేక రకాల అడ్డంకులను భగవంతుని నుండి పొందిన శక్తి వల్ల ఎదుర్కొని నిలబడగలిగాను అన్నారు. ఇక్కడ ఏర్పాటును చూసి చాలా సంతోషించారు.

## శ్రీపైడిమాంబ సిరిమాను జాతర మహోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



విజయనగరంలో వేంచేసిన శ్రీ పైడిమాంబ అమ్మవారి సిరిమాను జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిమాను జాతర మహోత్సవ వేడుకల్లో సతీసమేతంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని శ్రీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి శ్రీ అమ్మవారి సిరిమాను ఉత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పలువురు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే విశాఖ పరిపాలన రాజధాని కావాలి

### - 45 వార్డుల నుంచి 49వ వార్డు వరకు సమావేశాలు నిర్వహించిన కె కె రాజు



అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

పరిపాలన వికేంద్రీకరణ మద్దతుగా ఏర్పాటు చేసిన జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15 నిర్వహించనున్న విశాఖ గర్జన లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన వ్యయకర్త రాష్ట టనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆదేశాలు మేరకు మంగళవారం ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల 45వ వార్డు నుంచి 49వ వార్డు వరకు స్దానిక నాయకులు యువకులు, మహిళలు, వివిధ సంఘాలుతో సమావేశం నిర్వహించారు. 45వ వార్డు వాసుదేవ నగర్ కమ్యూనిటీ హల్ లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. 46వ వార్డులో వాంతినగర కమ్యూనిటీ హల్ లో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. 47వ వార్డు లో రాంజీ ఎస్టేట్



కమ్యూనిటీ హల్‌లో కార్పొరేటర్ కంటిపాము కమేశ్వరి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. 48వ వార్డు ఊర్వశి స్టీల్ సిటి పబ్లిక్ స్కూల్లో 48వ వార్డు ఇంచార్జ్ ఇంచార్జి నీలి రవి ఆధ్వర్యంలో, 49వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కోలని వైభవ్ ఫంక్షన్ హాల్‌లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మనందరి హక్కు అని వెనుకబడిన మన ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విశాఖ పరిపాలన రాజధాని కావాని తద్వారా యువతకు విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఎక్కువ గా ఉందని కావున ప్రతి ఒక్కరూ ఈనెల 15న జరిగే విశాఖ గర్జనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రొంగల జగన్నాథం, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, మాజీ కార్పొరేటర్ కె వెంగళరావు, 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, డైరెక్టర్ ఆళ్ల శివగణేష్, యన్ రవికుమార్ ఐ రవికుమార్, సీనియర్ నాయకులు కర్రి రామరెడ్డి, బలిరెడ్డి గోవింద్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు అంబటి శైలేష్, వసంతల అప్పారావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన

అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



స్థానిక నగరంలో బురుజుపేటలో వేంచేసి యున్న శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం స్వర్ణపుష్పార్చన (అష్టదళ పద్మారాదన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7 గంటలకు నుంచి 8 గంటలకు నిర్వహించారు. ఈ పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజా రుసుము రూ. 1116/- ప్రతి మంగళవారం జరగుపై పూజలకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెం 060810011006691 ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్0806081లో చెల్లించవచ్చును ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరాలు పూజ జరిపించవలసినవారి పేరు గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబర్ ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు 8985515989, మెయిల్ ఐడి ఎన్‌డో-ఈవోకనకయట్‌దిరేట్ ఆఫ్ జీవోవి.ఇన్ ద్వారా పంపవచ్చును లేదా యటమ్‌ప్లెస్.ఏపి.జీఓవి.ఇన నందు బుక్ చేసుకోనగలరని దేవాలయం కార్యనిర్వహణాధికారిణి కె శిరీష తెలిపారు.

## ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడుతున్న అక్రమార్కులపై అధికారులు ఉక్కుపాదం మోపాలి

### ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజగౌడ్



అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడుతున్న అక్రమార్కులపై అధికారులు ఉక్కుపాదం మోపాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు రాజుగౌడ్ డిమాండ్ చేశారు. పెదవాల్తేరులోని సమితి కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖను కార్యనిర్వాహక రాజధాని చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పలువురు ఉత్తరాంధ్రలో ప్రభుత్వ ప్రైవేట్ భూముల అక్రమణకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కబ్జారాయుళ్లపై చర్యలకు శ్రీకారం చుట్టాలని కోరారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ పలు పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు టీడీపీకి అభ్యర్థులు కూడా దొరకరని ఆయన ఎద్దేవా చేశారు. సమావేశంలో సమితి నాయకులు పాల్గొన్నారు

## రైతులకు సమాన ధర ఇవ్వాలి

నక్కపల్లి, అక్టోబర్11, ప్రభాతవార్త



వైజాగ్ - చెన్నై ఇండ్రస్టీరియల్ కారిడార్ పరిశ్రమల కొరకు కాగిత - న్యాయంపూడి జంక్షన్ వరకు, అమలాపురం పంచాయితీ మూలపర్ర, పాటి మీద వరకు వేసే 150 అడుగుల వెడల్పు రహదారిలో భూములను కోల్పోయినమూడు గ్రామాల రైతులకు సమానంగా ప్యాకేజీ ఇవ్వాలని, రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం న్యాయంపూడి, కాగిత, వేంపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న భూములు కోల్పోతున్న రైతులు మంగళవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనితను కలసి వినతిపత్రం అందజేశారు. కోటిరూపాయలు పరిహారం చెల్లించాలని, మూడు గ్రామాలకు ఒకే ధర ఇవ్వాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఆర్ కార్డులు ఇచ్చి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, డి ఫారం భూములకు జిరాయితీ భూములతో సమానంగా పరిహారం ఇవ్వాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అనితను కలసిన వారిలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. అప్పలరాజు, సర ్పంచ్‌లు తల్లా భార్గవ్, సురేష్‌వర్మ, పెదపూడి శంకరరావు, ఎంపిటిసి గంటా తిరుపతిరావు, గంటా నర్సింగరావు, రోకళ్ల శ్రీను, పెంటకోట నర్సింగరావు, రావి చిన్ని, పండు తదితరులు ఉన్నారు.

## పేయిడ్ ఆర్టిస్ట్‌లతో పాదయాత్ర నిర్వహణ

### ఉత్తరాంధ్ర అభివృద్ధిపై నీ స్టాండ్ ఎంటీ పవన్‌కళ్యాణ్

### -ఉత్తరాంధ్ర నుంచి పోటీచేసే దమ్ము ధైర్యం వుందా పవన్

### - రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం

అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



విశాఖలో వికేంద్రీకరణకు మద్ధతుగా విశాఖ గర్జన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రముఖ నాయకులు ఆధ్వర్యంలో రాబోయే పాదయాత్రను తప్పక అడ్డుకోవాలని, పిలుపు నిచ్చారు. అందులో వున్నవారందరు పెయ్యిడ్ ఆర్టిస్టులు అని వారికి రోజుకు మూడువేలు ఆపై చిలుకు డబ్బు ఇస్తున్నారని తోడ కొట్టిన మహిళలకు మరింత ఎక్కువ ప్రోత్సహక వేతనం ఇస్తున్నారని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం విలేకరుల సమావేశంలో వ్యాంగస్త్రాలు సధించారు. ఉత్తరాంధ్రా ప్రజల మనోభావాలు దెబ్బతీస్తే తప్పక అడ్డుకుంటాం విశాఖ అభివృద్ధిని అడ్డుకోవడానికి రడీ అవుతున్న చంద్రబాబు దత్తపుత్రుడు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఈనెల 15వ తేదీన సభ నిర్వహించడానికి ఉవ్విలూరుతున్నారని ఆయనకు విశాఖలో 2019లో గాజువాకలో పోటీ చేసి ఘోర పరాజయం పొందిన ఆయనకు సిగ్గలేదని ఎద్దేవా చేశారు. ఆయన ఉత్తరాంధ్ర ప్రజలకు అన్యాయం చేయడానికి సిద్ధం అని చంద్రబాబు చేతులో వున్నారని ఆయన మాట్లాడిన మాటకు పవన్‌కళ్యాణ్‌కు పారదర్శక లేదని అన్నారు. పవన్‌కళ్యాణ్ విశాఖ రాజధాని, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై నీ స్టాండ్ ఎంటి పవన్‌కళ్యాణ్ అని ప్రశ్నించారు. విశాఖ రాజధాని వద్దు, ఉత్తరాంధ్ర అభివృద్ధి అక్కర్లేదు అని ఉత్తరాంధ్ర నుంచి పోటీ చేసే దమ్ము ధైర ్యం వుందా మీకు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, కార్పరేటర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జోహార్ గుడివాడ గురునాధ్‌రావు

### ఘనంగా గుడివాడ గురునాధ్‌రావు 67వ జయంతి వేడుకలు

గాజువాక, అక్టోబర్11, ప్రభాతవార్త



మాజీ మంత్రి కీర్తిశేషులు స్వర్గీయ గుడివాడ గురునాధ్‌రావు 67వ జయంతి వేడుకలు ఆయన స్వగ్రామం మిందిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐటీ శాఖ మంత్రి, ఆయన తనయుడు గుడివాడ అమర్‌నాధ్ హాజరయ్యారు. తొలుత గురునాధ్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలతోనే రాజకీయాల్లో ముందుకెళ్తున్నాని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గురునాధ్‌రావు భౌతికంగా తమ మద్యలో లేకపోయిన ఎంతో మంది అభిమానుల హృదయాల్లో చిరస్దాయిగా నిలిచారంటే ఆయన ప్రజల పట్ల చూపించిన అభిమానమేనని అన్నారు.



జోహార్ గురునాధ్‌రావు అంటూ ఆయన అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 68వ వార్డు వైసీపీ అధ్యక్షులు గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, ఆయన సతీమణి గుడివాడ నాగమణి, ఆయన సోదరుడు గుడివాడ అప్పలరామ్మూర్తి, గుడివాడ అభిమానులు పాల్గొన్నారు.

## గురునాధ్‌రావు పేరిట అనాధాశ్రమంలో భోజనాలు ఏర్పాటుచేసి వీరాభిమాని

గాజువాక, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మాజీ సాంకేతిక విద్యా శాఖ మంత్రి స్వరీ ్గయ గుడివాడ గురునాధ్‌రావు 67వ జయంతి వేడుకలను గాజువాకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాకలో గల స్ఫూర్తి అనాధాశ్రమంలో గురునాధ్‌రావు వీరాభిమాని, ఉమా పార్లర్ అధినేత ఉమా ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కుటుంధ సభ్యులైన గుడివాడ లతీష్ పాల్గొని పిల్లల మద్యలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజుల్లో గురునాధ్‌రావు నగరంలో వస్తున్నారంటే ఊరేగింపులు హడావిడి చేసిన ఉమా పార్లర్ ఉమా నేడు ఆయనను స్మరించుకుంటూ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఉత్తరాంధ్రలో మకుటంలేని మహారాజులా నాయకులు, ప్రజల గుండెల్లో చిరస్దాయిగా గుర్తుండిపోయిన మహానాయకుడు స్వర్గీయ గుడివాడ గురునాధ్‌రావు అని అన్నారు. ఉమాకి గుడివాడ కుటుంభం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పెదిరెడ్ల ప్రకాశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఫార్మా ఎగ్జిబిషన్

పరవాడ, అక్టోబర్11, ప్రభాతవార్త



వివిధ ఫార్మా ఉపకరణాలు ప్రదర్శనతో పాటు ఫార్మా రంగంలో ఉపయోగపడే భద్రతా పరికరాలుతో ఎగ్జిబిషన్ మంగళవారం ప్రారంభ మైయ్యింది. జెన్ ఫార్మాసిటిలో అమ్‌టెక్ ఇండియా వారి సహాయంతో ఫార్మా బల్కుడ్రగ్సు అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను విశాఖకు చెందిన పైడా విద్యాసంస్థల చైర్‌మేన్ పైడా కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫార్మా బల్కుడ్రగ్సు అసోసియేషన్ ప్రతినిధులు సుబ్బారావు, శివరామ ప్రసాద్‌లు మాట్లాడుతు ఫార్మా పరిశ్రమలకు ఉపయోగపడే అధునాతనమైన పరికరాలు, ల్యాబ్ ఎక్విప్‌మెంట్ పరికరాలు వాటి ఉపయెగాలు, పనితీరు వంటివి ఈ ఎగ్జిబిషన్‌లో ఫార్మారంగ ప్రతినిధులు, కాలేజి విద్యార్థులకు అమ్‌టెక్ ప్రతినిధులు వివరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌కు అందరికీ అనుమతులు ఉన్నాయని ఫార్మా రంగంలో ఉన్నవారికి ఎంతగానో ఉపయెగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావు, పలు ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్ధికి పేట నాయకుల మద్దతు




నక్కపల్లి, అక్టోబర్11, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు, ఉత్తరాంధ్ర టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా గాడి చినలక్ష్మికుమారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో లక్ష్మికుమారిని కలసి మీ విజయానికి కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఆమెను కలసిన వారిలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు, కొప్పిశెట్టి వెంకటేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, జిల్లా పార్టీ నాయకులు గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణ, దార్లకృష్ణ, అల్లు నర్సింహమూర్తి, జి. బాబ్జీ, వెలగా శ్రీను, విలియం కేరీ, వంకా రమణ, అయినంపూడి అప్పలరాజు, ఆకేటి శాంతి తదితరులు ఉన్నారు.

## దైవ భావం పెంపొందితే దేశాభిమానం పెరుగుతుంది

అగనంపూడి ప్రభాతవార్త

వడ్లపూడి కాలనీకి చెందిన ఆనంద నిలయం ఆధ్యాత్మిక స్వామి రామకృష్ణనంద ప్రజావేగు పట్టా రామ అప్పారావు అగనంపూడిలో ఏర్పాటుచేసిన శ్రీరామ వైభవం అన్న అంశంపై సత్సంగలో తెలిపారు. పౌరులు దైవ భావం పెంచుకుంటే ఒక్కరికి ఒకరు సహాయం చేసుకునే కుశలత అలవడుతుందన్నారు. దైవ భావం మనిషిని మహాత్ముడిగా కూడా మార్చగలుగుతుందని అన్నారు. శ్రీరాముడు పాలనా విధానం, ప్రజల్లో మమేకం కావడం వల్ల నేడు కూడా ఏవరు అన్నా కూడా రామరాజ్యం తెస్తాం అని నాయకులు, కావాలని ప్రజలు కోరుకుంటున్నారంటే వేల సంవత్సరాలు గడిచినా ఇంకా నేటికి గుర్తుకు తెచ్చు కోవడం జరుగుతుందంటే అదే శ్రీరాముని గొప్పతనం అని ప్రతీ ఒక్కరు రాముని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఎంఎస్ నాయకులు ఎంవి సన్యాసినాయుడు, ఉక్కునగరం సాయి ధ్యానం మందిరం కన్వీనర్ జి రామకృష్ణ, అగనంపూడి షిర్డీడి సాయి మందిరం నుండి పడాల సత్యనారాయణ, గాంధీ సేవాసంస్థ చిత్తా రామారావు పివి ఎస్ యన్ రాజు, భీమిలి నుంచి కోటేశ్వరరావు మాస్టర్ విందుల సత్యనారాయణ, పైడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం



విశాఖపట్నం, అక్టోబర్ 11 (ప్రభాతవార్త

దేవీ నవరాత్రులు సందర్భంగా స్వామి వివేకానంద సంస్థవారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులు దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ విచ్చే శారు. సుమారు 2000 మందికి ఈ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించ డమైనది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరు భాస్కర్‌రావు ఎ.ఎన్.బీచ్, హాస్పిటల్ ఎండి డాక్టర్ జహీర్ అహ్మద్, యువనాయకులు ద్రోణంరాజు శ్రీవాస్తవ్, కార్పొరేటర్ కోడూరు అప్పల రత్నం, బాబ్జి, ముజీద్‌ఖాన్, టి.కృష్ణ, గోవిందరెడ్డి, గోసుల గ్యాంగ్ వారు అధ్యక్షులు అప్పారావు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఆక్రమణల నుంచి ఆలయ భూములను రక్షించాలి

యలమంచిలి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో విశిష్టత కలిగిన అమ్మవార్ల ఆలయాల్లో రామచంద్రమ్మ అమ్మవారి ఆలయం కూడా కూడా ఒకటి. అయితే ఆ ఆలయానికి సంబంధించి వ్యవసాయ సాగు భూమి, సాధారణ భూములు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఆలయ భూములపై కొందరు దృష్టిపడిం దని, కొద్దిగా కొద్దిగా ఈ భూములను ఆక్రమించే దిశగా ఉన్నారని దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మంగళవారం నాడు రామచంద్రమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు తహశీల్దార్ రాణి అమ్మాజీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి భూమిని ఆక్రమించకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఏసిబి వలలో యలమంచిలి విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ

యలమంచిలి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త



యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో ఏఈగా వెంకట రమణ విధులు నిర్వహిస్తున్నారు. ఎస్.రాయవరం కొరుప్రోలు విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఇన్‌చార్జిగా బాధ్య తలు నిర్వహిస్తున్నారు. ఓ వినియోగదారుడి నుంచి రూ.లక్షా యాభై వేలు లంచం తీసుకున్న విద్యుత్ శాఖ ఉద్యోగి వెంకటరమణ మంగళవారం ఏసీబీ వలకు చిక్కాడు. యలమంచిలి సబ్ డివిజన్ ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు సెక్షన్‌లో ఒక లే అవుట్‌లో విద్యుత్ మీటర్‌కు సంబంధించిన వ్యవహారంపై ఒక వ్యక్తి కాంట్రాక్టర్ రామన్నదొరని సంప్రదించాడు. ఆ పని చేసేందుకు రూ.లక్షా యాభై వేలు లంచం డిమాండ్ చేసిన ఏఈ వెం కటరమణ చివరికి రూ.లక్షకు అంగీకరించారు. యలమంచిలి విద్యుత్ కార్యాలయంలోనే తనకి ఆ డబ్బు ఇవ్వాలని సూచించాడు. అయితే, లంచం ఇవ్వడం ఇష్టం లేని ఆ వ్యక్తి టోల్ ఫ్రీ నెంబర్ 14400 ద్వారా ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. ఏసీబీ ఏఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో అధికారులు రమేష్, కిషోర్, రామకృష్ణలు లంచం తీసుకుంటున్న సమయంలో ఏఈ వెంకటరమణను పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సిఐ ప్రేమ్ కుమార్‌లు ఉన్నారు.

## అనంత పద్మనాభునికి బంగారు ఆభరణాలు వితరణ

పద్మనాభం అక్టోబర్ 11 (ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో వెలిసియున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి దర్శనమునకు విచ్చేసిన వైజాగ్ వాస్తవ్యులైన మద్ది రవి కుమార్, మద్ది అహోబలి దంపతులు అనంతుని ఆశీస్సులను పొంది ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి బంగారు శతమానాలు నాలుగు బంగారు గొట్టాలు రెండు మొత్తము 2.189గ్రాములు మాంగల్యము వెండి గొలుసులు 53 గ్రాములు వెండి యజ్ఞోపవీ తం 226 గ్రాములు మొత్తం వెండి 279 గ్రాములు స్వామివారికి వితరణగా సమర్పించారు. అనంతరము ఆలయ పూజారి ఈ దంపతులకు అనంతుని తీర్థప్రసాదాలను అందజేశారు.

## 14లోగా ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

ఆనందపురం, అక్టోబర్ 11, (ప్రభాతవార్త

ఈనెల 14 లోగా రైతులందరూ ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు విజయకుమార్, ఆనందపురం వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ తెలిపారు. భీమునిపట్నం వ్యవసాయ డివిజన్‌లో ఇప్పటివరకు ఖరీఫ్ 2022లో 23,494 ఎకరాలలో వరి, మొక్కజొన్న, వేరుశెనగ, కూరగాయలు, మొదలగు పంటలు వేయడం జరిగిందన్నారు. ఆనంద పురం మండలంలో 7,222 ఎకరాలలో 6294 మంది రైతులు పద్మనాభం మండలంలో 12,357 ఎకరాలలో 6961 మంది రైతులు, భీమిలి మండలంలో 3876 ఎకరాలలో 3400 మంది రైతు లు, పెదగంట్యాడ మండలంలో 41 ఎకరాలలో 70 మంది రైతులు పంటల సాగు చేయటం జరి గిందన్నారు. ఈ పంటల మొత్తము విస్తీర్ణాన్ని వి.ఏ.ఏ, వి.ఆర్.ఓలు కలిపి 100% ఈ-క్రాప్‌ను ధృవీకరించటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు భీమిలి డివిజన్‌లో 60% మంది రైతులు తాము వేసిన పంటలకు బయోమెట్రిక్ వేలి ముద్ర ద్వారా ఈకెవైసీ చేయించుకుని పంటల ధృవీకరణ పత్రాన్ని పొంది ఉన్నారన్నారు. ఆనందపురం మండలంలో 4241 ఎకరాలకు, 4124 రైతులు, పద్మనాభం మండలంలో 6234 ఎకరాలకు, 3428 మంది రైతులు, భీమిలి మండలంలో 2291 ఎకరాలకు, 3400 మంది రైతులు, పెదగంట్యాడ మండలంలో 23 ఎకరాలకు, 36 మంది రైతులు తమ బయోమెట్రిక్ వేలి ముద్ర ద్వారా ఓటీపీ ద్వారా ఈ క్రాప్ ఈకెవైసీ నమోదు ధృవీ కరించి ఉన్నారన్నారు. మిగిలిన రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్ళి మీ ఇ-క్రాప్ వివరాల ను సరిచూసుకొని ఈ నెల 14 తేదీ లోగా ఈ కేవైసీ (బయోమెట్రిక్ వేలిముద్ర లేదా దూర ప్రాంతాలలో ఉన్న రైతులు ఆధార్ లింక్ అయిన మొబైల్ ఓటీపీ ద్వారా) పంట ధృవీకరణ చేయించుకోవాలన్నారు. బయోమెట్రిక్ వేసిన రైతుల జాబితాను మాత్రమే ఈ నెల 17-తేదీ నుండి సామాజిక తనిఖీకోసం రైతు భరోసా కేంద్రాలలో ఉంచటం జరుగుతుందన్నారు. ప్రభు త్వ పథకాలైన - పంటల భీమా, పంటల కనీస మద్దతు ధర, రైతు భరోసా, ప్రభుత్వ పథకాలను పొందాలి అంటే పంట వివరాలతో ఉన్న ధృవీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు.



## బోరుకు చేరుతున్న మురుగునీరు

యలమంచిలి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలోని పాతవీధి సమీపంలో కాలువకు రంధ్రం పడడంతో పైనుంచి వస్తున్న మురుగు కాలువ నీరు రంధ్రం ద్వారా ఆ పక్కనే నివసిస్తున్న ఇంటి బోరుకు చేరడంతో చాలా ఇబ్బందులు గురవుతున్నామని ఆ కుటుంబం, చుట్టుపక్కల వారు వాపోతు న్నారు. గత మూడు నెలల నుంచి మున్సిపల్ కార్యాలయం సచివాల యం సిబ్బందికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎవరూ పట్టించుకునే పాపానికి పోలేదని దీంతో ఇంటి యజమానులు మున్సిపల్ కార్యా లయం వద్ద డిఈ వీరయ్యను కలిసి తమ సమస్యను విన్నవించు కున్నారు. వెంటనే వీరయ్య ఆ ప్రదేశమునకు వెళ్లి అక్కడ ఉన్న సమస్యపై పరిష్క రించే దిశగా వారితో చర్చించి త్వరలోనే ఈ కాలువ నిర్మాణం చేపడతామని వెంటనే సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు. కానీ అక్కడ నివసిస్తున్న వారు ఇక్కడ మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిని కాలవ తీయమని ఎన్నిసార్లు అడిగినా మేము తీయమని సమాధానం చెబుతున్నారని ఇది చాలా దారుణమని, నాయకులు ఎన్నికల ముందు హడావిడి చేస్తున్నారని ఎన్ని కలు అయ్యాక తమను ఎవరూ పట్టించుకోవడంలేదని దీనికి ఇదే ఉదాహరణ అని తెలిపారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవటం లేదని డిఈ వీరయ్యకు తెలియజేశామని వెంటనే వీరయ్య స్పందిస్తూ అలా ఎవరు చెప్పరని అలా చెప్పినచో వారిపై కఠిన చర్యకు వెనుకాడనని తెలియజేశారన్నారు. త్వరలోనే ఇక్కడ కాలవ మరమ్మత్తులు చేపడతామని సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని తెలియజేశారు.

## రైతు భరోసాకు ఈకెవైసీ తప్పనిసరి

యలమంచిలి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త

యలమంచిలి సబ్ డివిజన్ ఈ ఖరీఫ్‌లో ఈ క్రాప్ ద్వారా పంట నమోదు చేయబడిన రైతులు అందరకి నిర్దేశించిన గడువు లోగా తప్పని సరిగా ఈకెవైసీ (బయోమెట్రిక్) చేయించాలని డివిజన్ లోని అందరూ రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులకు ఆదేశాలు జారీ చెయ్యడం జరిగిందన్నారు. రైతులకు సంబంధించిన పంటలబీమా, ధాన్యం కొనుగోళ్లు, పంట నష్టం పరిహారం మొదలగునవి అన్ని ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ రైతు భరోసా వంటి పథకాలకోసం ఈపంట నమోదులో ఈకెవైసీ తప్పనిసరి అని తెలియజేయడమైనదని ఈ విషయంలో రైతులందరూ రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయ కులకు సహకరించాలని యలమంచిలి డివిజన్ ఇన్‌చార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ సుమంత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్యుతాపురంలో రైతు సంఖ్య 6212, విస్తీర్ణము 6288.81, రైతు సంఖ్య 2306 విస్తీర్ణము 2498 శాతం 41.65, యల మంచిలిలో రైతు సంఖ్య 9647, విస్తీర్ణము 9207, రైతుల సంఖ్య 4081, విస్తీర్ణము 3805.7% 41.78, రాంబిల్లి మండలంలో రైతులు సంఖ్య 7193 విస్తీర్ణము 8296, రైతుల సంఖ్య 3014, విస్తీర్ణము, 3789.45%, 47.09, ఎస్.రాయవరం మండలం రైతుల సంఖ్య 13464 విస్తీర్ణము 19515.7, రైతుల సంఖ్య 4976, విస్తీర్ణము 7012.9% 36.28 డివిజన్ మొత్తం రైతుల సంఖ్య 24417, విస్తీర్ణము 43307.51 ఈకెవైసీ పూర్తి అయ్యిన రైతులు 14377, ఈకెవైసీ పూర్తి విస్తీర్ణము 17106.05, 41.71% విస్తీర్ణము ఎకరాల్లో వేయడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా శ్రీవారికి సహస్ర పుండరీకాక్ష పుష్పార్చన

భీమునిపట్నం, అక్టోబర్ 11, (ప్రభాతవార్త

భీమిలి శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రథమ దివ్య తిరు పవిత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజు ఉదయం శ్రీవారికి, అమ్మవారికి సహస్ర పుండరీకాక్ష (తామర) పుష్పార్చన విశేషంగా జరిగింది. అనంతరం తీర్థగోష్ఠి, అన్న కూటోత్సవం, సాయంత్రం మహా పూర్ణాహుతి, కుంభప్రోక్షణ, పవిత్ర విసర్జనం, శాంతి కళ్యాణం, ఋత్విక్ సన్మానం, మహాదాశీర్వచనం, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి, ఉత్సవ సమాప్తి తదితర కార్యక్రమాలు ముప్పిరాల అనంతాచార్యుల వారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ్, కె.ఎస్.ఎన్.మూర్తి (బాబ్జి), కె.వి భానోజీరావు, కె.శ్రీనివాసరావు, కె.చంద్రశేఖర్, వి.తాతాజీ, ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, రాంబాబు, కుటుంబ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, అశేష భక్త జనులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలిక దినోత్సవం వేడుకలు

తగరపువలస,అక్టోబర్11 (ప్రభాతవార్త



బంగ్లామెట్టలో ఉన్న జివిఎంసి ప్రాథమిక పాఠ శాలలో హెచ్.ఎం.రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వ ర్యంలో బాలికా దినోత్సవ వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆడ పిల్లలను బతకనిద్దాం, బాగా చదివించి ఎదగ నిద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అప్పలరాజు మాట్లాడుతూ దేశ భవి ష్యత్‌కి ఆడపిల్లలు ఆశా కిరణాలనీ, వారిని స్వేచ్ఛగా ఉండనివ్వాలని చెప్పారు. సచివాలయం ఏ.ఎన్ఎం ఎస్.హేమలత మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మాదాబతుల స్వాతి, ఉపాధ్యాయులు నరహరి శెట్టి రమేష్, బుగత మల్లిక, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మానసాదేవి పాల్గొన్నారు.

## చీరలు, కొబ్బరి ముక్కలపై బహిరంగ వేలం

తగరపువలస,అక్టోబర్11 (ప్రభాతవార్త



భీమిలి సంగివలసలో ఉన్న శ్రీ పోల మాంబ, కొత్తమ్మవారి దేవస్థానంకు చెందిన చీరలు, కొబ్బరిముక్కలపై విశాఖ, ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం ఈఓ కె.పద్మావతి ఆధ్వర్యంలో బహి రంగ వేలం జరిగినట్లు ఆలయ ఈఓ పి.ఎస్.ఎన్ మూర్తి తెలిపారు. ఈ బహిరంగ వేలంలో టి.తిమ్మాపురంకు చెందిన ఎం.శ్రీను 1సం కాలపరిమితికి చీరలు జాకెట్లు ప్రోగుచేసుకొనే లైసెన్సు హక్కు రూ.2.05,000లకు అదేవిధంగా కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనే లైసెన్సు హక్కు రూ.1,15,000 పడాల రామారావు పాడినట్లు తెలిపారు. గతంలో పాట కన్నా రూ.69,000 చీరలు లైసెన్సు హక్కు వలన రూ.4,000 కొబ్బరి ముక్కలు హక్కు వలన అధికంగా ఆదా యం దేవస్థానంకు లభించినట్లు చెప్పారు.

## వికేంద్రీకరణకు మద్దతు మీటింగ్‌లో పాల్గొన్నారని కమీషనర్‌పై ఫిర్యాదు

భీమునిపట్నం, అక్టోబర్ 11 (ప్రభాతవార్త

వైసీపీ కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వికేంద్రీ కరణకు మద్దతు మీటింగ్‌లో భీమిలి జోన్1 కమిషనర్ ఎస్.వెంకటరమణ, అదేవిధంగా సెప్టెం బర్ 27 న వైసీపీ ఎమ్మెల్సీ పరిచయం కార్యక్రమంలో మధురవాడ జోన్ 2 కమిషనర్ బొడ్డేపల్లి రాము నియమనిబంధనలకు విరుద్ధంగా పాల్గొన్నందుకు వీరిపై శాఖాపరమైన చర్యలు తీసు కోవాలని కోరుకుంటూ జీవీఎంసీ మెయిన్ కమిషనర్‌కి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ సెక్రటరీకి ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసినట్లు జివిఎంసి 1వవార్డు టీడీపీ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర పద్మశాలి సభ్యులు వానపల్లి సత్య తెలిపారు. మంగళవారం స్థాని క విలేకరులతో ఆయన మాట్లాడుతూ భీమిలి వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో భీమునిపట్నం, మధురవాడ జోన్ల కమీషనర్ పాల్గోవడం డిపార్ట్మెంట్ రూల్స్‌కి వ్యతిరేకంగా డిపార్ట్మెంట్ పరంగా నియమ నిబంధనలు పాటించక పోవడంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశానని తెలిపారు.

## ఎమ్మెల్సీ సీటు సాధించిన గాడు చిన్నికుమారి లక్ష్మికి టి.డి.పి.మహిళలు సన్మానం

భీమునిపట్నం, అక్టోబర్ 11, (ప్రభాతవార్త



మార్చి 2023లో జరగనున్న ఎమ్మెల్సీ టి.డి.పి. అభ్యర్థిగా టికెట్ సాధించిన గాడు చిన్ని కుమారిలక్ష్మిని తెలుగు దేశం పార్టీ మహిళలు ఘనంగా సత్క రించారు. రాష్ట్ర తెలుగు మహిళ ఉపా ధ్యక్షురాలు గోడి అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ కురిమిన లీలావతి, కార్పొరేటర్ హేమలత, బి. రమాదేవి, పార్టీ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోడి అరుణ మాట్లాడుతూ టిడిపి పార్టీ ఎప్పుడు బీసీ పక్షాన ఉంటుందని అన్నారు.



## ఘనంగా బాలికల దినోత్సవం

ఆనందపురం, అక్టోబర్ 11 (ప్రభాతవార్త

మండలంలోని వేములవలస ప్రాథమిక పాఠ శాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక పంచాయితీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానే శ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన తండ్రి భీమిలి మాజీ ఏఎంసీ చైర్మన్ నాగభూషణరావు ఆర్థిక సహాయంతో పదివేల రూపాయలు విలువచేసే విద్యా క్రీడా వస్తువులను బాలబాలికలకు అందజేశారు. అనంతరం జరిగిన సభలో నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ భారత మాతకు మరో రూపం బాలికలేనన్నారు. ప్రతి బాలిక భవిష్యత్ శక్తిగా అభివర్ణించారు. బాలికలు లేకుంటే భవిష్యత్ అంధకారంగా మారుతుంది అన్నారు. వారికి స్వేచ్ఛ స్వాతంత్రం ఇచ్చి సం రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇప్పటికే పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. చిన్నతనంలోనే వీరిని ప్రోత్సహిస్తే వారి పట్టుదలతో ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని నవీన్ జ్ఞానేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన బాలికల చేత కేక్ కట్ చేయించి విద్య క్రీడా సామగ్రిని అందజేసి వారితో పాటు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే.స్వర్ణలత, సుభాషిణి, ముడసల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 14న పెన్షనర్ల సంఘం వార్షిక సర్వ సభ్య సమావేశం

తగరపువలస, అక్టోబర్ 11, (ప్రభాతవార్త



భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల పెన్షనర్ల సంఘం యొక్క వార్షిక సర్వసభ్యసమావేశం ఈనెల 14న భీమిలి సరస్వతి సమాజం నం దు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు టి.భీమారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డి.డి ప్రసాదరావు, కోశాధికారి డి.ఎస్.ఎస్.మూర్తి, సంయుక్త కార్యదర్శులు టి.వి.రమణ మూర్తి, ఎల్.విశ్వేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు హాజరవుతారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పైలా



మాడుగుల అక్టోబర్ 11 (ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు సంబంధించి ప్రచార కార్యక్రమాన్ని మాడుగుల నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు మాడుగుల మండలం సత్యవరంలో ప్రారంభించారు. ఈ మేరకు ఓటరు దరఖాస్తులను స్థానిక యువతకు పంపిణీ చేశారు. అర్హులైన డిగ్రీ, డిప్లమో ఉత్తీర్ణత సాధించిన అందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు విని యోగించుకునే వీలుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధిగా చిన్ని కుమారి లక్ష్మి అభ్యర్థిత్వాన్ని చంద్రబాబు ఖరారు చేసిన విషయాన్ని తెలియజేశారు. మాడుగుల నియోజకవర్గంలో అర్హులైన ఓటర్లు అందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పైలా కోరారు.

## ఘాట్ రోడ్డులో గుర్తు తెలియని మృతదేహం

### పోలీస్, పంచాయితీ సిబ్బందితో అంతక్రియలు

చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 11 (ప్రభాతవార్త

చింతపల్లి-నర్సీపట్నం ప్రధాన రహదారి లంబసింగి కొండ రహదారి (ఘాట్ రోడ్డు)లో మతి స్థిమితం లేని గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంతో ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ రహదారిలో ప్రయాణిస్తున్న కొంతమంది ప్రయాణీకులు చింతపల్లి పోలీస్ స్టేషన్‌కి సమా చారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరు కొని మృతదేహం వివరాలు సేకరించే ప్రయత్నం చేశారు. వివరాలు తెలియకపోవడంతో పోలీ సులు, స్థానిక పంచాయితీ సిబ్బంది సహాయంతో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు.

## గడపగడపకు కార్యక్రమం.. ప్రజా సమస్యలు కార్యరూపం:ఎమ్మెల్యే

గూడెంకొత్తవీధి అక్టోబర్ 11 (ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో సచి వాలయం-1, సచివాలయం-2 పరిధి లో గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దూసుకుపోతున్నారు. వివ రాల్లోకి వెళితే మారుమూల గ్రామా లైన ఒకప్పటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా పేరుగాంచిన గ్రామాలలో సైతం ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఆ ప్రాంతీయుల సమస్యలు తెలుసుకోవడానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అలుపెరగకుండా విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రజా సమస్యలే ధ్యేయంగా పరిష్కారమే మార్గంగా ప్రభుత్వం అం దిస్తున్న అన్ని సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయా లేదా ఇంకేమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేస్తూ మన్య ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుడుతున్నారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమమే ముఖ్య ఉద్దేశ్యంగా భావించి కొండలు గుట్టలు ఎక్కుతూ, వాతా వరణ పరిస్థితులను పక్కన పెడుతూ, ముందుకు సాగుతూ, సమస్యల పరిష్కారానికి నాంది పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, 75సం.ల స్వా తంత్ర భారతదేశంలో అభివృద్ధికి నోచుకోని మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలుగా పేరుగాంచిన అన్ని ప్రాంతాల అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, తూచా తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తూ, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియ జేస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకునుటలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, ప్రజలతో మమేకమై వారి స్థితిగతులను చూస్తూ జీవన విధానాలను పరిశీ లిస్తూ వారితో గడపటం ఎంతో ఆనందదాయకమని ఆమె అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి మూడు సం.లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు కార్యరూపం దాల్చాయని గతంలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి కార్యక్రమాలు చేయటంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధిని అనుసరించిందని అన్నారు. ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో మన రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి ప్రభు త్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రతి పక్షాలు విమర్శలు చేస్తున్నాయని దీనిని ప్రజలందరూ గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, సర్పంచులు, కొర్ర సుభద్ర, కుందేరి రామకృష్ణ, వీరేంద్ర ప్రసాద్, వైస్ సర్పంచ్ రాంబాబు, ఎంపిటీసీలు పసుపులేటి నాగమణి, కృష్ణమూర్తి, రాజులమ్మ, ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, పిఆర్‌జెఈ జ్యోతి బాబు, మండల కార్యదర్శులు, ఆర్ఐలు, వీఆర్వోలు, వైఎస్సార్సీపి మండల నాయకులు వంతల అరుణ్ కుమార్, గిరిప్రసాద్, మజీద్, నూకరాజు, వైఎస్సార్సీపి కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఊట గడ్డను పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే

గూడెంకొత్తవీధి అక్టోబర్ 11 (ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రం సమీప గ్రామమైన పూజారిపాకలు సంస్థ కాలనీ గ్రామంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడప కార్యక్రమానికి విచ్చేసి ఆ గ్రామ సమస్యలపై ఆరా తీశారు. తమ గ్రామంలో మంచినీటి సమస్యను గ్రామస్తులు వివరించగా ఎమ్మెల్యే స్వయంగా ఊటగడ్డను పరిశీలించి గ్రామంలో ఉన్నటువంటి మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు వెంటనే మంచినీటి సౌకర్యం కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అలాగే సిసి రోడ్డు సమస్యను కూడా అధికారులు వెంటనే చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే తమ గ్రామంలో సమస్యను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యేను అభినందించారు.

## డాక్టర్ మహేశ్వరరావుకు ఘన సత్కారం

### గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు కృష్ణప్రసాద్



చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్ 11 (ప్రభాతవార్త

పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పదోన్నతిపై వెళ్తున్న డాక్టర్ డి.మహేశ్వరరావును గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు వనము కృష్ణ, కిట్లంగి ప్రసాద్ పూలమాలతో సత్క రించి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘకాలం అంకితభావంతో పని చేసిన ఏకైక వైద్యాధికారిగా గుర్తింపు పొందారని, ఆయన చేసిన సేవలు మన్య ప్రాంతంలో ప్రతి ఒక్కరికి ఎంతగానో దోహదపడ్డాయని, ఈ ప్రాంతంలో ఎప్పుడు ఏ అవస రం వచ్చినా స్పందించ గలిగే వ్యక్తిగా ప్రతి ఒక్కరి మనసును గెలుచుకున్నారని వారు గుర్తు చేశా రు. ఏ ప్రాంతంలో ఉన్న మీ సేవలు మరింత పటిష్టంగా అమలుచేసి మంచి గుర్తింపు పొందిన డాక్టర్ మహేశ్వరరావు మరెన్నో పదోన్నతులు పొంది మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా గుడివాడ గురునాథరావు జయంతి వేడుకలు

కోటవురట్ల(నర్సీపట్నం) అక్టోబర్11, (ప్రభాతవార్త



మాజీ మంత్రివర్యులు గుడివాడ గురునాధరావు జయంతి సందర్భం గా కోటవురట్ల మండలం కైలాస పట్నం గ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి. గుడివాడ గురు నాథరావు చిత్రపటానికి జెడ్పిటిసి ఉమాదేవి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధబత్తుల సత్తిబాబు, శెట్టి రమణ, చామంతుల శ్రీను, మేడిశెట్టి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## పాతతంగేడులో గడపగడపకు మన ప్రభుత్వం

కోటవురట్ల(నర్సీపట్నం),అక్టోబర్ 11,(ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో పాత తంగేడు గ్రామంలో మంగళవారం గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు ద్వారా పేద ప్రజలందరూ లబ్ధి పొందుతున్నారన్నారు. ఈకార్యక్రమం లో వైస్ ఎంపిపి దత్తుడు బాబు, మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, సర్పంచ్ శివ, సిద్దాబత్తుల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు డిగ్రీ కళాశాల స్థల సమస్య పరిష్కారం

మాడుగుల అక్టోబర్ 11 (ప్రభాతవార్త



మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థల సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. గత కొన్నాళ్లుగా ఈ కళాశాల స్థల సమస్య పరిష్కారం కాకుండా ఉండిపోయింది. భవనాల నిర్మాణానికి కావలసిన నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ అందుకు అవసరమైన ఐదు ఎకరాల స్థలం సేకరణలో ఒడి దుడకులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, తహశీల్దార్ చొరవ, కళాశాల కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కృషి వంటి వాటి మూలంగా కళాశాల భవనాలు నిర్మాణానికి కావలసిన ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతంలో గల ఈ స్థలాన్ని డిగ్రీ కళాశాల భవనాలకు కేటాయించారు. వీటిలో సర్వేనెంబర్ 261లో మూడు ఎకరాల 46 సెంట్లు కొండపోరంబోకు బోకు, సర్వేనెంబర్ 252లో గల ఒక ఎకరా 54 సెంట్లు గ్రామకంఠం భూమి కలిపి 5 ఎకరాలు డిగ్రీ కళాశాల భవనాలు నిర్మాణానికి కేటాయిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్టు కళాశాల కమిటీ చైర్మన్ ఎస్ శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం తెలిపారు. ఇటీవల స్థలాన్ని ఆర్డిఓ పరిశీలించి కలెక్టరుకు నివేదిక అందజేయడం, తదుపరి జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించడం వంటి వాటితో మార్గం సుగమం అయింది. మొత్తం మీద ఎంతోకాలంగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న డిగ్రీ కళాశాల భవనాలు నిర్మాణానికి తగు చర్యలు చేపట్టిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు కళాశాల కమిటీ చైర్మన్ ఎస్.శ్రీనివాసరావుతో పాటు, గ్రామస్తులు కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిని స్వాగతిద్దాం - వికేంద్రీకరణకు మద్దతిద్దాం

## - పేట రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

## - ఉత్తరాంధ్ర వెనుకబడి ఉంది - ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

## - 13న భారీ బైక్ ర్యాలీ - అందరూ భాగస్వాములు కండి

నక్కపల్లి/ఎస్.రాయవరం,అక్టోబర్11,ప్రభాతవార్త:



విశాఖ ఆర్థిక రాజధానిగా తీర్చి దిద్దేందుకు వికేంద్రీకరణలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకునే సాహసోపేతమైన నిర్ణయానికి మద్దతునిస్తూ, అభివృద్ధిని స్వాగతిద్దామని, అందులో భాగంగా మూడు రాజధానులకు మద్దతు పలుకుదామని వక్తలు మనోభావాలను వ్యక్తం చేశారు. పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావు అధ్యక్షతన ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు వద్ద జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వికేంద్రీకరణ మద్దతుపై వక్తలు మాట్లాడారు. ముందుగా శాసన సభ్యులు గొల్లబాబూరావు మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర ప్రాంతం భాగా వెనుకబడిన ప్రాంతమని, అటువంటి సమయంలో ఒక ప్రాంతం అభివృద్ధి నోచుకోకూడదనే ఏకైక లక్ష్యంతో ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వికేంద్రీ కరణలో భాగంగా విశాఖపట్నాన్ని పాలానా రాజధానిగా నిర్ణయించడం స్వాగతిస్తున్నామని అన్నారు. విశాఖ రాజదాని సాధించేంత వరకు అందరూ కలసి కట్టుగా రాజకీయాలకు అతీతంగా చేయిచేయి కలుపుదామని పిలుపునిచ్చారు. ఒక ప్రాంతం అభివృద్ధి జరగడం వల్ల ఆప్రాంత ప్రజలే ఆర్థికంగా ఎదుగుతారే తప్ప, మూడు రాజదానుల వల్ల అన్ని చోట్లా అభివృద్ధి విస్తరించడానికి ఉపయోగపడుతుందని, ఆ దశలో ఉత్తరాంధ్ర ప్రజలు ఎప్పటి నుండో చూస్తున్న అభివృద్ధిని విశాఖ రాజదానిగా



ఉండటం వల్ల ఆ కోరిక తీరుతుందని, వలసలు పూర్తిగా నిర్మూలం అవతాయని, ఇది కోరుకొనే ప్రతీ ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా మద్దతు పలకాలిస్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విశాఖ పరిపాలన రాజదానికి మద్దతుగా ప్రజలందరూ సహకరించాలని, ప్రధానంగా పాయకరావుపేట నియోజకవర్గానికి ఉత్తరాంధ్రలో భాగంగా గేట్‌వే అవుతుందని, 100 కిలోమీటర్ల దూరంలో రాజదానిని చూడగలుగుతామని ఆనందం వ్యక్తం చేశారు. వికేంద్రీకరణకు




మద్దతుగా 13న పాయకరావుపేట నుంచి అడ్డురోడ్డు వరకు జరిగే బైక్ ర్యాలీని ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా విజయవంతం చేయాలని బాబూరావు పిలుపునిచ్చారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో వైద్యులు రాజేష్, మూర్తి, వర్మ, జనార్దన్, ఉపాధ్యాయులు ధర్మారావు, సింహాచలం, జాన్, ప్రసాద్, విశ్రాంతి ఎస్.ఐ శ్రీనివాసరావు, అడ్వకేట్‌లు అంబేద్కర్‌లు మాట్లాడుతూ, విశాఖపట్నం వికేంద్రీకరణలో భాగంగా ఆర్థిక రాజదానిగా తీర్చిదిద్దే విసయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న ఆ నిర్ణయం స్వాగతిస్తున్నామని, ఎమ్మెల్యే బాబూరావు ఆధ్వర్యంలో విశాఖ రాజదానిగా మద్దతు పలుకుతూ చేపట్టే ఆందోళనకు మద్దతుగా పాల్గొంటామని మాట్లాడారు. జిల్లా ఎంఈఓల సంఘం అధ్యక్షులు గాంధీ మాట్లాడుతూ, విశాఖపట్నం రాజదాని అనేది చిరకాల కోరికని, అభివృద్ధికి నోచుకోలేని ప్రాంతమని, అటువంటి ప్రాంతం ఈ ఆర్థిక రాజదాని వలన ఎంతోమంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని, చదువుకున్న ఏ ఒక్క వ్యక్తి నిరాశ చెందడానికి ఉండవని చెబుతూ, సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ మాట్లాడారు. బీజేపీ నాయకులు, అడ్వకేట్ దూళి నూకరాజు మాట్లాడుతూ, పారిశ్రామికంగా వికేంద్రీకరణతో పారిశ్రామిక అభివృద్ధి జరగాలని అన్నారు. సీనియర్‌పాత్రికేయులు కోరాడ చంద్రరావు మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర నడిబొడ్డున ఉన్న విశాఖపట్నం ఆర్థిక రాజదానిగా తయారైతే ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధికి దోహదపడుతుందని, ఆర్థికంగా, రాజకీయంగా ముందుంటుందని, అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని, అభివృద్ధికి నోచుకోని ఉత్తరాంధ్రకు జీవంపోసినట్లవుతుందని, వికేంద్రీకరణపై ప్రజలందరూ ఆలోచించాలని, ఎవరితో విభేదాలు అవసరం లేదని, నాప్రాంతం అభివృద్ధి చెందాలనే ఏకైక లక్ష్యంతో ముందడుగు వేయాలని అన్నారు. ఎమ్మెల్సీ బి.వి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ, విశాఖపట్నం పరిపాలన రాజదానిగా ఆనాడే కాదు ఈ నాడు కూడా వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ముఖ్యమంత్రిగా అమరావతి కర్నూల ప్రాంతంలో ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా అని ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఒక మంచి ఆశయంతో ముందుడుగు వేస్తున్నారని అన్నారు. ఈ రౌండ్ టేబుల్‌సమావేశంలో వైకాపా సీనియర్ నాయకులు దత్తుడు రాజు, వైకాపా నాయకులు ధనిశెట్టిబాబూరావు, గూటూరు శ్రీను, లొడగల చంద్రరావు, దగ్గుపల్లి సాయి, జెడ్పిటిసి లంకా సూరిబాబు, సుందర లత, శ్రీపతిరాజు, పైల రమేస్, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, గొర్ల బాబూరావు, బొల్లం బాబ్జీ లతో పాటు పలువురు పార్టీ నాయకులు, వ్యాపారస్తులు ఉపాధ్యాయులు, పాయకరావుపేట ప్రింట్ అండ్ ఎల్రక్టానిక్‌మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆచంట రామకృష్ణ, బి. శ్రీనివాస్‌కుమార్, బి.సత్యనారాయణ, రాణా, సేనాపతి లోవరాజు, వెలగా లోవరాజులు ఉన్నారు.

### ఈ నాటికి పేటపై చిన్న చూపే - ఎమ్మెల్యే బాబూరావు


పాయకరావుపేట నియోజకవర్గంపై ఈనాటికి చిన్నచూపే కొనసాగుతుందని, 50 ఏళ్ల చరిత్ర కలిగిన తరుణంలో ఈప్రాంతానికి మంత్రి పదవి కూడా దక్కకపోవడం దారుణమని, కానీ మంత్రి పదవి ముఖ్యంకాదని ముఖ్యమంత్రి తీసుకున్న మూడురాజదానుల నిర్ణయం కోసం ఏ త్యాగానికైనా సిద్ధమేనని ఎమ్మెల్యే గొల్లబాబూరావు రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడారు. రాజీనామా తనకు కొత్తకాదని, ఏ క్షనమైనా దేనికైనా సిద్దమేనని, అందుకు తాను ముందుంటానని, వికేంద్రీ కరణ విసయంలో విశాఖపట్నం పరిపాలన రాజదానికి పాయకరావుపేట నియోజకవర్గం గేట్‌వే కాబోతుందని అన్నారు. మంత్రి పదవి వచ్చినా రాకపోయినా పర్వలేదు కాని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకునే విప్లవాత్మక మార్పుల విసయంలో తనకు మద్దతుగా కదులుతామని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షలు నెర్చేందుకు, ఈప్రాంతం అభివృద్ధి చెందేందుకు చివరి శ్వాస వరకు పనిచేస్తానని అన్నారు.

# చురుకుగా పారిశుద్ధ్య పనులు - అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ

నక్కపల్లి,అక్టోబర్11,ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నక్కపల్లి పంచాయితీ పరిధిలో సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఈ.ఓ పి.వి.పి.రాజశేఖర్ పర్యవేక్షణలో చురుకుగా పారిశుద్య పనులు చేపట్టారు. ఏపీ రెసిడెన్షియల్ ,ఎస్టీ కాలనీ, హైస్కూల్, తదితర



ప్రాంతాలోల పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగించారు. చురుకుగా జరుగుతున్న పనులను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పర్యవేక్షించారు. ఎక్కడా కూడా చెత్త కనబడకుండా ప్రజల ఆరోగ్యాలు దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు పారిశుద్య పనులు సక్రమంగా



నిర్వహించాలని చెప్పగా, ఉపసర్పంచ్ వీసం రాజు వార్డుల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పారిశుద్యపనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పంచాయితీ స్పందిస్తున్న తీరుపై వారిని అభినందించారు. ఇదిలా ఉండగా ఎస్టీకాలనీలో ఉన్న అ ంగన్వాడీ కేంద్రాన్ని



ఎండిఓ సీతారామరాజు తనిఖీ చేయగా, కేంద్ర నిర్వాహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పర్యవేక్షణ సక్రమంగా లేదని, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈఓఆర్‌డి వెంకట నారాయణ, కుమారస్వామి, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కొల్నాటి దుర్గాప్రసాద్, అల్లాడ కొండబాబు, కర్రి బాబ్జీ, కొల్నాటి నానాజీ ఉన్నారు.

# విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదనే కుట్రలు

7వ పేజీ తరువాయి

తీసుకోలేదు కాబట్టే తాము నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా భూములు విషయంపై, ఇతర విషయాలపై వైసీపీ పార్టీని దురుద్దేశంతో టీడీపీ అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తుందని, విశాఖ రాజధాని ఏర్పాటు కాకూడదనే ఈ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. టీడీపీ దాని అనుకూల శ్రేణులు ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కార్యక్రమం చేపడుతున్నారని, అమరావతిలో భూములు ద్వారా లక్షల కోట్లు సంపాదించాలని వారు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. దసపల్లా భూములపై అనేక రాతలు రాస్తూ విజయసాయిరెడ్డి సమాధానం చెప్పాలంటున్నారని, ఆ భూములపై యాజమానులు, బిల్డర్లు ఇప్పటికే సమాధానం ఇచ్చారని స్పష్టం చేశారు. దసపల్లా భూములపై వంద కేసులు ఉన్నాయని, అధికారులపై కోర్టు ధిక్కారణ కేసులున్నాయని, అందుచేతనే ప్రభుత్వ పరంగా 22ఎ నుంచి తీసే చర్య తీసుకున్నామని ఆయన వివరించారు.

### మీడియా రంగంలోకి నేను వస్తున్నా...

మీడియా రంగంలోకి త్వరలో వస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఛానెల్ పెడతున్నానని, ఇంకా పత్రికను కూడా పెడతానని, అవసరమనుకుంటే రియల్ ఎస్టేట్ రంగంలోకి కూడా దిగుతానని ఆయన స్పష్టం చేశారు. ఏ మీడియా వుందని మిడిసిపడుతున్నారో.. అదే మీడియా రంగంలోకి వస్తానని ఆయన వివరించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, అనకాపల్లి ఎంపీ సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, అదీప్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు పేకలో జోకర్ పవన్‌కళ్యాణ్

7వ పేజీ తరువాయి

పవన్‌కళ్యాణ్‌కు ఉత్తరాంధ్ర ప్రజలు కష్టాలు ఎలా ఏ విధంగా తెలుస్తాయని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు డైరెక్షన్‌లో పనిచేస్తున్న పవన్‌కళ్యాణ్‌కు ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటుందని తాము భావించడం లేదని ఆయన అన్నారు. రాజధాని విషయమై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 జిల్లాలనూ ఒక్కో రాజధానిగా చేయండని సలహా ఇచ్చారని, ఆయనకు రాష్ట్రంలో 26 జిల్లాలు ఉన్నాయని విషయం తెలియకపోవడం శోచనీయమని అందుకే ఆయనను అజ్ఞాతవాసి అనేకన్నా అజ్ఞాతవాసి అంటే మేలని అమర్నాథ్ అభిప్రాయపడ్డారు. జనవాణి సాకు చెప్పుకుని విశాఖ వస్తున్న పవన్‌కళ్యాణ్, వికేంద్రీకరణపై తన వాణి ఏమిటో స్పష్టం చేయాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజలు మీ జనవాణికి వచ్చి మిమ్మల్ని ప్రశ్నిస్తారని ఆయన చెప్పారు. బాబు వెనుక పిల్లిలా తిరిగే పవన్‌కు గర్జన గురించి ఏం తెలుసని అమర్నాథ్ ప్రశ్నించారు. సినిమాలో వచ్చే రెమ్యూనిరేషన్ ఎక్కువగా ఉందని, అందుకే పవన్‌కళ్యాణ్ సినిమా కాల్షీట్ల కన్నా చంద్రబాబు కాల్షీట్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మూడు ప్రాంతాలకు మంచి జరగాలన్న నినాదం, విధానంతో మేం ముందుకు వెళ్తున్నామని ఎవరు ఎన్ని అడ్డంకులు కల్పించినా మేం వెనక్కి తగ్గేది లేదని అమర్నాథ్ స్పష్టం చేశారు. పవన్‌కళ్యాణ్ విశాఖ వచ్చి ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా మాట్లాడితే సహించబోమని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు మనోభావాలను గుర్తించి ఇప్పటికైనా పవన్‌కళ్యాణ్ తన పర్యటనను వాయిదా వేసుకోవడం మంచిది అని అమర్నాథ్ హితవు పలికారు. ఆయన చేసే ప్రసంగాలకు బయపడిపోయేదే లేదు కాని ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతీయవద్దు అని హితవు పలికామని వివరించారు.

# జేసి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెలలో నిర్వహించనున్న విశాఖ గర్జన విజయవంతం చేయాలి

అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 15న నిర్వహించనున్న విశాఖ గర్జన విజయవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి విశాఖ జిల్లా వైఎస్సార్‌సిపి ప్రెసిడెంట్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు పిలుపు నిచ్చారు. విశాఖ సిటీ పార్టీ ఆఫీసు నందు సీనియర్ నాయకులు, జిల్లా మహిళా సంఘాలు, యువజన సంఘాలతో సమావేశం నిర్వహించారు.

# జాతీయ ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు

7వ పేజీ తరువాయి

కార్యక్రమంలో భాగంగా కమిషన్ చైర్మన్ మంగళవారం జిల్లాలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎం.ఎల్.ఎస్ గోదాములో పాటు వివిధ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ చేశారు. ముందుగా మర్రిపాలెంలోని ఎంఎల్ఎస్ గోదామును తనిఖీ చేశారు. గోదాములోని బియ్యం, పంచదార, కందిపప్పు బస్తాలను పరిశీలించి నిల్వల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంచరపాలెం, కప్పరాడలో ప్రాథమిక పాఠశాలు సందర్శించారు. విద్యార్థుల హాజరు బుక్ తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం పంపిణీ చేస్తున్న భోజన పదార్థాలు పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా అక్షయపాత్ర పౌండేషన్ సందర్శించారు. అనంతరం ఆర్‌పి పేట, అప్పన్నపాలెం, శ్రీకృష్ణాపురంలో గల అంగన్వాడీ కేంద్రాలు సందర్శించారు. అక్కడి పిల్లల కోసం అందించే పౌష్టిక ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు గుడ్డు అందుతున్నది లేనిదీ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. వేపగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేసి విద్యార్థులహాజరు బుక్ పరిశీలించారు. అదేవిధంగా చినగదిలి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసి విద్యార్థుల హాజరు బుక్ పరిశీలించారు. అనంతరం ఆయన పాత పోస్టు ఆఫీసు వద్ద గల బాలికల బిసి వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో బాలికలకు ప్రభుత్వ మెను ప్రకారం భోజన ఏర్పాట్లు జరుగుతున్నాదీ లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతిరోజు నిర్ణీత సమయానికి ఆహారం అందుతున్నదీ లేనిది, సెక్యూరిటీ ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. భోజన ఏర్పాట్లలో లోటుపాట్లు ఉంటే వాట్సాప్ నెంబరు 9490551117 నెంబరుకు సమాచారం అందించాలని ఆయన విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, డి.కాంతారావు, జిల్లా విద్యాశాఖాధికారిణి, చంద్రకళ, డిఎస్ఓ జి.సూర్యప్రకాష్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సానుకూల ధృక్పదంతో వత్తిడుల దూరం

## గీతం వెబ్‌నార్‌లో ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ నిపుణుడు

రుషికొండ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

సానుకూల ధృక్పదంతో (పాజిటివ్ థింకింగ్) ప్రతి సమస్యను పరిష్కరించుకోగలిగితే మానసిక వత్తిడుల నుంచి తేలికగా బయటపడవచ్చునని యు.కె లోని ఆక్స్‌ఫర్డ్ బ్రూక్స్ విశ్వవిద్యాలయం మానసిక శాస్త్ర నిపుణుడు డాక్టర సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ షోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం మంగళవారం నిర్వహించిన వెబ్‌నార్‌లో ఆయన ప్రసంగించారు. వత్తిడిలో ఉన్నప్పుడు స్త్రీల కంటే పురుషులలో భృావోద్వేగాలు ఎక్కువగా బయటపడతాయని ఆయన పేర్కొన్నారు. స్త్రీల లాగా భావోద్వేగాలను అణచుకోవడం పురుషులకు సాధ్యం కాదన్నారు. సంతోషమయంగా జీవితాన్ని గడపడం అలవాటు చేసుకోవడం ఒక కళగా ప్రతి ఒక్కరు సాధన చేయాలని సూచించారు. కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి నళిని అధ్యక్షత వహించగా అప్లైడ్ సైకాలజీ విభాగం అధిపతి డాక్టర్ కె సునీత సంధానకర్తగా వ్యవహరించారు.

# విద్యార్థుల ర్యాలీ

నక్కపల్లి, అక్టోబర్11,ప్రభాతవార్త:




అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో బాలికల చదువులో ప్రోత్సహించాలని, లింగ వివక్షత చూపకూడదని, బాల్య వివాహాలను నిర్మూలించాలని, స్త్రీలలో అక్షరాస్యత పెంచాలని మండలంలోని డిఎల్‌పురంలో అవగాహణ ర్యాలీ నిర్వహించారు. రవింద్రనాధ్ ఠాగూర్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏడిద వెంకట రమణ, ఉపాధ్యాయులు నిర్వహించిన పోటీలకు బహుమతులు అందజేశారు. స్కూల్ ఛైర్మన్ ప్రసాదుల శ్రీను, ఉపాధ్యాయులు అరుణ, శివజ్యోతి, జాలాద్రి, లక్ష్మీ, పి.డి. కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నక్కపల్లి, అక్టోబర్11,ప్రభాతవార్త:

ఇటీవల ప్రమాదంలో మరణించిన కొబ్బరిపీచు కార్మికుడు కుటుంబానికి ఆ సంఘం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని అమలాపురానికి చెందిన కొబ్బరిపీచు కార్మికుడు మేడిశెట్టి సింహాద్రి మరణించిన విషయం తెలసినదే. ఈమేరకు ఆకుటుంబాన్ని సింహాద్రి కొబ్బరి దింపు కార్మికుల జిల్లా సంక్షేమ సంఘం పరామర్శించి, హెల్ప్ గ్రూప్ తరుపున కాళ్ళ రాజేష్ చేతులమీదుగా 12వేలరూపాయల నగదును కుటుంబానికి అందజేశారు. సంఘ అధ్యక్షులు జి. పాండు రంగ దుంగా అప్పలరాజు, గెద్దాడ దుర్గారావు, దమ్ము కొండలరావు, మేడిశెట్టి పట్టాలు, కోశెట్టి లోవరాజులు మాట్లాడుతూ, ప్రభుత్వం కొబ్బరి దింపు కార్మికులను ఆదుకోవాలని, ప్రమాదంలో మరణిస్తే 10లక్షలు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు.

# 204 కేజీల గంజాయి పట్టివేత



నర్సీపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

నర్సీపట్నం టౌన్ పిఎస్‌లో మంగళవారం సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేద్ మండలం నిజామాపేటకు చెందిన కెతవాథ్ విజయకుమార్ ఉర్ఫ్ చిన్న పండ్యా నాయక్, కడవత్ క్రాంతికుమార్ ఉర్ఫ్ సాయిలు 4964 ఇండికా కారులో 204కే.జీల గంజాయిని చింతపల్లి ఏరియా నుండి సంగారెడ్డి తరలిస్తుండగా పట్టుబడ్డారని వారిని రిమాండుకు తరలించడమైనదని కేసు దర్యాప్తులో ఉందని నర్సీపట్నం టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.గణేష్ తెలిపారు.

# వికేంద్రీకరణాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు : వైకాపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు

చింతపల్లి(నర్సీపట్నం)అక్టోబర్11 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పరిపాలన వికేంద్రీకరణాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారని వైకాపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరాజు వెంకటలక్ష్మి అన్నారు. ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్, కర్నూల్‌లో న్యాయ రాజధానిగా, అమరావతిని పరిపాలన రాజధానిగా ఏకకాలంలో అభివృద్ధి పరచాలని లక్ష్యంతో వైకాపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజలంతా మద్దతు పలకాలని ఆమె కోరారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చింతపల్లి గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు పాదాలు చెంత 108 కొబ్బరికాయలు కొట్టారు. ఏకకాలంలో 26 జిల్లాల అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని, అదే క్రమంలో గిరిజన ప్రాంతం కూడా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మాజీ వైస్ ఎంపిపి బూసరి కృష్ణా రావు, ఉమా, కొకోఫోన్ కరాటే మాస్టర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

మాడుగుల, అక్టోబర్ 11 ప్రభాతవార్త



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అంత సీజనల్ వ్యాధుల పట్ల ఉండాలని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ ఆదేశించారు. మంగళవారం మాడుగుల మండలం కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన సిబ్బందికి వైద్యాధికారులకు సూచనలు చేస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో సరైన సేవలు అందాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తదుపరి వార్డులను ఆపరేషన్ థియేటర్, ప్రసూతి థియేటర్, ఓపి, ల్యాబ్, ఫార్మసీ తదితర వాటిని పరిశీలించి ఎప్పుడు కూడా ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు డాక్టర్ మాలనాయుడు డాక్టర్ నాగదివ్యా, సూపర్‌వైజర్ ప్రసాద్, హెచ్‌వి హేమలత తదితరులతో చర్చించారు.

# యుద్ధ ప్రాతిపదికన భూ రీ సర్వే కార్యక్రమం

మాడుగుల, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మాడుగుల మండలంలో భూరీ సర్వే కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన జరుగుతుంది. రాత్రి పగలు కూడా అధికారులు వీఆర్వోలు కార్యాలయంలో మకాం వేసి రీ సర్వే పనులు తృప్తిగా చేస్తున్నారు. మాడుగుల మండలంలో మొత్తం 53 రెవెన్యూ గ్రామాలు ఉండగా ప్రస్తుతం జి.అగ్రహారం, లక్ష్మీపురం, విజెపురం, వీరవెల్లి, జంపిన, గాదిరాయి గ్రామంలో భూ రీ సర్వే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తహశీల్దార్ పివి రత్నం, ఉప తహశీల్దార్ సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చీడికాడ మండల ఉప తహశీల్దార్ ప్రసాద్‌ని ఈ భూ రీ సర్వే కార్యక్రమానికి ఇన్‌చార్జిగా నియమించడంతో ఆయన ఆధ్వర్యంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఏలు సర్వే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆర్ఐ ఎడ్ల వెంకటేష్ వీఆర్వో కావాల్సిన సలహాలు సూచనలు అందిస్తున్నారని అయితే ఈ భూరీ సర్వే మూలంగా సిబ్బంది ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం అవుతుంది.

# నేడు సత్యసాయి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మాడుగుల అక్టోబర్ 11 ప్రభాతవార్త

మాడుగుల మోదమాంబ కాలనీలో ఉన్న శ్రీ సత్య సాయి బాబా మందిరం ఏడవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించినట్టు సత్య సేవ సమితి మంగళవారం తెలిపింది. ఉదయం ఐదున్నర గంటలకు సుప్రభాత సేవ, అనంతరం నగర్ సంకీర్తన, తదుపరి సత్య సాయి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అలాగే సాయంత్రం స్వామివారికి నామ సంకీర్తన ప్రత్యేక పూజలు నిర్వహించడం నందున భక్తులందరూ విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుతున్నారు.

# ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు వేయండి

మాడుగుల అక్టోబర్ 11 ప్రభాతవార్త



పశువుల్లో ముద్ద చర్మవ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ప్రారంభించాలని మాడుగుల ప్రాంతీయ పశువైద్యాల సహాయ సంచాలకులు డాక్టర్ వీ చిట్టి నాయుడు పశు వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన కోడూరు పశు వైద్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి ఆసుపత్రిలో జరుగుతున్న కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముద్ద చర్మ వ్యాధి నిరోధక టేకాలు మేడంతో పాటు సంపూర్ణ మిశ్రమ దాన పథకం, గడ్డి విత్తనాలు, పసు మత్య దర్శిని సంచిక గురించి రైతులను తెలియజేసి ఆసక్తి గల రైతుల పేర్లు నమోదు చేయాలన్నారు. అలాగే అత్యవసర మసి చికిత్స కోసం 1962 సంచార పశు వైద్య సేవ వాహనం గురించి కూడా రైతులకు తెలియజేయాలన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం


పీఎం పాలెం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



జిల్లా వైద్యాధికారి డా.కె.విజయలక్ష్మి ఆదేశానుసారం మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో గల స్కూల్స్‌లో బాలికల హక్కులు, లింగనిర్ధారణ వాటిమీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎంసి గవర్నమెంట్ హైస్కూల్ సీతమ్మధారలో డిఇఓ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికల దినోత్సవం ప్రతీ సం. అక్టోబర్ 11న జరుపుకొనుటకు కారణం ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవానికి పోరాటం చేసిన అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్ వెల్ట్ పుట్టినరోజున కావడం అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం అక్టోబర్ 11న ప్రతీ సం. జరుపుకోవడం జరుగుతుందని డా.సమతా మాట్లాడుతూ బాలికలు, బాలురు అనే లింగనిర్ధారణ ఉండకూడదని కష్టపడి చదివితే అందరూ సమానమేనని ఆమె తెలిపారు.

# పరిపాలన రాజధాని విశాఖ కావాలంటూ దక్షిణంలో పాదయాత్ర

విశాఖపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



విశాఖపట్నం పరిపాలన రాజధాని కావాలని మంగళవారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జగదాంబ జంక్షన్ నుంచి పాతపోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖను వ్యతిరేకిస్తే చరిత్ర హీనులవుతారని, విశాఖలో రాజధాని ఏర్పాటు విషయంలో వెనక్కు ఏమాత్రం తగ్గేదే లేదని ఆయన వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. పాలనా రాజధానిగా విశాఖ ఏర్పడితే తక్కువ ఖర్చుతోనే అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, విశాఖ నగర మేయర్ గొలగాని వెంకట హరికుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, ద్రోణంరాజు శ్రీవాత్సవ్, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, జీవిఎంసీ కార్పొరేటర్లు, వార్డు ప్రెసిడెంట్లు, స్టేట్ వివిధ శాఖల డైరెక్టర్లు, స్టేట్, జిల్లా సీనియర్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఆమోదంతో డాక్టర్ ఎండి నాయక్‌కు పిసిఎండి పదవి

## - ఆదేశాలు జారీ చేసిన రైల్వే బోర్డు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎండి.నాయక్‌కు ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ ఆమోదముద్ర వేశారు. రైల్వే జోన్‌లో హైయర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్‌లో మెడికల్ డైరెక్టర్‌గా పనిచేస్తునే, మరోపక్క, గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాయక్‌కు రైల్వే వైద్య విభాగంలో శిఖాగ్రమైన పిసిఎండిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ పంపిన ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ ఆమోదం తెలపడంతో డాక్టర్ నాయక్‌కు పిసిఎండిగా పదోన్నతి కల్పించి సదరన్ రైల్వేలో పోస్టింగ్ కల్పించారు. ఈ మేరకు రైల్వే బోర్డు ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం ప్రత్యేక డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పిసిఎండి డాక్టర్ నాయక్ నేపథ్యం : దక్షిణాదిలో ప్రారంభమైన తొలి రైల్వే స్టేషన్ రాయపురం సమీపంలోని పెద్దబిడిగి గ్రామంలో మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1969లో వారి కుటుంబం నాటి కడప జిల్లాలోని నందలూరు (నాగిరెడ్డిపల్లి)కి నివాసం మార్చారు. అక్కడ ఉంటునే ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం, ఎంబిబిఎస్, డిటిడిసి కోర్సులు పూర్తి చేసి 1986/87లో రైల్వే వైద్య విభాగంలో ఎడిఎంఒగా సర్వీసులో చేరారు. 1991లో డిఎంఒగా పదోన్నతిపై విజయవాడ డివిజన్‌కు బదిలీ అయ్యారు. 1992-94 మధ్య కాకినాడలో రంగరాయ ప్రభుత్వ వైద్య కళాశాలలో సర్జన్ పిజి కోర్సు పూర్తి చేసి 1994లో గుంతకల్లు డివిజన్ రైల్వే ఆసుపత్రిలో జనరల్ సర్జన్‌గా బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి అదనపు సిఎంఎస్‌గా 2015 వరకు పనిచేశారు. ఈ సమయంలో గుంతకల్లు రైల్వే డివిజనల్ ఆసుపత్రిలో దాదాపుగా 8 వైద్య విభాగాలలో తీవ్రమైన కొరత ఉన్నప్పటికీ తన అపారమైన అనుభవంతో అన్ని తానై రైల్వే సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్యం, సంక్షేమానికి విశేష కృషి చేశారు. అసలే 8 విభాగాలకు వైద్యులు లేక ఎలాగో అలా నెట్టుకొస్తున్న పరిస్థితుల్లో డాక్టర్ నాయక్‌ను సిఎంఎస్‌గా పదోన్నతిపై నాందేడ్ డివిజన్‌కు బదిలీ చేశారు. ఈ సమయంలో రైల్వే సిబ్బంది చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలువురి ప్రాణాలు కోల్పోయారు. వైద్యులు, పేషంట్లు లేక ఆర్థో, చిల్డ్రన్, ఫీమెల్ సర్జికల్ తదితర వార్డులను మూసివేశారు. 2016 సికింద్రాబాద్‌లోని లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రిలో చీఫ్ సర్జన్‌గా బదిలీ అయ్యారు.

2018 ఆగస్టులో గుంతకల్లు సిఎంఎస్‌గా బదిలీపై విచ్చేసి ఈ ఏడాది ఆగస్టు వరకు పని చేస్తూ దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా సికింద్రాబాద్‌కు బదిలీ అయ్యారు. ఓ పక్క మెడికల్ డైరెక్టర్‌గా, మరో పక్క గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సిఎంఎస్‌గా అదనపు విధులు హై, బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం డాక్టర్.నాయక్ సేవలను గుర్తించి పిసిఎండిగా పదోన్నతి కల్పించి సదరన్ రైల్వే జోన్‌కు నియమించింది.



# 'పంచారామాలు అభిషేక ద్రవ్యాల' అంశంపై విశాఖ శారద పీఠాధిపతి సారధ్యంలో సమీక్ష

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 11 ప్రభాతవార్త:** విశాఖ శారదపీఠాధిపతి సారధ్యంలో పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి 'పంచారామాలు-అభిషేక ద్రవ్యాల' అనే అంశంపై మంగళవారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా స్వామి కీలక అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశానికి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, ఇతర అర్చకులు, వేదపండితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి ఉపదేశమిస్తూ లింగాలను' కాపాడుకోవాల్సిన బాధ్యత అర్చకులపై ఉందన్నారు. అర్చకుల సమస్యలపై స్పందించుటకు ఎప్పుడూ శారదపీఠం అందుబాటులో ఉందన్నారు. వత్తిడులకు లొంగక అర్చకులు సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుటకు వెనుకాడకూడదన్నారు. ఆలయాల్లో పూరాతన సంప్రదాయాలకు పెద్ద పీట వేయాలన్నారు. నేడు భక్తుల్లో భక్తి భావం పెరిగిందన్నారు. లింగాలను కాపాడుకొనుటకు వెండి బంగారు ఆభరణాలతో బంధించకూడదన్నారు. సంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించాలని సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లాంలోని పరశురామేశ్వరాలయం పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉండేదని 2003లో చంద్రబాబునాయుడు హయాంలో పురావస్తు శాఖ సారధ్యంలో ఆలయంను మరమ్మత్తు పేరుతో చర్యలు తతీసుకుంటే యాసిడ్‌ల ప్రభావంతో అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటిలో 6గురు మృతి చెందారు. ఇక పంచారాల్లో శ్రీకాళహస్తి ఆలయంలో లా ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహించలేము. పంచారామాల్లో అలా చేయలేము. కాబట్టి సంప్రదాయాలు కాపడటానికి ధర్మపరిరక్షణ, మానవజాతి మనుగడ, ప్రస్తుత జీవన విధానంలో మార్పులు వచ్చాయి. స్వయంభువు లింగాలనుకాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీశైలంలో గతంలో లింగాన్ని కాపాడుకొనుటకు నాణేములతో రక్షించుటకు నిర్ణయించారు. తర్జన భర్జనల తరువాత ఓ నిర్ణయానికి వచ్చారు. దానికి అప్పటి దేవాదాయశాఖ అధికారి ఆజాద్ కకూడా అంగీకరించారు. కానీ దానిని అక్కడి అర్చకులు రాజకీయం చేసారు. దాంతో తమ ప్రతిపాదన మూలపడింది. దాని వల్ల ధర్మానికి లింగానికి నష్టం వాటిల్లింది. అలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలి. లింగాల రక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని స్వామి అన్నారు. పాత తరానికి సంప్రదాయాలు, వివరాలు తెలుసు కాబట్టి వారికి అవగాహన ఉంటుంది. సంప్రదాయాలు, సిద్దాంతాలకు కట్టుబడి ఉండాలి. ఏ సమయంలో అంటే ఆ సమయంలో అభిషేకాలు జరపరాదని సూచించారు. ఎవరైన రాజకీయ పలుకుబడిని ఉపయోగించితాము తెచ్చిన పాలతోనే అభిషేకం చేయాలంటే అర్చకులు సంప్రదాయాలకు విరుద్దంగా చేయకూడదు. అక్కడి సంప్రదాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంప్రదాయాలకు సంబంధించి అర్చకులు ఎవ్వరికి భయపడకూడదు. అర్చకులకు మద్దతు శారదపీఠం ఉంటుంది. కాబట్టి సంప్రదాయాలు కాడండి అని స్వామి పిలుపు నిచ్చారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు: శారదపీఠం పీఠాదిపతులు ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఇఓ వికె సాగర్‌బాబు, అర్చకులు, వేదపండితులు హాజరయ్యారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను పీఠాధిపతికి అందించారు. ఆలయం నుంచి ఉప ప్రధానార్చకులు సంబందం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, వేదపండితులు సురేష్‌వైదీశ్వర, కృష్ణమూర్తి గురుకుల్, దక్షిణామూర్తి తదితరులు హాజరయ్యారు.

# ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీంను పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

## రాష్ట్ర జెఎసి అమరావతి నాయకులు బొప్పరాజు, వైవి రావు

**సచివాలయం. అక్టోబర్ 11. ప్రభాతవార్త.** ఉద్యోగులకు మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను పొడిగిస్తూ 11.10.2022న ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఏపీ జెఏసీ అమరావతి పక్షాన బొప్పరాజు మరియు వైవీ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లుకు సంబంధించి వైద్య ఖర్చులు తిరిగి చెల్లించే మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్ 31.07.2022తో కాలపరిమితి ముగిసింది. రీయంబర్స్‌మెంట్ కొనసాగింపు ఉత్తర్వులు 1.08.2022 నుండి లేనందున నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకున్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారన్నారు. దీంతో మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, గ్రూపు ఆఫ్ మినిస్టర్స్‌ని, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, ఈహెచ్ఎస్ సీఈఓ లను కలిసి తక్షణమే మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఏపీ జెఏసీ అమరావతి పక్షాన కోరడం జరిగిందన్నారు. మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని 11.10.2022న ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రతి సారి ఉద్యోగులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రస్తుతం ఇచ్చిన 31.03.2023 గడుపు తేది ముగిసే లోపు మరలా మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మెడికల్ రీయంబర్స్‌మెంట్ కొనసాగింపు ఉత్తర్వులు కొరకు ఎదురు చుస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు వెంటనే ప్రభుత్వం ఆమోదం కొరకు క్లైమ్ ప్రధానంగా 1.08.2022 తరువాత వైద్యం చేయించుకున్న ఉద్యోగులు వారి బిల్లులు ప్రొసెస్ చేసుకోవాలని ఏపీ జెఏసీ అమరావతి పక్షాన బొప్పరాజు మరియు వైవీ రావు కోరారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో బ్యాంకుల తోడ్పాటు అభినందనీయం

## ఎస్ఎల్‌బిసి సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

**సచివాలయం, అక్టోబర్11, ప్రభాతవార్త:** రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో బ్యాంకులు అందిస్తున్న సహకారం అభినందనీయమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ రెడ్డి మంగళవారం సచివాలయంలో జరిగిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకుల రుణ ప్రణాళిక వివిధ బ్యాంకులు సాధించిన ప్రగతి, సాధించిన లక్ష్యాలను సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తుందని.. రైతులకు పంట రుణాలు, కౌలు రైతులకు రుణాలు అందించాలని కోరారు.

పారిశ్రామికవేత్తను ప్రోత్సహించేందుకు, టిడ్కొ గృహాల లబ్ధిదారులకు రుణాలు అందించాలన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల రుణ ప్రణాళిక మొత్తం రూ.3,19,480 కోట్లు అందించాలన్నారు. వ్యవసాయానికి రూ. 1,64,000 కోట్లు అందించాల్సి ఉండగా రూ.53 వేల కోట్లు మాత్రమే అందించారన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకునే బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో బ్యాంకుల సహకారం అందిస్తుందని అభినందించారు.

ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో తగిన సహకారం అందించడం ద్వారా ఉపాధికి మార్గం సులభం అవుతుందని ఈ దిశగా బ్యాంకర్లు ఆలోచించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, ఆప్కాబ్ ఎండీ ఆర్ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

# దాగుడుమూతలు ఆడుతున్న బిజెపి, టిఆర్ఎస్

**కాంగ్రెస్ పార్టీ గెలవకూడదదని కుట్ర: ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు రెండు దాగుడు మూతలు ఆడుతున్నాయంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిని పాల్వాయి స్రవంతిని అధిష్టానం నియమించిందన్నారు. అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని, తాను కూడా ప్రచారంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి గురించి మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందరికి తెలుసునన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయం, చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు తెలియాలన్నారు. అనుకోకుండా ఉప ఎన్నిక వచ్చిందన్నారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవకుండా కుట్ర చేస్తున్నారన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ఒక రాజకీయ చీకటి వ్యవమారం నడుస్తుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు.

ఇది కెసిఆర్, మోడి, అమిత్ షా మధ్య జరుగుతున్న వ్యవహారం అన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసిన క్షణాల్లోనే ఆమోదించడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ వంద కోట్లు, బిజెపి వంద కోట్లు సిద్ద ంచేసుకున్నాయన్నారు. టిఆర్ఎస్, బిజెపి దగ్గర ఉన్న డబ్బు వాళ్ల సంపాదించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వద్ద డబ్బుల లేదనాన్నరు. ఇలా వందల కోట్లు ఖర్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో లేదన్నారు. ఉపాధి హామి ద్వారా పని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పది రోజుల్లో విపరీతంగా డబ్బులు పంచుతున్నారన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కెసిఆర్‌ది, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాని మోడి డైరక్షన్‌లో పనిచేస్తుందన్నారు. టిఆర్ఎస్, బిజెపి వాళ్ల దగ్గర డబ్బులు తీసుకుని కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. బిజెపి, టిఆర్ఎస్ దగ్గర నోట్లు ముద్రించే మిషన్‌లు ఉన్నాయా? అవి ప్రజల సొమ్ము అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ్ముడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు, అందుకే రాలేకపోవచ్చు అన్నారు. ప్రచారానికి రాను అని అదిష్ఠానానికి ఆయన ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. ఒక్క కుటుంబంలో రెండు, మూడు పార్టీలు ఉన్న సందర్భాలు ఉన్నాయన్నారు.

చండూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం తగుల బెట్టడంలతో ఇద్దరి చేయి ఉందన్నారు. కెసిఆర్ దగ్గర రాష్ట్ర, బిజెపి దగ్గర కేంద్ర పోలీసులు ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర పోలీసులు డమ్మీ అని కార్యాలయం తగుల బెట్టారన్నారు. పోలీసుల్లో కొందరు టిఆర్ఎస్, బిజెపి కార్యాకర్తలు గుండాలుగా మారి దాడులు చేయిస్తున్నారన్నారు. అధికారంలో ఎవరు ఉంటే వాళ్ల మాటే పోలీసులు వినాలన్నారు. పోలీసులు కూడా ఇంత నీచమైన పరిస్తితుల్లో ఉండవచ్చునన్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఇవన్ని చేయిస్తారన్నారు. కాంగ్రెస్ కార్యాలయం తగలబెట్టడంలో పోలీసులు ప్రమేయం ఉందన్నారు. డిజిపి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరిని వదలం అన్నారు.

# ట్రాఫిక్ పోలీసు అధికారులతో కొత్వాల్ భేటీ

## కొత్త నియమాల అమలుకు అందరు కృషి చేయాలని ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** జంట నగరాలలో కొత్తగా అమల్లోకి తెచ్చిన ట్రాఫిక్ నియమాల అమలుకు సంబంధించి సిటీ కొత్వాల్ నగర ట్రాఫిక్ పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షించారు. పబ్లిక్‌గార్డెన్స్ వద్ద గల ట్రాఫిక్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ సమావేశంలో కొత్త నియమాల అమలు తీరుతెన్నులను ఆయన ఈ సందర్భంగా సమీక్షించడంతో పాటు ట్రాఫిక్ పోలీసు అధికారులకు అనేక అంశాల పై దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ పోలీసు అధికారుల విధులు కఠినంగా వుంటాయని, ఇదే సమయంలో అనేక సవాళ్లతో కూడుకుని వుంటుందని, ఈ క్రమంలోనే ఒత్తిళ్లు తలెత్తుతాయని ఆయన అన్నారు. కొత్తగా అమల్లోకి తెచ్చిన రోప్ నియమాలు కచ్చితంగా అమలు కావాల్సిందేనని, సిటీ ట్రాఫిక్ వ్యవస్థను దారిలోకి తేవాల్సిందేనని, ఈ విషయంలో ఎలాంటి మొహమాటం పనికిరాదని, అందరు సమిష్టిగా కృషిచేసి ఫలి తాలను రాబట్టాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనదారులు కచ్చితంగా గీత దాటకుం డా చూడాలని, ఇదే సమయంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ విషయంలో కఠినంగా వుండాల ని ఆయన కోరారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణ విషయంలో కఠినంగా వుండాలని, పాదచారుల కోసం నిర్మించిన వీటిని కచ్చితంగా వారికోసమే వుండేలా చూడాలని, ఈ సందర్భంగా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దని ఆయన ఆదేశించారు. ప్రతిరోజూ ఆయా ప్రాంతాలలోని జంక్షన్లను అధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి, వాస్తవాలను తెలుసుకుని వీలునుబట్టి మార్పులు చేర్పులు చేయాలని ఆయన సూచించారు.

ఫ్రీ లెఫ్ట్ విధానాన్ని కూడా కఠినంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజల ను ఇబ్బందులకు గురిచేయరాదని, వాహనదారులతో గౌరవంగా మెలగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్, డిసిపిలు ప్రకాష్ రెడ్డి, కరుణాకర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో కొత్వాల్ ఆనంద్ గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థ (టిటిఐ)ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను ఆయన నేరుగా చూశారు. దీంతో పాటు మందుబాబులకు అక్కడి అధికారులు ఇస్తున్న కౌన్సిలింగ్‌ను పరిశీలించారు.



ట్రాఫిక్ పోలీసు అధికారులతో జరిగిన భేటీలో కొత్త నియమాలకు సంబంధించిన పోస్టర్‌ను చూపుతున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ సహా ఇతర అధికారులున్నారు

# 'మా హక్కులు, మా భవిష్యత్' నినాదంతో పురోగమించాలి

## బాలికలకు మహిళా, శిశు సంక్షేమ మంత్రి సత్యవతిరాథోడ్ హితవు



**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** 'మా హక్కులు, మా భవిష్యత్' అనే నినాదంతో భవిష్యత్‌లో బాలికలు ముందుకు పయనించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భగా మంగళవారం హైదరాబాద్‌లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో శిశువిహార్‌లో బాలికలకు డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్లలు సగర్వంగా తలెత్తుకునేలా చేశారన్నారు. తమ ప్రభుత్వం ఆడపిల్లలకు అన్ని విధాలుగాను అండగా నిలిచిందని చెప్పారు. గర్భం దాల్చినప్పటి ఉండి పిల్లలు పుట్టి, వారికి వివాహం చేసేంత వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టే ఉద్దేశ్యంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తీసుకొచ్చామని, దీంతో 18 ఏళ్ల నిండితేనే పెళ్లి చేయాలనే ఆలోచన ప్రతీ ఒక్కరిలోనూ వచ్చిందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా భరోసా, షీ టీం, సః కేంద్రాలు బాలికలకు, మహిళలకు భద్రతా ఉన్నాయని చెప్పారు. ఈ అవకాశాలను ఆడపిల్లలు అందిపుచ్చుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్య, జాయింట్ డైరక్టర్లు లక్ష్మీదేవి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఎంసెట్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్

## నేటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్..

## 13 వరకు ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్-2022 ఇంజనీరింగ్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ మంగళవారంనుంచి ప్రారంభమైంది. మొదటి రోజు 3374 మంది విద్యార్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. సెకండ్ ఫేజ్‌లో 22,820 సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. నేడు(బుధవారం) కూడా విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. నేటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం కానుంది.

నేడు(బుధవారం), రేపు(గురువారం) విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. అక్టోబర్ 16న సీట్ల కేటాయింపు చేస్తారు. అక్టోబర్ 16 నుంచి 18 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

# పాలిటెక్నిక్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపునకు 20 వరకు అవకాశం

## సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శ్రీనాథ్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కొన్ని ఓల్డ్ బ్యాచ్‌లకు సంబంధించిన పాలిటెక్నిక్ విద్యార్థులకు నిర్వహిస్తున్న సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపుకు గడువును పెంచారు. ఓల్డ్ స్కీమ్స్ అయిన సీ-09, సీ-14, సీ-16 విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సప్లిమెంటరీ పరీక్షలు రాసుకోవడానికి అవకాశం కల్పించిందని సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి డిసెంబర్‌లో పరీక్షలను నిర్వహించడానికి ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిపారు.

అయితే వారికి సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 20 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ప్రభుత్వం మరోసారి వారికి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడానికి అనుమతించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకునట్టు తెలిపారు.

# 2019-20లో పనిచేసిన విద్యా వలంటీర్లకు వేతనాలు మంజూరు

## రూ. 5.76 కోట్లను విడుదల చేసిన పాఠశాల విద్య డైరక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 2019-20 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు వేతనాలను మంజూరు చేశారు. 2019-20 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు చెల్లించాల్సిన గౌరవ వేతనాలను మంజూరు చేస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. 20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు రూ. 5,76,99,000ను విడుదల చేస్తూ సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. 2019-20 విద్యా సంవత్సరంలో 20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు వెంటనే వారి హాజరు మేరకు వారి అకౌంట్స్‌లో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన జిల్లా విద్యా శాఖ అధికారుల(డీఈవో)ను ఆదేశించారు. వేతనాల చెల్లింపు ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు.

# ఇన్వెస్ట్‌మెంట్ మోసం కేసులో 12 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

## పట్టుబడిన వారిలో నలుగురు చైనీయులు

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ (పెట్టుబడుల గోల్‌మాల్) కేసులో నగర సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. వీరి లో నలుగురు చైనా దేశానికి చెందిన వారు కాగా ఐదుగురు ఢిల్లీకి చెందిన వారు.

మిగతా ముగ్గురు హైదరాబాద్‌కు చెందిన వారు. వీరంతా కలిసి ఒక ముఠాగా ఏర్పడి జంట నగరాలతో పాటు దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలకు చెందిన వారిని ఒక పద్దతి ప్రకారం టార్గెట్ చేసి వారి నుంచి సుమారు 600 కోట్ల రూపాయల వరకు పె ట్టుబడుల పేరిట వసూళ్లకు పాల్పడినట్లు సైబర్ క్రైం పోలీసులకు అందిన ఫిర్యాదుపై రంగంలో దిగిన అధికారులు 12 మందిని కటకటాల్లో నెట్టారు. బాధితుల్లో హైద రాబాద్‌కు చెందిన వారు వందల సంఖ్యలో వున్నట్లు సమాచారం.

# బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు ఆమోదయోగ్యంగా ఉందా?

## ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు ఆమోదయోగ్యంగా ఉందా? అంటూ రాష్ట్ర మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. బిజెపి ఎంపిల ప్రకటనలపై ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఎందుకు మౌనం వహిస్తున్నారంటూ నిలదీశారు. మోడికి చెవులు ఉన్నప్పటికీ, చెవిటి వాడిలా మౌనంగా ఉండటం దారుణం అన్నారు. ప్రధాని మౌనాన్ని ట్విట్టర్ వేదికగా ఎండగట్టారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా బిజెపి ఎంపిలు చేసిన వ్యాఖ్యలను మంత్రి కెటిఆర్ తన ట్వీట్‌కు జతపరిచారు. బిజెపి ఎంపి వర్మ హిందూ సభలో మాట్లాడుతూ ఓ వర్గాన్ని పూర్తి నిషేదించాలని వ్యాఖ్యానించారన్నారు. మరో ఎంపి ప్రాగ్యా ఠాకూర్ గాంధీని చంపిన గాడ్సేను దేశ భక్తుడిగా వర్ణిస్తారన్నారు. ఇంకో ఎండి బండి సంజయ్ మసీదులను తవ్వి చూడాలని, అందులో శివలింగాలు బయటపడితే వాటిని ముస్లింలకు అప్పగించాలని కామెంట్ చేస్తారన్నారు. బిల్కిన్ బానో రేపిస్టులు సంస్కారులు అని కొందరు పేర్కొంటున్నారని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## డిఎలు మంజూరు చేయాలి మంత్రి హరీశ్‌రావుకు టిఎన్‌జిఓ నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం నేతలు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా డీఏలు మంజూరు చేయాలని, ఈహెచ్ఎస్ స్కీం అమలు చేయాలని కోరుతూ టీఎన్‌జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిల్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో హైదరబాద్ నగర శాఖ కార్యదర్శి శ్రీకాంత్, కేంద్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు తదితరులు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగులకు మేలు చేయాలని కోరారు. టీఎన్‌జీవో సంఘం నేతలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై మంత్రి హరీష్ రావు స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చినట్టు టీఎన్‌జీవో అధ్యక్షులు రాజేందర్ తెలిపారు.

# గుడివాడలో పల్లె పల్లెకు జనసేన

పాలకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పాలకొండ మండలం గుడివాడ గ్రామంలో పల్లెపల్లెకు జనసేన కార్యక్రమం నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు మంగళవారం నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ జనసేనకు అవకాశం కల్పించాలని అభ్యర్ధించారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన విధంగా సంవత్సరానికి 6 ఉచిత గ్యాస్ సిలిండర్లు, వ్యవసాయసాగు సాయం పథకం కింద రైతుకు ఎకరాకు 8వేల రూపాయలు, ప్రతి రైతుకు 5వేల రూపాయల పింఛను ఇస్తుందని, తమ నాయకులు పవన్‌కళ్యాణ్ చేస్తున్న మంచి కార్య క్రమాలను దృష్టిలో పెట్టుకొని ఒక్క అవకాశం అందివ్వాలని కోరారు. అలాగే గ్రామంలో అధికార, ప్రతిపక్ష పార్టీల వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి జనసేన పార్టీకు మద్దతు ఇవ్వాలన్నారు. ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు శ్రీకాంత్, దొంక శివప్రసాద్, జల్లు సోంబాబు, సూర్యకిరణ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పనుకువలస సర్పంచ్ ఆకస్మిక మృతి

పాలకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పాలకొండ మండలం పనుకువలస గ్రామ సర్పంచ్ కోట ముకుందరావు మంగళవారం ఉదయం ఆకస్మికంగా మృతిచెందారు. మంగళవారం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. పనుకువలస గ్రామానికి ఏకైక సర్పంచ్‌గా, మంచి సౌమ్యుడుగా, మృధుస్వభావిగా గుర్తింపు పొందిన ముకుందరావు మృతికి పలువురు వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు తమ ప్రఘాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముకుందరావు మరణవార్త తెలుసుకున్న పలువురు నాయకులు పనుకువలస గ్రామానికి చేరుకొని ఆయన పార్థీవ దేహానికి నివాళ్లర్పించారు. ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, ఎం.సింగుపురం సర్పంచ్ ప్రతినిధి రణస్థలం రాంబాబు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆయన మృతి పట్ల తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ఇచ్ఛాపురానికి పతకాల పంట

ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో ఈ నెల 7 నుంచి 9 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ఇచ్ఛాపురానికి పతకాలు లభించాయి. జిల్లా నుంచి వివిధ విభాగాల్లో పాల్గొన్న విద్యార్థుల్లో సీనియర్ విభాగంలో గిలాయి జ్యోతిష్ రెడ్డి, భువనేశ్వర్‌లకు బంగారు పతకాలు వరించాయి. ఎస్.లక్ష్మణరావు, ఎం.డి.షబీర్‌లకు కాంస్య పతకాలు లభించాయి. జూనియర్ విభాగంలో పి.ఝాన్సీ గోల్డ్ మెడల్, ఎం.వినయ్‌మనోహర్, ఎల్.జగదీశ్వరి, ఎస్.రాజ్‌కుమార్ సిల్వర్ మెడల్, ఎ.దోలి బ్రాంజ్ మెడల్ సాధించారు. కేడెట్ విభాగంలో సిహెచ్.గిరి, టి.జీవన్, చైతన్య గోల్డ్‌మెడల్, కె.తేజస్విని గోల్డ్ మెడల్, ఎ.తేజేశ్వరరావు, డి.వేదశ్రీ, ఆశి రేవంత్, ఎం.వినయ్ మనోహర్ సిల్వర్ మెడల్, పి.ప్రేమ్‌కుమార్, కార్తీక్ ధరణ్‌రెడ్డి, జయలక్ష్మి బ్రాంజ్ మెడల్, సబ్ జూనియర్ విభాగంలో ఎ.కరణ్ బ్రాంజ్‌మెడల్, బి.సిరిమణి బ్రాంజ్ మెడల్ సాధించారు. పి.సత్యశ్రీ, పి.లాస్యన్, సిహెచ్‌జాహ్నవి, కె.సోషన్, కె.ధనుష్, ఎ.అఖిల్ సిల్వర్ మెడల్ సాధించారు. ఎల్. ఢిల్లీరావు, బి.మణికంఠ, కె.సోషన్ బ్రాంజ్ మెడల్ సాధించారు. గుంటూరు రేపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ పోటీలు జరిగాయి. స్థానిక టూరిజం పార్కు ఆవరణలో విజేతలను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు పిలక విజయభాస్కర్ రెడ్డి, ఎల్‌సిరావు, బి.కృష్ణయ్య, ఎ.ప్రసాద్, కె.యోగి, మోహన్‌గాంధీ, తదితరులు అభినందించారు. తైక్వాండో అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జ్ దుర్గాప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# పిడుగుపాటు బాధితులను పరామర్శించిన జెడ్పీ చైర్‌పర్సన్

ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలం కొఠారి పంచాయతీ పూర్ణాటకంలో పిడుగుపాటు సంభవించి మండల పరిషత్ ప్రాథమికపాఠశాలలో ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెల్సిందే. ఐదుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులను, ఉపాధ్యాయులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, పిట్ట విశ్వనాథం, ఉప్పాడ రాజారెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, చిట్టిబాబు, బాలయ్య, తులసీరావు, వలసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ వితరణ

పూర్ణాటకం స్కూల్‌లో పిడుగుపాటు సంభవించడంతో జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ తన వ్యక్తిగత ఖాతా నుంచి 7వేల రూపాయలను అందజేశారు. విద్యార్థుల ఆరోగ్యభద్రత, తక్షణ విద్యుద్దీకరణ పనుల కొరకు హెచ్ఎం నిమ్మయ్యకు అందజేశారు. ఎంఇఓ కె.అప్పారావు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని హెచ్ఎంకు అందించారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



బెల్లుపడకు చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు, 13వ వార్డు ఇన్‌చార్జ్ రెయ్యి జానకిరావు తల్లి రెయ్యి గున్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రెయ్యి జానకిరావు, రెయ్యి భోగేశ్వరరెడ్డి, రెయ్యి కేశవరెడ్డిలను ఓదార్చారు. అనంతరం బెల్లుపడ యజ్ఞ మండపం వద్ద తెలుగుదేశం కార్యకర్తలతో కాసేపు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి, కాళ్ల జయదేవ్‌యాదవ్, బి.కృష్ణయ్య, నందికి జాని, నందిగాం కోటేశ్వరరావు, కొండ శంకర్‌రెడ్డి, ఆశి చిరంజీవులురెడ్డి, ఎండిగిలాని, సుభాష్‌రౌళో, దక్కత విశ్వేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, లోపింటి తారకేష్, తదితరులు ఉన్నారు.

# వికేంద్రీకరణతో అభివృద్ధి చెందితే విశాఖే ఎందుకు?

కవిటి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాజధాని విశాఖపట్నంగా ఏర్పాటు చేస్తే వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి జరుగుతుందని చెబుతున్నారని ఇప్పటికే విశాఖపట్నం అభివృద్ధి చెంది ఉందని ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు వెనుకబడి ఉన్నాయని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. రామయ్యపుట్టుగలో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధానికి మద్ధతు ఇస్తామని చెప్పి రైతులు చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవడం సబబు కాదని అన్నారు. నోటి దురుసుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీకాకుళంలో రాజధాని ఏర్పాటు చేస్తే పూర్తిస్థాయిలో మద్ధతు ఇస్తామని హామీ ఇచ్చారు. దేశంలోనే మహానగరాల్లో విశాఖపట్నం 10వ స్థానంలో ఉందని అన్నారు. అభివృద్ధి పేరుతో దోపిడీలు జరుగుతున్నాయని అన్నారు. భూములు ఇచ్చిన రైతులకు ఇన్‌సైడర్ ట్రైనింగ్ అంటూ ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని అన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశాలు, దొంగ రాజీనామాలు కట్టి పెట్టాలని చెప్పారు. స్థానికులకు ఉపాధి కల్పించాలని, పేర్లు మార్చడం, రంగులు వేయడం అభివృద్ధి కాదని చెప్పారు. జిల్లాను కార్యనిర్వాహక రాజధాని చేయాలని ఇదే ఎన్నికల రిఫరెండంగా అందరూ రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ఉత్తరాంధ్రలో అన్ని స్థానాలు వైసిపి గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బెందాళం రమేష్, సీపాన వెంకటరమణ, పొందల కృష్ణారావు, మేరుగు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో ఐఐటి మద్రాస్ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు

అరసవిల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఐఐటీ మద్రాస్ వారి టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్, ఐఐటీ మద్రాస్ ప్రవర్తక్ ఫౌండేషన్ బ్యాంకింగ్, ఫైనాన్స్‌లో కెరీర్ రూపొందించడానికి పరిశ్రమ సంబంధిత నైపుణ్యాల కోర్సులను అందిస్తుందని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్, ఐఐటీ మద్రాస్ ప్రవర్తక్ ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి.కామకోటి చెప్పారు. చెన్నైలో ప్రీమియర్ ఫైనాన్స్ సెక్టర్ సర్టిఫైడ్ ట్రైనర్ ఇన్‌ఫ్యాక్ట్‌ప్రోతో, ఐఐటీ మద్రాస్ వారి డిజిటల్ స్కిల్స్ అకాడమీ సహకారంతో కోర్సులు అందించబడుతున్నాయన్నారు. ఇన్‌ఫ్యాక్ట్‌ప్రో బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, స్కిల్స్ డెవెలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ యొక్క ఇన్సురెన్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ యొక్క శిక్షణా భాగస్వామిగా వ్యవరిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు ఐఐటీ డాట్ ఇన్‌ఫ్యాక్ట్ ప్రో డాట్ కామ్ లేదా స్కిల్స్ అకాడమీ డాట్ ఐఐటీ ఎం డాట్ ఎసి డాట్ ఇన్ వెబ్‌సైట్స్‌ను సంద్రించాలని కోరారు.

# ఆపదలో ఉన్న అనాధ పిల్లలకు బాసటగా నిలిచిన భగత్‌సింగ్ ట్రస్ట్

కొత్తూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలానికి చెందిన భగత్‌సింగ్ చారిటబుల్ సభ్యుల సేవలు మండలంలో అందరికీ తెలిసిన విషయమే. ఈ మేరకు మండలంలో కుంటిభద్ర గ్రామానికి చెందిన కేవటి కుసుమ లిఖితల తల్లిదండ్రులు నీలయ్య, నిర్మలలు ఇటీవల అనారోగ్యం బారిన పడి ఇరువురూ మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు. తల్లిదండ్రులు మృతితో ఆపదలో ఉంటూ అనాధలైన కుసుమ ఇంటర్, లిఖిత పదో తరగతి చదువుతున్నారు. ఇంటి పెద్ద దిక్కులను కోల్పోవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న ఇద్దరు ఆడపిల్లలను భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్టు అక్కున చేర్చుకుని గ్రామస్తుల సహకారంతో లక్షా 20వేల నగదును గ్రామస్తుల చేతుల మీదుగా అందించారు. అలాగే మండలంలోని మరోగ్రామమైన పొన్నుటూరుకు చెందిన ఒలోదర శ్యామ సుందరరావు కిడ్నీ వ్యాధితోనూ, కుమారుడు అస్తమా బారిన పడడంతో వారి కుటుంబానికి రూ.15వేలు ఆర్థికసాయం చేసి ఆదుకున్నారు. ట్రస్టు సభ్యుల సహకారాన్ని ఇరు గ్రామాల ప్రజలు అభినందిస్తూ ప్రత్యేక ప్రశంసలు తెలియజేయడం విశేషం. అనంతరం ఇరు కుటుంబాలకు భగత్‌సింగ్ చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో ఇంటింటికి సిరిపురం కార్యక్రమానికి విశేష స్పందన

కొత్తూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న ప్రధాన పార్టీల అభ్యర్థులకు సవాలుగా మారిన పాతపట్నం మండలం సరాళి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త అయిన సిరిపురం తేజేశ్వరరావు పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు సుపరిచితమే. పాతపట్నం మండలంలోని ఇంటింటా సిరిపురం కార్యక్రమాన్ని ప్రారంభించి భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి చేయబోయే కార్యాచరణ ప్రణాళికపై ప్రజలకు కరపత్రం రూపంలో స్పష్టత ఇవ్వడం విశేషమనే చెప్పవచ్చు. ఇందులో భాగంగా ఆయన సోమవారం కొత్తూరు మండలంలోని గురండి గ్రామంతో పాటు నేరడి పంచాయతీ పరిధిలోని జోగిపాడు, ఉప్పరపేట గ్రామాల్లో విస్తృతంగా పర్యటించినట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. పర్యటనలో ప్రధానంగా నిరుద్యోగ యువత ముందుకు వచ్చి స్వాగతాన్నివ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తన ముందస్తు ప్రణాళిక పట్ల ప్రతి ఒక్కరూ త్వరగా అర్థం చేసుకుని ఆకర్షితులవుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలో పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారడంతో రాజకీయ ఆసక్తిని పెంచుతోంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో ఇంటింటికి సిరిపురం కార్యక్రమానికి ప్రతిచోటా ప్రజలు, యువత, మహిళలు చూపుతున్న ఆదరణ మరువరానిదని ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు వెంట పాతపట్నం మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు పడాల షన్ముఖరావు, స్థానిక యువత, మహిళలు, ఆయన అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మరమ్మతులకు నోచుకున్న బోరుబావి

కొత్తూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త



కొత్తూరుకు చెందిన అంబేద్కర్‌నగర్ (హరిజనవీధి)లో కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి ఆదేశాల మేరకు పంచాయతీ వార్డు సభ్యులైన గుడబండి ఝాన్సీరాణి వడమ దేవరాజ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం బోరుబావి మరమ్మతుకు నోచుకున్నట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఇటీవల మరమ్మతుకు గురైన బోరుబావితో వీధికి చెందిన మహిళలు తీవ్ర నీటి ఇక్కట్లుకు గురయ్యారని ఇదే విషయమై వార్డు మెంబర్లు స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి దృష్టికి తీసుకెళ్లాగా ఆమె తోటి మహిళగా మహిళలు పడుతున్న నీటి సమస్యలను గుర్తించి తక్షణమే మండలంలో పని చేస్తున్న బోర్ మెకానిక్‌లతో మరమ్మతులు చేయడంతో అదే వీధికి చెందిన మహిళలు సర్పంచ్ కృష్ణవేణి, వార్డు సభ్యులు ఝాన్సీరాణి దేవరాజ్‌ల చొరవ, పనితీరు పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గుడబండి సింహాచలం బోరు మెకానిక్‌లు కె.సింహాచలం, సత్యన్నారాయణలు ఉన్నారు.

# 13న ప్రభుత్వ పాలిటెక్నిక్ మిగులు సీట్లు భర్తీ

ఆమదాలవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఆమదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో రెండో విడత అనంతరం మిగిలిపోయిన సీట్లుకు ఈ నెల 13న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసైన విద్యార్థులు తగు ఒరిజినల్ ధృవపత్రాలతో ఈ నెల 13వ తేదీ ఉదయం పది గంటలకు కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈసీఈ, మెకానికల్ బ్రాంచ్‌లలో మిగిలిపోయిన సీట్లును భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్పాట్ అడ్మిషన్లు ద్వారా కళాశాలలో చేరగోరే విద్యార్థులు నిర్ణీత ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వీరికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు వర్తించవని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# శ్రీపైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్

ఆమదాలవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త



విజయనగరంలో వెలసియున్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా దసరా తర్వాత వచ్చే మంగళవారం సిరిమాను ఉత్సవం సందర్భంగా మంగళవారం పైడితల్లి అమ్మవారిని స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈఓ కిషోర్‌కుమార్ స్పీకర్ తమ్మినేనికి పూర్ణకుంభంతో స్వాగతం పలకగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు స్పీకర్ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేయడంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం మరియు ప్రసాదాలు స్పీకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

# డీజీపురం స్టేషన్ అభివృద్ధికి ఎంపీకి వినతి

సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయాలని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు స్థానిక నాయకులు వినతిపత్రం అందించారు. 30 గ్రామాల ప్రజలకు ఉపయోగపడే ఈ రైల్వేస్టేషన్ కనీస సౌకర్యాలు కూడా లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందులో పేర్కొన్నారు. అలాగే కరోనాకు ముందు ఈ స్టేషన్‌లో ఆగే ఎంయు ఎంయు రైలు, పలాస పాసింజర్ రైలు మళ్లీ పునరుద్ధరణ చేయాలని కోరారు. అలాగే గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ స్టేషన్‌లో ఆపే విధంగా చర్యలు చేపట్టాలని తెదేపా నాయకులు పుక్కళ్ల శ్రీనివాస్, కూచెట్టి భాను ప్రకాష్, అరుణకుమార్‌లు ఎంపికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందించి త్వరలో జరగనున్న రైల్వేబోర్డు సమావేశంలో ఈ సమస్యలు అధికారులు దృష్టిలో పెడతానని హామీ ఇచ్చారు.

# కెజిబివి విద్యార్థిని ట్రిపుల్ ఐటికి ఎంపిక

సంతకవిటి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలం వాసుదేవపట్నంలో గల కెజిబివి పాఠశాలలో పదవ తరగతి చదివిన చింతాడ పావని ట్రిపుల్ ఐటికి ఎంపిక అయినట్లు ఎస్ఓ శోభారాణి తెలిపారు. పదో తరగతిలో 561 మార్కులు సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. బూరాడపేట గ్రామానికి చెందిన పావని ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పలు గ్రామాల్లో గ్రామదేవత ఉత్సవాలు

సంతకవిటి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం గ్రామదేవత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మద్దూరు శంకరుని అగ్రహారం, కృష్ణంవలస, తదితర గ్రామాల్లో అసిరితల్లి, చెవిటి పోలమ్మ గ్రామదేవత ఉత్సవాలు చేయడం జరిగింది. అలాగే మద్దురు శంకరుని అగ్రహారంలో గ్రామదేవతకి అనేక నృత్యాలను ప్రదర్శించారు. గ్రామదేవతకి మొక్కడం వల్ల కలరా, మసూచి వంటి వ్యాధులు రాకుండా కాపాడడం కోసం అలాగే ఈ సంవత్సరం పంటలు బాగా పండుతాయని ఇక్కడ ఆనవాయితీ.

# అనారోగ్య బాధితులకు రూ.10వేలు సహాయం అందించిన ఎంజీర్

మెళియాపుట్టి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం పట్టుపురం గ్రామానికి చెందిన రెయ్య మోహనరావు కుమారుడు మరియు పతివాడ మురళీలు అనారోగ్యంతో విశాఖ కెజీహెచ్‌లో అడ్మిట్ కాగా విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజికవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు కేజీహెచ్‌కి వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చులకు గాను 10వేల రూపాయలు సహాయం అందించడం జరిగింది. పరామర్శించిన వారిలో పట్టుపురం ఎంపిటిసి ప్రతినిధి నంబాల వెంకటరావు, తామాడ భాస్కరరావు, పైల శ్రీనివాసరావు, సాప నరసింహారావు, పొట్లూరు దామోదరరావులు ఉన్నారు.

# నీరుచెట్టు బకాయిలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి

## మాజీ శాసనసభ్యులు కూన రవికుమార్

ఆమదాలవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నీరుచెట్టు పెండింగ్ బిల్లులు మూడు సంవత్సరాలుగా ఇవ్వకపోవడంతో పనులు చేసిన సన్న, చిన్నకారు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని 3661 మంది రైతులు కోర్టును ఆశ్రయించగా సిఎఫ్ఎంఎస్ టోకెన్ పడిన రూ.1227 కోట్లలో ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం రూ.429 కోట్లు మాత్రమే విడుదల చేసిందని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నీరు ప్రగతి పనులు చేయడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఏడు లక్షల ఎకరాలు అదనంగా ఆయకట్టు వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం నీరుచెట్టు పనులు చేసిన రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని ఇప్పటి వరకు 429 కోట్లు రిలీజ్ చేసి 375 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలకు జమ చేశారని పనులుచేసిన రైతులకు ఆఖరి రూపాయి వచ్చే వరకు ఈ పోరాటంకొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు , శ్రీకాకుళం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ మాట్లాడుతూ నీరుచెట్టులో గత ప్రభుత్వం హయాంలో పనులు చేసిన రైతులకు మొత్తం రూ.1707 కోట్లు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని విజిలెన్స్ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా మొత్తం నీరు చెట్టు బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, నీరుచెట్టు పెండింగ్ బిల్లులు రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కవులూరి రాజ చంద్రమౌళి, చెన్నుపాటి శ్రీధర్, పోతుగంటి పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# వందేళ్లుగా మా స్వాధీనంలో ఉన్న భూములు ఇప్పుడు పోరంబోకు భూములా?

కోటబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని జియ్యన్నపేట రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 1'1 ఎ/4/1/2 లో సుమారు 25 ఎకరాల భూమి వందేళ్లుగా తమ తాత తండ్రుల నుంచి క్రయ దస్తావేజుల మూలంగా హక్కులు, దాఖలు పడి అనుభవిస్తున్న భూమిని ఇప్పుడు రెవెన్యూ సిబ్బంది మెట్ట పోరంబోకు భూములని (ప్రభుత్వ స్థలమని) మాకు ఈ నెల 9న నోటీసులు ఇచ్చారు. దీనిపై దర్యాప్తు జరిపి తమకు న్యాయం చేయాలని తహశీల్దార్ జె.ఈశ్వరమ్మకు మంగళవారం చిన్నసాన ఎంపిటిసి సభ్యులు నంబాళ్ల రాజశేఖర్‌తో కలిసి పులిబంద, బమ్మిడిపేట, రామ్మూర్తిపేట, జియ్యన్నపేట గ్రామాలకు చెందిన రైతులు ఎస్.అప్పన్న, పి.చంద్రరావు, బమ్మిడి శ్రీరాములు, బాడాన అసిరినాయుడు, పల్లి రామకృష్ణలతో పాటు మరో 29మంది రైతులు వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబరు 1'1 ఎ/4/1/2 లో సుమారు 25 ఎకరాల భూములు మా తాత తండ్రుల నుంచి మా స్వాధీనంలో ఉండడం ఆ భూములకు శిస్తు కట్టడం, మాపేరున 1బితో పాటు ఆర్ఓఆర్ నమోదు చేసి ఈ భూముల్లో బోరుబావులు తవ్వి పంటలు పండించుకుని మా కుటుంబాలు బతుకుతున్నాయని, అంతే కాకుండా ప్రైవేటు ప్రభుత్వ బ్యాంకుల్లో రుణం కూడా తీసుకున్నామని ఆ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. ఈ భూముల పక్కన కాలువలు గాని, చెరువులు గాని, గనులు గాని లేవని, ఆ భూములను ప్రభుత్వ పోరంబోకు భూమలుగా నిర్ధారించిన ఎడల మా కుటుంబాలు రోడ్డున పడాల్సి ఉంటుందన్నారు. భూములు జిరాయితీ భూములుగా గుర్తించి రెవెన్యూ సిబ్బంది ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు మాజీ సర్పంచ్‌లు పి.మురళీమోహన్, ఎండ నాగేశ్వరరావు, వైసిపి నాయకుడు పొన్నాన మోహనరావు, తదితరులు ఉన్నారు.

# కళాకారుడికి ఘన సన్మానం


వంగర, అక్టోబర్ 11 ప్రభాతవార్త



వంగర మండలం ఎం.సీతారాంపురం గ్రామ వాస్తవ్యులు లంక చిన్నమనాయుడు ఉత్తమ కళాకారుడికి వంగర మండలం కళాకారులంతా మంగళవారం ఘనంగా సన్మానించి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు వంగపండు కృష్ణ, మండలంలోని పలు గ్రామాల కళాకారులు పాల్గొని ఆయనకు ఘనంగా సన్మానించి సత్కరించారు.

# ఈక్రాప్ నమోదు 100 శాతం, ఈకెవైసి 65 శాతం

జలుమూరు/నరసన్నపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



నరసన్నపేట నియోజకవర్గంలో నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల్లో ఈక్రాప్ నమోదు వంద శాతం నమోదు కాగా ఇకెవైసి మాత్రం 65 శాతంకే పరిమితం అయిపోయింది. మండల వ్యవసాయాధికారులు రాత్రి పగలు ఆపకుండా పని చేసినా వీటికి రైతులు సహకరించడం లేదని మదన పడుతున్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో ఈక్రాప్ నమోదు నరసన్నపేట 97శాతం, పోలాకి 100 శాతం, జలుమూరు 100 శాతం, సారవకోటలో 100 శాతం నమోదు కాగా ఇకెవైసి మాత్రం నరసన్నపేటలో 63శాతం, పోలాకిలో 64 శాతం, జలుమూరులో 65శాతం, సారవకోటలో 65 శాతం నమోదు అయినట్లు మండల వ్యవసాయాధికారులు కె.సునీత, పైడి చిరంజీవి, కొంకెన సురేష్, కొల్ల వెంకటరమణ తెలిపారు. నియోజకవర్గంలో నరసన్నపేట 24, పోలాకి 23, జలుమూరు 24,సారవకోటలో 20 మొత్తం 90 రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బంది ఉండగా వంద శాతం చేయడానికి ఆర్‌బికె సిబ్బంది ఇంకా కృషి చేస్తే బాగుంటుందని పలువురు రైతులు అంటున్నారు. రైతులు వెళ్లే సమయానికి కొంత మంది ఆర్‌బికె సిబ్బంది ఉండడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. మండల వ్యవసాయాధికారులు బాగా కృషి చేస్తే వంద శాతం బయోమెట్రిక్ నెరవేరుతుందని రైతులు అంటున్నారు.

# రాష్ట్రస్థాయిలో పోటీల్లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

వంగర, అక్టోబర్ 11 ప్రభాతవార్త



వంగర మండలం వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు రెండవ స్థానంలో విన్నర్‌గా గెలుపొందగా వారి ప్రతిభను గుర్తించి రూ.10వేలు నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణమ్మ, ఉపాధ్యాయులు జయకృష్ణ, రాముడు ఎంపిపి యు.సురేష్ ముఖర్జీ, ఎంఇఓ వై.దుర్గారావు అభినందించారు.

# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

## అధికారుల హాజరు అంతంత మాత్రం

సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మూడు నెలలకుఒకసారి ప్రజా సమస్యలపై ఏర్పాటు చేసే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. కోరం లేక 10 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం 11.30కు ప్రారంభించారు. ఈ సమావేశానికి మండల పరిధిలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు ఎవరూ పూర్తి స్థాయిలో హాజరు కాలేదు. సభ్యులు కొద్ది మంది, సభ్యులు కాని వారు మరి కొందరు హాజరైన పరిస్థితి. ఈ సందర్భంగా ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, జెడ్పీటిసి పాల వసంతరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అధికారుల ద్వారా స్పందించాలని కోరారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్య ఎక్కువగా ఉందని ఎఇపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎఇ ఎం.శివ మాట్లాడుతూ నా దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే స్పందిస్తున్నాని, చాలా వరకు ఎస్టిమేషన్లు వేశానని త్వరలోనే పనులు ప్రారంభమై సమస్యలు లేకుండా చూస్తానని తెలిపారు. గతంలో పని చేసిన ఎఈ నిర్వహణ వల్ల ఇప్పుడు కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని ప్రజాప్రతినిధులు సభలో మాట్లాడారు. అలాగే జెఎల్ఎంలను ఎందుకు తొలగించారని ప్రశ్నించగా త్వరలోనే వాళ్లకి విధుల్లోకి చేర్చుకోవడం జరుగుతుందని ఎఇ తెలిపారు. ప్రభుత్వ భూముల్లో రొయ్యల సాగుకు విద్యుత్ సరఫరా ఎలా ఇచ్చారని సర్వేనెంబరు 315లో అక్రమ విద్యుత్ వాడుతున్నారని ఎన్ని మన్మధరావు ప్రశ్నించగా దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే వెళ్లి పరిశీలించారని అక్కడ ఎటువంటి దొంగ కరెంటు వాడటం లేదని తెలిపారు. అలాగే విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండడంతో త్వరలో ఎఇ, డిఈ, ప్రజాప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని ఎంపీడీఓ ఉమాసుందరి తెలిపారు. అలాగే ఐసిడిఎస్ శాఖకు సంబంధించి కొన్ని అపోహలు వస్తున్నాయని అటువంటివి రాకుండా చూసుకోవాలని పిఓ శోభారాణికి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు కోరారు. ఎంపిపి మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశం ఐదవది అయినప్పటికి సమావేశంలో సభ్యులు కానివారు అధికారులను నిలదీయడంతో కొంతసేపు సభ గందరగోళంగా మారింది. మూడు నెలలకు ఒకసారి జరిగిన ఈ సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను లేవనెత్తి పరిష్కరించుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉన్నప్పటికీ ప్రతి సమావేశానికి కొంత మంది ఎంపీటీసిలు, సర్పంచ్‌లు గైర్హాజరవుతున్నప్పటికీ ఇటు ప్రజాప్రతినిధులు గాని, ఉన్నతస్థాయి అధికారులు గాని పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రజా సమస్యలపై చర్చించేందుకు కూడా సమావేశాలకు రాకపోవడం ఏమిటోనని హాజరైన తోటి ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించుకున్నారు. సమావేశం పూర్తి కాకముందే హాజరైన పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు బయటికి వెళ్లడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఏదేమైనా మండలంలో ప్రతి మూడు నెలలకి జరుగుతున్న ఈ సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా, సభ్యులు గైర్హాజరు పరిపాటిగా మారింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపిపిలు పొందల తులసయ్య, నక్క చింతామణి, తహశీల్దార్ చలమయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న కళ

## గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



సంక్షేమమే జగనన్న కళ అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంత మేరకు అందుతున్నాయన్న విషయంపై గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మెళియాపుట్టి మండలంలోని సిరియాఖండి సచివాలయం పరిధిలో గల మకనపల్లి, దుర్బలపురంలో పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు తీరును మరియు ప్రజలకు జగనన్న మూడేళ్ల కాలంలో అందించిన లబ్ధిని గూర్చి వివరించారు. అంతేకాకుండా ప్రజాసమస్యలను విని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జెడ్పీటిసి గూడ ఎండయ్య, ఎంపిపి రాణా ఈశ్వరమ్మ, ఉదయ్, అధికారులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంతరిక్షంలో రియల్ లొకేషన్లలో!

అంతరిక్షంలో ఇపుడు ఓ సినిమానే నిర్మించబోతున్నారు. ప్రముఖ యాక్షన్ స్టార్ టామ్ క్రూజ్ హీరోగా స్పేస్‌లో ఓ సినిమా తెరకెక్కటానికి రెడీ అవుతోంది.. ఏవిధమైన గ్రాఫిక్స్ లేకుండా సినిమాలో ప్రధాన సన్నివేశాలను అంతరిక్షత కేంద్రంలోని రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించాలని మేకర్స్ భావిస్తున్నారు.. అంతే కాదు చాలా ఆసక్తికరమైన టైటిల్ కోసం పరిశీలన చేస్తున్నారు. ఎలాంటి డూప్‌లు లేకుండా యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టే టాక్ క్రూజ్ అంతరిక్షంలో సైతం అదరగొడతారని మేకర్స్ భావిస్తున్నారు.. దీనికి సంబంధించి యుఎఫ్ఇజి చైర్మన్ మాట్లాడుతూ, సినిమాలో ఎక్కువశాతం భూమిపై చిత్రీకరణ ఉంటుందని, ప్రధాన పాత్రను మాత్రం అంతరిక్షంలోకి తీసుకెళ్తామన్నారు. ఆ రకంగా స్పేస్వాక్ చేసిన మొదటి పౌరుడు టామ్ క్రూజ్ అవుతాడని అన్నారు. టామ్ ఇపుడు స్పేస్‌లోనే విన్యాసాలకు రెడీ అవ్వటంతో అక్కడెలాంటి సాహసాలకు ప్రదర్శిస్తారో అన్న ఉత్సాహం, అందోళన సైతం అభిమానుల్లో నెలకొంది..



## నా కంటే ఎక్కువ నేర్చుకుంటున్నారు. నాకు నేర్పిస్తున్నారు....

**నమ్రత బ్యూటిఫుల్ పోస్ట్**

సూపర్‌స్టార్ మహేష్‌బాబు కుటుంబానికి ఓ ప్రత్యేకత ఉంది.. వారు తమ ఫ్యామిలీతో ఎపుడు హ్యాపీ మూమెంట్స్‌తో ఎంజాయ్ చేస్తూ ఉంటారు.. తాజాగా మహేష్‌బాబు భార్య నమ్రత తన ఇద్దరు పిల్లలు గౌతమ్, సితారతో కలిసి జర్నీలో ఉండగా ముగ్గురూ కలిసి ఉన్న సెల్ఫీని షేర్ చేసుకున్నారు. మా ముగ్గురులో ఎలాంటి తేడాలు లేవని, కానీ వారు ఇపుడు 'రోజురోజుకీ మరింత అందంగా మనసుతోపాటు బయట కూడ మారుతున్నారు. ఇపుడు వాళ్లు నా కంటే ఎక్కువ నేర్చుకుంటున్నారు. నాకు నేర్పిస్తున్నారు." వీళ్ల నా టీర్ అంటూ నమ్రత ఈ బ్యూటిఫుల్ పోస్ట్‌ను షేర్ చేశారు..

## 'పాపతో పైలం'. 'హంట్' నుంచి సాంగ్

సుధీర్‌బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం హంట్... మహేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. శ్రీకాంత్, భరత్ ప్రధాన పాత్రలు పోషించారు..హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిర్మిస్తున్నారు. సినిమాలో పాపతో పైలం.. పాటను విడుదల చేశారు.. పటాకా


vaartha.com

సాంగ్ ఆఫ్ ది ఇయర్ అంటూ విడుదల చేసిన పాపతో పైలం..లో సుధీర్‌బాబుతోపాటు అపరారాణి స్టెప్పులు వేశారు.. మరోసారి చిత్రంలో ఆమె సందడి చేసింది.. ఇందులో సుధీర్‌బాబు, అప్సరా రాణితోపాటు శ్రీకాంత్ భరత్ కూడ డ్యాన్స్ చేశారు.. ఈపాటకు యశ్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. జిబ్రాన్ సంగీతం అందించారు. మంగ్లీ, నకాష్ అజీజ్ ఆలపించారు.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. విడుదలైన కొన్ని క్షణాల్లోనే ఈ పాట వైరల్ అయ్యింది.. విజువల్స్ చాలా రిచ్‌గా అన్పించాయి.. ఇదొక స్టైలిష్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిర్మిస్తున్నామని శ్రీకాంత్, భరత్ పోలీసు ఆఫీసర్ రోల్స్‌లో నటిస్తున్నారని మేకర్స్ తెలిపారు.. టీజర్‌కు ఇప్పటికే మంచి స్పందన వస్తోందన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## 'జిన్నా'లో విష్ణు మంచు, సన్నీపై రొమాంటిక్ మాస్ మసాలా...



విష్ణు మంచు హీరోగా నటిం చిన తాజా చిత్రం జిన్నా. పద్మశ్రీ గ్రహీత, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు ఆశీస్సులతో ఎవిఎ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంస్థలు రూపొంది స్తున్నాయి.. సన్నీ లియోన్, పాయల్ రాజ్‌పుత్ కథానా యికలు.. సూర్య దర్శకత్వం వహిస్తు న్నారు.. ఈచిత్రానికి జి.నాగేశ్వరరెడ్డి మూల కథ అందిం చారు. కోన వెంకట్ స్క్రీన్‌ప్లే రాశారు.. ఆయన క్రియేటివ్ ప్రొడ్యూసర్ కూడా.. దీపావళి సందర్భంగా అక్టోబర్ 21న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది.. తాజాగా మంచు విష్ణు, సన్నీలియోన్ కలిసి చేసిన మంచి మాస్ మసాలా పాట.. జారు మిఠాయి... లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాటను చూస్తుంటే యువత ఉర్రూత లూగేస్తారని తెలుస్తోంది.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.సింహ, నిర్మల రాథోడ్ ఆలపించారు. ఈ రొమాంటిక్ పాటకు ప్రేమ్ రక్షిత్ మాస్టర్ తన మాస్ స్టెప్పులతో ప్రాణం పోశారు..విడుదలైన ట్రైలర్‌కు ఇప్పటికే 3 కోట్ల వ్యూస్‌తో మంచి స్పందన వచ్చింది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు పెరిగాయి.. విష్ణు మంచు ఈ చిత్రంపై బాగా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.. అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది..

## న్యూయార్క్ మేయర్...తగ్గేదేలే!



ఇటీవల ప్రతిష్ఠాత్మక 'తానా' ఉత్సవాలు అమెరికాలో వైభవో పేతంగా జరిగాయి. ఈ వేడుక లకు న్యూయార్క్ మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తానా వేడుకల్లో పలువురు తెలుగు ప్రజలు, సెలబ్రిటీలు హాజర య్యారు.. ప్రముఖ యాంకర్ నటి అనసూయ భరద్వాజ్‌తోపాటు గాయని మంగ్లీ కూడ పాల్గొ న్నారు. విశేషం ఏంటంటే న్యూ యార్క్ మేయర్‌తో కలిసి అన సూయ బతుకమ్మ సంబరాలను నిర్వహించటం ప్రత్యేక ఆకర్షణ అయ్యింది.. ఆయనతో కలిసి సెల్ఫీలు దిగి ఉత్సాహంగా కన్పిం చారు.. కాగా పుష్ప సినిమాలో పాపులర్ అయిన సిగ్నేచర్ ఎక్స్ ప్రెషన్‌ను ఏకంగా మేయర్‌తోనే నటింపజేసింది అనసూయ.. దీంతో మేయర్ ..తగ్గేదేలే.. అంటూ ఆయనతో పాటు ఆయన అనూయాయులు జతకలిపారు. ఆసన్నివేశంతో కూడ ఫొటో ఇపుడు వైరల్ అయ్యింది.. అన సూయ చాలా ఎమోషనల్ అయ్యారు.. ' గౌరవప్రదమైన సంఘటనతో కూడిన సమయం.. బతు కమ్మ పండుగ న్యూయార్క్ నగరంలో తానా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బంగారు బతుకమ్మ వేడుకలను తెలంగాణ ఆడపడుచులా నిర్వహించటం చాలా గర్వంగా భావిస్తున్నానని పేర్కొన్నారామె..

==================



## టీషర్ట్‌పై సందేశం వైరల్

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. సోషల్ మీడియాలో అమ్మడు చాలా యాక్టివ్ అనే విషయం తెలిసిందే. తాజాగా ఓ ఆసక్తిరమైన పోస్ట్‌తో అభిమానులను ఆశ్చర్య పరిచింది.. తన పెట్ డాగ్‌ఫొటోను షేర్ చేస్తూ 'వెనక్కి తగ్గా కానీ.. ఓడి పోలేదు' అని క్యాప్షన్ పెట్టింది.. మరో విశేషం ఏంటంటే తాజాగా ఇన్‌స్టా గ్రామ్ లో పెట్టిన ఓ పోస్ట్ ఇంట్రెస్ట్ కల్గిస్తోంది.




మంగళవారం ఉదయం ఆమె తన ముఖం కన్పించ కుండా. తను వేసుకున్న టీషర్ట్ మాత్రమే కన్పించేలా ఉన్న ఫొటోను షేర్ చేసింది.. ' ఒక వేళ మీరు దీన్ని కూడ వినాల్సి వస్తే.. మీరు ఎప్పటికీ ఒంటరిగా నడవరు' అని పోస్ట్‌చేస్తూ రెడ్ హార్ట్ ఎమోజీని జత చేసింది. ఆమె టీషర్ట్‌పై 'యువ విల్ నెవర్ వాక్ అలోన్'.. (మీరు ఎప్పటికీ ఒంటరిగా నడవలేరు) అనే క్యాప్షన్ ముద్రించబడి ఉంది... కాగా ఇందులో పరోక్ష సందేశం ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.. సమంత తన అనారోగ్యం నుంచి కోలుకోవటానికి తిరిగి పనిలో బిజీ అవ్వటానికి ప్రయత్నిస్తోందని, తాను బలంగా ఉన్నా నని, సపోర్ట్ సిస్టమ్ కూడ ఉందని తెలియజేస్తోందని అంటున్నారు.. కాగా సమంత ఇన్‌స్టాపోస్ట్‌పై సెలబ్రిటీలు, ఆమె స్నేహితులు, అభిమానులు బాగానే స్పందిస్తున్నారు.. 'మోర్ పవర్ టు యూ.. బీ స్ట్రాంగ్' అంటూ అర్థం వచ్చేలా ఎమోజీలను సానుకూల సందేశాలను పోస్ట్‌చేయటం విశేషం.. సమంత పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

## స్టార్ ఇండియన్ క్రికెటర్ గెస్ట్‌రోల్



ప్రముఖ క్రికెటర్లు సినిమాల్లో అంతగా కన్పించలేదు.. అయి తే ప్రస్తుతం టీమిం డియా వన్డే ఇంటర్నేషనల్ కెప్టెన్ శిఖర్ ధావన్ ఇపుడు తెరపై ఓ గెస్ట్‌పాత్రలో కన్పించబో తున్నారు. తాజా సమాచారం ప్రకారం బాలీవుడ్‌లో రిలీజ్ కానున్న డబుల్ ఎక్స్‌ఎల్ మూవీలో శిఖర్ ధావన్ చిన్న అతిథి పాత్రలో అలరించ నున్నారు. ఈచిత్రంలో సోనాక్షి సిన్హా, హుమా ఖురేషి ప్రధానపాత్రల్లో నటించారు. ఈ విషయంపై శిఖర్‌ను ప్రస్తావించగా, దేశం కోసం ఆడే అథ్లెట్‌గా జీవితం ఎపుడూ చాలా హడావుడిగా ఉంటుంది.. మంచి వినోదాత్మక చిత్రాలను చూడటం నాకు ఇష్టమైన వాటిలో ఒకటి..ఈ అవకాశం నాకు వచ్చి కథ విన్నపుడు ఇది నాపై చాలా ప్రభావం చూపింది... ఇది మొత్తం సమాజానికి ఒకింత అందమైన సందేశం.. అందుకే నేను అంగీకరించాను' అని పేర్కొన్నారు. శిఖర్ వ్యాఖ్యలు ఇపుడు వైరల్‌గా మారాయి.

## నవ్వులు గ్యారెంటీ: ఫణి కృష్ణ



ప్రముఖ నిర్మాత కెకె రాధామోహన్ , హీరో ఆది సాయికుమార్ హీరోగా శ్రీసత్యసాయి ఆర్ట్స్ లో మణికృష్ణ సిరికి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం క్రేజీ ఫెలో... ఈచిత్రంలో దిగంగన సూర్యవంశి మిర్నా మీనన్ హీరోయిన్లు, ఈనెల 14న ఈ రిలీజ్ కానుంది. ఈసందర్భంగా దర్శకడు ఫణికృష్ణ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. పదేళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. షార్ట్‌ఫిల్మ్స్ , యాడ్‌ఫిల్మ్ చేశాను.. చిన్న సినిమాలకు పనిచేశాను.. కళ్యాణ్‌కృష్ణగారి వద్ద రచన విభాగంలో కూడ చేశాను. క్రేజీ ఫెలో కథ రాధామోహన్‌గారికి చెప్పాను. ఆయనకు నచ్చింది. ఆసినిమాతో బిగ్‌స్రీకన్‌పైకి రావటం ఆనందంగా ఉంది.. ఇది క్యారెక్టర్ బేస్డ్‌మూవీ... హీరో పాత్రను క్రేజీగా డిజైన్ చేశాం.. చెప్పిన మాటని పూర్తిగా వినకపోతే వచ్చే ప్రాబ్లమ్స్‌ను హిలేరియస్‌గా చూపించాం.. చాలా మంచి వినోదం ఉంటుంది.. ఎంటర్‌టైన్‌మెంట్ ఎపుడు వర్కవుట్ అవుతుందని నమ్ముతాను.. ఆది గారిని ఫుల్‌లెంగ్త్ లవ్ ఎంటర్‌టైనర్‌లోచూసి చాలా రోజులైంది.. చిత్రం చూసిన తర్వాత ప్రేక్షకులు మంచి చిరునవ్వుతో బయటికి వస్తారు. నిర్మాత సినిమాకు కావాల్సింది సమకూర్చారు. మంచి ప్రీపొడక్షన్ వర్క్‌చేశాం.. పక్కాగా చేయటం వల్ల త్వరగా షూటింగ్ పూర్తిచేగలిగాం.. సినిమా బాగుందని తెలిస్తే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారు. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.

## మిస్టీరియస్ లవ్‌స్టోరీ..



కర్ణాటక సీనియర్ రాజకీయనేత జమీర్ అహ్మద్‌కుమారుడు జైద్‌ఖాన్, జయతీర్థ దర్శకత్వం వహించిన పాన్‌ఇండియా చిత్రం బనారస్.. తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. బనారస్ సిటీ '(వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమ కథగా రూపొందుతోంది. సోనాల్ మోం టెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిరకరాజ్ బల్లాల్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం నవంబర్ 4న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ , మలయాళ భాషల్లో విడుదల కానుంది.. నాంది సతీష్ వర్మ ఈచిత్రాన్ని తెలుగురాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఈసంద ర్భంగా యూనిట్ సభ్యులు హైదరాబాద్‌లో మాట్లాడారు. జైన్ ఖాన్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. నవంబర్ 4న ఈచిత్రం విడుదల అవుతుంద న్నారు. కార్యక్రమంలో సోనాల్ మాంటెరో, సతీష్‌వర్మ, తదితరులు మాట్లాడారు

## 'సిరివెన్నెల'కు నివాళిగా 'నువ్వే నువ్వే' అంకితం

త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ స్రవంతి మూవీస్ పతాకంపై రవికిశోర్ నిర్మించిన చిత్రం నువ్వే నువ్వే.. తరుణఫ్, శ్రియశరణ్ జంటగా నటించారు. ప్రకాష్‌రాజ్, చంద్ర మోహన్, సునీల్, రాజీవ్‌కనకాల, తనికెళ్ళ భరణి, అనితాచౌదరి తదితరులు నటించారు. ఈచిత్రం విడుదలై 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎఎంబి సినిమాస్‌లో స్పెషల్ షో వేశారు. ఈ ప్రదర్శనకుయూనిట్ హాజరైంది.. త్రివిక్రమ్ మాట్లాడుతూ, వనమాలి హౌస్‌లో నువ్వే కావాలి షూటింగ్ జరుగుతుంది.. రవికిశోర్‌గారు నేను పక్కన ఖాళీ స్థలంలో నడుస్తూ మాటల మధ్యలోకథ చెప్పా.. ఆయన చెక్ బుక్ తీసి ఒక అమౌంట్ వేసి ఇచ్చారు.. నువ్వే కావాలి రైటర్‌గా ఎంత రెమ్యూనరేషన్ ఇచ్చారో.. దాదాపుగా అంత అమౌంట్ అడ్వాన్స్‌గా ఇచ్చారు. నేను దాంతో బైక్



కొనుకున్నానని అన్నారు. అప్పటికీ నేను రాసిన నువ్వే కావాలి షూటింగ్‌లో ఉందని, నేను ఏం చేయగలనో తెలియదు. కానీ నేను చెప్పిన కథ విని రవికిశోర్‌గారు ఎంతో నమ్మారు..ఆయనకు నేను ఎన్నిసార్లు కృతజ్ఞతలు తెలిపినా సరిపోదని అన్నారు. నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ, త్రివిక్రమ్ చెప్పిన కథ బాగా నచ్చిందని అన్నారు.. ఇందులో నేను రాముడు అని ఎంతో అప్యాంగా పిలుచుకునే సిరివెన్నెల సీతారామశాస్త్రిగారు లేకపోవటంన ఆయనతో నాకున్న అనుబంధం గురించి చెప్పటానికి మాటలు రావటం లేదన్నారు. సుమారు 80 నుంచి 90 పాటలకు అసోసియేట్ అయ్యామన్నారు.. చాలా పాటలకు రాత్రిళ్లు కూర్చున్నామన్నారు. నా కళ్లలోకి చూసి నచ్చిందో లేదో చెప్పేవారన్నారు. త్రివిక్రమ్ చెప్పినట్టు నువ్వే నువ్వేను ఆయనకు అంకితం ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హీరో తరుణ్, ప్రకాష్‌రాజ్, శ్రియ, నృత్యదర్శకురాలు సుచిత్రా చంద్రబోస్, శంర్, హరి అనుమోలు, మధుమిత, అనితాచౌదరి, శిల్పా చక్రవర్తి,ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తికరమైన విజువల్స్.. రామ్‌సేతు

స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ప్రస్తుతం ఈ ఏడాదిలో పలు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. పాన్ ఇండియా మార్కెట్‌లో మరో సినిమా 'రామ్ సేతు'తో రాబోతున్నారు. ఈచిత్రానికి అభిషేక్ శర్మ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం ప్రారంభం నుంచి అంచనాలు భారీగా ఉన్నాయి.. కాగా ఫైనల్‌గా ఈచిత్రానికి సంబంధించి పాన్‌ఇండియా ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను పరిశీలిస్తూ.. చాలా ఆసక్తికంగా ఉంది.. సాలిడ్ విజువల్స్‌తో ఆకట్టుకుంటోంది..



రామాయణంకు ఆధారం అయిన రామ్ సేతును దాని చుట్టూ జరిగే అన్వేషణలో అక్షయ్‌కుమార్ , సత్యదేవ్ తదితరులు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి? అనే విధంగా ట్రైలర్ కననఇపస్తోంది. సన్నివే శాలకు అనుగుణంగా భారీ విజువల్స్ చాలా బాగా ఉన్నాయి. ఈచిత్రానికి బిజార్జ్ స్కోర్‌ప్రత్యేకంగా నిలిచింది.. ఈచిత్రం పాన్‌ఇండియస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'నిన్నేచూస్తు'. గీతాలు విడుదల



శ్రీకాంత్ గుర్రం, బుజ్జి (హేమలతారెడ్డి) జంటగా రాబోతున్న చిత్రం 'నిన్ను చూస్తు'.. ఈచిత్రానికి కె.గోవర్ధనరావు దర్శకత్వం వహించారు.. వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మితమవుతున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఆడియోను ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ విడుదల చేశారు. ఈ పాటలకు మంచి స్పందన వస్తోంది. ఈచిత్రం ఈనెల చివరి వారంలో విడుదలకు సిద్ధమైందని నిర్మాత హేమలతారెడ్డి తెలిపారు. ఈచిత్రం ఆడియోను మణిశర్మగారు విడుదల చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. కుటుంబంలో ఎన్ని సమస్యలున్నా ప్రేమ ఎపుడూ ఓడిపోకూడదు అనే ఆలోచనతో పెద్దలకు ప్రేమి కులకు అర్థమయ్యేలా ఈచిత్రం ఉంటుందన్నారు. సీనియర్ నటుడు సుమన్, సుహాసిని, భానుచందర్, షాయాజీషిండే గార్ల సపోర్ట్ సినిమాకు ప్లస్ అయ్యిందన్నారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చటంతో ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ఇందులో రమణ్ రాథోడ్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈనెల 21న ప్రసాద్ ల్యాబ్స్‌లో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందని చివరి వారంలో విడుదల చేస్తామన్నారు..

విజయనగరం వార్త
25 Glorious years

# ఘనంగా సిరిమాను సంబరం





విజయనగరం (ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం ఘనంగా జరిగింది. సంప్రదాయబద్ధంగా పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం, బెస్తవారి వల ముందు నడవగా భక్తుల జయజయ ధ్వానాల మధ్య పైడితల్లి అమ్మవారు విజయ నగరం పురవీధుల్లో సిరిమాను రూపంలో మువ్వూరు ఊరేగి ప్రజలను ఆశీర్వదించారు. అమ్మ వారి ప్రతిరూపంగా సిరి మానుపై పైడితల్లి ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సిరిమాను రూపంలో పైడితల్లి అమ్మవారు తన పుట్టినిల్లు విజయనగరం కోట వద్దకు మూడుసార్లు ఊరేగి రాజ కుటుంబానికి దీవెనలు అందించారు. వారి కానుకలు స్వీకరించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రజలంతా తిలకించి పరవశించారు. సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాన్ని సిరిమానును, ఇతర రథాలను ముందుగానే ఆలయం వద్దకు తీసుకువచ్చారు. విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఆలస్యంగా ఉత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు వేరువేరు వేదికల నుంచి ఈ ఉత్సవాన్ని తిలకించారు. భక్తుల రాకను నిరోధించేందుకు ముందు జాగ్రత్త చర్యగా పలు కూడళ్ల వద్ద బలమైన బారికేడ్లను ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేశారు. మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ఉచితంగా త్రాగునీటి సదుపాయం కల్పించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా త్రాగునీరు, ప్రసాదాన్ని పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఉత్సవాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.









## పైడిమాంబకు పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర దేవదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ



విజయనగరం (ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి సిరిమా నోత్సవం సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవదాయ శాఖామంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మంగళ వారం పట్టువస్త్రాలను సమర్పించారు. ఆయనకు ఆలయ అధికారులు, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ప్రసాదాన్ని, జ్ఞాపికను అందజేశారు. మంత్రితో పాటు దేవదాయ శాఖ కమిషనర్ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ పైడితల్లి అమ్మవారి దయతో ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా మారాలని, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అమ్మవారు రాష్ట్ర ప్రజలను, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని చల్లగా చూడాలని కోరారు. అధికార వికేంద్రీకరణ, సమాన అభివృద్ధి కోసం ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదన చేసిందన్నారు. శ్రీకృష్ణ కమిటీ, శివరామకృష్ణ కమిటీ, జీఎన్ రావ్ కమిటీ సిఫార్సులు కూడా ఇదే విషయాన్ని చెప్పాయన్నారు. అమరావతికి కూడా అన్యాయం జరగదని, అక్కడ శాసన రాజధాని ఉంటుందని చెప్పారు. కానీ కొంతమంది నాయకులు దురుద్దేశ్యంతో, తమ స్వార్థం కోసం మూడు రాజధానులను అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి కనుసన్నల్లో వారితోనే అమరావతి పాదయాత్ర జరుగుతోందని, ఇదొక ఫేక్ యాత్ర అని మంత్రి ఆరోపించారు. మంత్రితో పాటు జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పైడిమాంబను దర్శించుకున్న మంత్రి బొత్స సత్యనారాయణ

### ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి : బొత్స ఝాన్సీలక్ష్మి



విజయనగరం (ప్రభాతవార్త)

శ్రీ పైడితల్లి అమ్మవారిని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శనం చేసుకున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేశారు. మంత్రితో పాటు ఆయన సతీమణి, మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి, కుమారుడు, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

**ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి : బొత్స ఝాన్సీలక్ష్మి :**

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి ఆకాంక్షించారు. మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. పందిరిరాట నుంచి ఉయ్యాల కంబాల వరకు జరిగే పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు జరుగుతాయని, లక్షలాది మంది తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని, పసుపు, కుంకాలు సమర్పించుకుంటారని చెప్పారు. అమ్మవారి చల్లని చూపు వల్ల పంటలు బాగా పండి, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారన్నారు. కరోనా లాంటి మహమ్మారి నుంచి కూడా అమ్మవారి దయవల్ల బయటపడ్డామని చెప్పారు. రానున్న రోజుల్లో అమ్మవారి ఉత్సవాలు మరింత వైభవంగా జరగాలని ఆకాంక్షించారు.

## పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనాలు

### కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించిన కలెక్టర్



విజయనగరం (ప్రభాతవార్త)

పైడితల్లి సిరిమానోత్సవం సందర్భంగా మంగళవారం పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాల నాయుడు, కొట్టు సత్యనారాయణ, స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నగర మేయర్ విజయలక్ష్మి, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా హాజరై ప్రజాప్రతినిధుల దర్శనాలను చేయించారు. ఉదయం నుంచి గుడి వద్దనే ఉంటూ దర్శనాలను క్రమబద్ధంగా జరిగేలా ఎప్పటికప్పుడు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం సిరిమాను ఏర్పాట్లను ఎస్పీ దీపికతో కలిసి కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించారు. తొలుత జిల్లా కలెక్టర్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మీడియాతో మాట్లాడుతూ గతలంలో ఎన్నడూ జరగనంత ఘనంగా ఈ ఏడాది ఉత్సవాలు, పండుగ జరిగిందన్నారు. గతం కంటే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, ఏ ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు గావించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల కోసం ఎంతో కష్టపడుతున్నారని, అమ్మవారి కృప ఆయనపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు.

## బ్రిడ్జి నిర్మించాలి

మెంటాడ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని కోనేటిగెడ్డ వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి ఎక్కువ కావడంతో మీసాల పేట కొంపంగి దాసరిపేట ఇద్దనవలస, చల్లపేట, కైలాం, జయతి, ఇప్పలవలస, కొండలింగాలవలస గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. జాతీయ రహదారి కొత్తరోడ్ జంక్షన్ నుంచి కొండలింగాలవలస గిరిజన గ్రామం వరకు ఆర్.అండ్.బి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. అయితే ఆయా గ్రామాల ప్రజలకు సౌకర్యాలు మొత్తం బస్సులను కూడా ఏర్పాటు చేశారు. ఆర్అండ్‌బి అధికారులు మీసాలపేట గ్రామం వద్ద రహదారిపై స్లాబ్ కల్వర్ట్ బ్రిడ్జి నిర్మాంచాడు. రోడ్డు వేసే సమయంలో బ్రిడ్డి ఎత్తు నిర్వహించకపోవడంతో ఆ బ్రిడ్జిపై నుంచి నీరు పారుతుంది. వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నిత్యావసర వస్తువులు తెచుకోవడానికి ఆయా గ్రామాల ప్రజలు గజపతినగరం వెళ్ళాల్సి వస్తోంది. మెంటాడ వచ్చి మెంటాడ మీదుగా పదిహేను కిలోమీటర్లు ప్రయానించి చట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తునానరు. కోనేటి గెడ్డపై బ్రిడ్డి వేగంగా నిర్మించాలని మీసాలపేట గ్రామ సర్పంచ్ మహంతి రామునాయుడుతో పాటు ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు ప్రజలు ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## సర్కార్ రైతులను ఆదుకోవాలి : సంధ్యారాణి

సాలూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త



సాలూరు మండలం మామిడిపల్లిలో గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాడైన పంటలను టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి పరిశీలించారు. మంగళవారం ఉదయం ఆ గ్రామానికి చేరుకున్న సంధ్యారాణి పార్టీ శ్రేణులతో కలిసి వెళ్ళి జరిగిన పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంటలు మొత్తం మునిగిపోయి మొక్కజొన్న మెలకలు వచ్చి పంటంఆ సర్వనాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని పంటలు పూర్తిగా పాడయ్యాయని పాడైన పంటలను ఖచ్చితంగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. గత మూడున్నరేళ్ళుగా వచ్చిన తుపాన్లకు, వరదలకు పాడైన పంటకు ఇంతవరకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదని ఖచ్చితంగా ఇప్పుడు రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి పాడైన పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత మృతికి సంతాపం

గరివిడి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



క్రామేడ్ నాగటి నారాయణ మృతికి యుటిఎఫ్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గరివిడి యుటిఎఫ్ కార్యాలయంలో నాగటి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. విద్యారంగానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి నారాయణ మృతి తీరని లోటు అని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, గరివిడి మండల ప్రతినిధులు సూరి శ్రీను, శాస్త్రి తదితరులు అన్నారు. విద్యావేత్తగా ఉపాధ్యాయ సంఘ నేతగా ఉపాధ్యాయ హక్కులు సాధనకై అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, కార్యశీలుడు అయిన నారాయణ అసువులు బాయడం బాదాకరమని వారు అశ్రునివాళులు అర్పించారు. ఆయన సేవలను వారు మననం చేసుకుని శ్రద్ధాంజలి ఘటించారుజ

## నష్టపోయిన పత్తి మొక్కజొన్న పంటలను సీఎం దృష్టికి తీసుకెళతా

పాచిపెంట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



ప్రకృతి వైపరీత్యాంతో గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా తడిచి ముద్దయిన పత్తి మొక్కజొన్న గింజలను డిప్యుటీ సిఎం రాజన్నదొర మండలంలో పద్మాపురం పంచాయతీ పరిధిలోగల పెంద్రగి వలస గ్రామంలో గడప గడప కార్యక్రమానికి మంగళవారం డిప్యుటీ సిఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా గడపగడప కార్యక్రమం అయిన అనంతరం రహదారిలో ఎండబెట్టిన పత్తి మొక్కజొన్న రైతులతో డిప్యుటీ సిఎం రాజన్నదొర రైతులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అరుగాలం శ్రమించి చేతికందిన పత్తి మొక్కజొన్న పంటలు రంగుమారి బరువు తగ్గిన పంటలపై రైతులు డిప్యుటీ సిఎంతో వారి సమస్యను వివరించారు. తుఫాన్‌కు నష్టపోయిన పంటలు వివరాలను సంబందించిన శాఖల క్షేత్రస్థాయిలో పంటల పొలాల్లో పర్యటించి వాటి నివేదికను సంబందిత అధికారులతో పాటు నాకు తెలియజేయాలని సంబందిత అధికారులకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యపైన సిఎం జగన్మోహన్‌రెడ్డితో చర్చించి రైతుబందు జగన్మోహన్‌రెడ్డి న్యాయం చేస్తారని రైతులకు భరోసా ఇచ్చారు. గడపగడప కార్యక్రమంలో డిప్యుటీ సిఎం ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన నవరత్న పథకాలను ప్రజల వద్ద వివరిస్తూ పథకాలు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. అర్హులైన ఎంరికైనా సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే సంబందిత వలంటీర్లకు సచివాలయ సిబ్బందిని తెలియజేయాలని ఆయన అన్నారు అదేవిధంగా గడపగడప కార్యక్రమంలో పలువురు గిరిజనులు దేశం హయాంలో ఇల్లు మంజూరైనప్పటికీ నిధులు రాక మధ్యస్థలను నిలిచిపోయాయని మంత్రి వద్ద వాపోవడంతో తక్షణమే స్పందించి వైఎస్సార్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు మంజూరు చేసిన ఘనత సిఎంకు దక్కిందని ఆయన అన్నారు. దేశం పార్టీ నాయకులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక లేనిపోని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అటువంటి మాటలు నమ్మొద్దని ఆన హితవు పలికారు. పచ్చకామెర్లు వచ్చిన వాళ్లు లోకమంతా పచ్చకామెర్ల అనే చందంగా దేశం నాయకులు మాటలు ఉన్నాయని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాయమాటలు పరిస్థితి ప్రజలకు లేదని ఆయన అన్నారు. ఈయన వెంట జడ్పీటీసీ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం, ఎంపిపి బి.ప్రమీల, ఎంపిడిఒ లక్ష్మీకాంతం, ఎంపిపి ప్రతినిధి వీరంనాయుడు మండల ఉపాధ్యక్షులు కె.దనంజయనాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు గౌరీశ్వరరావు, జిల్లా వైఎస్సార్ నాయకులు దండి శ్రీనివాసరావు, కోటికి పెంట సర్పంచ ఇజ్రాడ అప్పలనాయుడు, పాచిపెంట ఎంపిటిసి సభ్యులు దండి ఏడుకొండలు వ్యవసాయ సలహా మండల కన్వీనర్ ఎం.మదుసూదనరావు, పాచిపెంట ఎస.ఐ మామిడి వెంకటరమణ వివిధశాఖలకు చెందిన అధికారులు పోలీసు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిమానోత్సవమా..? వైఎస్ఆర్‌సీపీ ఉత్సవమా..?

### విశాఖపట్నంలో జరుగు జనవాణికు తరలిరండి

### జనసేన నాయకుడు ఆదాడ మోహనరావు

విజయనగరం (ప్రభాతవార్త)



అమ్మవారి పండుగ, విజయనగరం ఉత్సవాల పేరిట పట్టణంలో వైఎస్ఆర్‌సీపీ ప్రచార ఆరా భటమే తప్పా ప్రజలకు మేలు చేసిందేమీ లేదని జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు మంగళవారం విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రధానమైన కూడళ్ళ, చారిత్రక కట్టడాలు అయిన కోట, గంటస్థంభంనకు, మెయిన్ రోడ్, రైల్వే స్టేషన్ రోడ్డు పండుగ, ఉత్సవాల పేరిట వైఎస్ఆర్‌సీపీ రంగులతో విద్యుత్ కాంతులతో నింపారే తప్పా.. ప్రజల్లో ఆనందాన్ని నింపలేదని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమై-ందన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన మంచినీటికి బదులు, వర్షాలు పడుతున్న సమయంలో ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించకుండా బురదనీరును ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే చెల్లిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ ప్రజలకు మేలు చేయకుండా ఇటువంటివి చేయడం వల్ల ఖచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం దగ్గరలో ఉందని హెచ్చరించారు.

**జనవాణిను వినియోగించుకోండి :**

ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మేలు చేసేందుకు అవసరమైన పూరిష్కార దిశగా అడుగులు వేసే జనవాణి కార్యక్రమం ఈనెల 16వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు పార్టీలకు అతీతంగా జరిగే జనవాణి కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రజలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కృతం కాని సమస్యలపై ఆధారాలతో విజ్ఞప్తులు స్వయంగా పవన్ కళ్యాణ్ ఇవ్వవచ్చని వేదిక త్వరలోనే తెలియజేస్తామన్నారు.

## నానో యూరియా డమోనే్స్ట్రేషన్

బాడంగి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలో రేజేరు గ్రామంలో ఆత్మవారి సౌజన్యంతో ప్రదర్శన క్షేత్రాలను నానోయూరియా ప్రయోగాత్మకంగా పొలాల్లో పిచికారి కార్యక్రమం వ్యవసాయాధికారి కె.శిరీస ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి బి.నాయుని రమేష్ పొలంలో వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ నానోయూరియా డమోనే్స్ట్రేషన్ నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం వరి పంటలో పాము పొడగ తెగులు, బాక్టీరియల్ ఆకు ఎండు తెగులు సోకుతుందని వాటి నివారణకి హెక్సాకోనజోల్ నీటికికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పాల్తేరు గ్రామంలో పత్తి పంటని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పుష్పలత, విహెచ్ఎస్ చినతల్లి, భారతి పాల్గొన్నారు

## అన్నదాన ప్రసాద వితరణ

విజయనగరం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పైడితల్లమ్మ జాతర సందర్భంగా పోర్ట్‌సిటీ స్కూల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సుమారు రెండు వేల మందికి పైగా అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి. రాజు(శివ) వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వయిజర్ రోయినాఖాన్, డైరెక్టర్స్ మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## సంక్షేమ పథకాలతో అండ : ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు అండగా ఉంటాయని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. మంగళవారం గడపగడకులో భాగంగా ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు, తన సోదరుడు శంబంగి వేనుగోపాలనాయుడు 11సచివాలయం పరిధిలో 22 వార్డుల్లో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈయనతో పాటు వార్డు కౌన్సిలర్లు తెంటుపార్వతి, బుడా చైర్మన్ ప్రతినిధి ఇంటి గోపాలరావు, ప్రతీ ఇంటికి ప్రభుత్వం నుంచి విడుదల అయన పథకాలను చదివి వినిపించారు. ఎక్కడ సమస్యలు ఉన్నా మాదృష్టికి తేవాలని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి ప్రజలకు అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరాతీసారు. ప్రజలకు ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, కమీషనర్ ఎస్ శ్రీనివాసరావు, ప్రభుత్వ అధికార్లు పాల్గొన్నారు. ఇటీవల వాలంటీర్లుకు ఇంటర్యూ జరిపారు వారికి ఉద్యోగధృవ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అల్లుబాస్కరరావు, తదితర గ్రామ పెద్దలు ఉన్నారు.

12-10Pg10fBV:Layout 1 10/12/22 12:21 AM Page 1



# ఐపిఎల్‌ఛైర్మన్‌గిరీకి దాదా నో!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) అధ్యక్షుడు సౌరవ్‌గంగూలీ ఐపిఎల్ ఛైర్మన్‌పదవిని తిరస్కరించాడు. న్యూఢిల్లీలో బిసిసిఐ బోర్డు పాలకవర్గంతో జరిగినసమావేశంలో దాదాకి ఐపిఎల్‌ఛైర్మన్‌పదవి ఆఫర్ వస్తే గంగూలీ మాత్రం ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించినట్లు బిసిసిఐ వర్గాలు తెలిపాయి. భారత జట్టుకు దూకుడు నేర్పిన కెప్టెన్‌గా కితాబు అందుకున్న సౌరవ్‌గంగూలీ బిసిసిఐ అధ్యక్ష బాధ్యతలుచేపట్టకముందు బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) అధ్యక్షుడుగా రెండుసార్లుపనిచేసారు. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడుగా ఉన్నారు. మరికొంతకాలం ఆపదవిలో గంగూలీ కొనసాగే వెసులుబాటు ఉంది. కానీ బిసిసిఐ తరపున ఆతడిని అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్‌కు పంపించాలని బిసిసిఐ పెద్దలూశించారు. గంగూలీ స్థానంలో బిసిసిఐ అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీని నియమించాలనికూడా ఖరారుచేసారు. ఈక్రమంలోనే దాదాకి ఐపిఎల్‌ఛైర్మన్‌పదవిని ఆఫర్‌చేసారు. బిసిసిఐ అధ్యక్షుడుగాపనిచేసిన తాను బిసిసిఐలోని ఒక సబ్‌కమిటీకి అధ్యక్షుడిగా ఉండేందుకు దాదా ఇష్టపడలేదు. దాంతో రోజర్‌బిన్నీ మరికొంతకాలం వేచి ఉండక తప్పదన్న వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం బిసిసిఐ కోశాధికారి అరుణ్‌సింగ్‌ధుమాల్ త్వరలోనే ఐపిఎల్‌ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని చెపుతున్నారు.





## బిసిసిఐ ఛైర్మన్‌గా రోజర్‌బిన్నీ ఖరారు

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణమండలి ప్రస్తుత ఛైర్మన్ సౌరభ్ గంగూలీ అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్‌కువెళతారన్న అంచనాలమధ్య గంగూలీ తర్వాత బిసిసిఐ 36వ అధ్యక్షుడుగా మాజీ క్రికెటర్ రోజర్ బిన్నీ బాధ్యతలుచేపట్టనున్నారు. 1983లో ప్రపంచకప్ గెలిచినజట్టులో రోజర్‌బిన్నీ కూడా సభ్యుడు. ఆయన ప్రస్తుతంకర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లో ఆఫీస్‌బేరర్‌గా ఉన్నాడు. గతంలో సెలక్షన్‌కమిటీ సభ్యుడిగా కూడా పనిచేసాడు. 18వ తేదీజరిగే ఎన్నికలు వార్షిక సమావేశానికి సంబంధించి బిసిసిఐ ముసాయిదా ఎన్నికల జాబితాలో కెస్‌సిఎ కార్యదర్శి సంతోష్‌మోహన్ పేరుకుఉ బదులు ప్రతినిధి బిన్నీ పేరు బయటకు రావడంతో ఊహాగానాలుజోరందుకున్నాయి. అక్టోబరు 18వ తేదీ ముంబయిలో బిసిసిఐకి ఎన్నికలు జరుగుతాయి. వీటికి సంబంధించిననామినేషన్ల స్వీకరణ 11,12 తేదీల్లో ఉంటుంది. 13వ తేదీ నామినేషన్లుపరిశీలించిన తర్వాత ఉపసంహరణకు 14వ తేదీవరకూ తుదిగడువు ఇచ్చారు. ప్రస్తుత బిసిసిఐ కార్యదర్శి జైషా స్థానం మారకపోవచ్చు. బిసిసిఐ ఉపాధ్యక్షబరిలో రాజీవ్‌శుక్లాముందుంగా జాయింట్‌సెక్రటరీ పోస్టుకు దేబోజిత్ సైకియా, రోహన్‌జైట్లీలు పోటీపడుతున్నారు. లీగ్‌క్రికెట్‌ఛైర్మన్‌గా అంటే ఐపిఎల్ ఛైర్మన్‌గా అరుణ్‌ధుమాల్ ఎంపిక కావచ్చన్న ప్రచారం ఉంది. కేంద్ర మంత్రివర్గంలోని ప్రభావవంతమైన వ్యక్తి బోర్డు పదవుల ఎంపిక విషయంలోకీలకంగా ఉన్నట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి. ముంబయికి ముందురోజే చేరుకున్న బిసిసిఐ ఛైర్మన్ గంగూలీ డిల్లీలోని పెద్దలతోమంతనాలుసాగించినట్లు సమాచారం. అయితే రెండోసారి దాదాపదవీకాలం పొడిగించేందుకు వారంతా ఆసక్తిగా లేనట్లు తెలుస్తోంది.

## కేంద్రానికి స్విస్ ఖాతాల జాబితా..



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** స్విస్ బ్యాంకుల్లో భారతీయులు కోట్లాది రూపాయలను దాచినట్లు వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. అయితే ఈ నల్ల డబ్బును మన దేశానికి తిరిగి తీసుకు రావడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. అక్రమంగా స్విస్ బ్యాంకుల్లో భారతీయ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు భారీగా డిపాజిట్లు చేశారని చెబుతున్నారు. వీటి వివ రాలను అందించేందుకు గతంలో స్విట్జర్లాండ్‌కు చెందిన ఫెడరల్ టాక్స్ అడ్మినిస్ట్రేషన్‌తో భారత ప్రభుత్వం ఒప్పందం కుదు ర్చుకుంది. స్విట్జర్లాండ్ బ్యాంకుల్లో నల్లధనాన్ని దాచుకున్న ధనికులపై ప్రభుత్వం మళ్లీ గొప్ప విజయం సాధించింది. ప్రభు త్వ అభ్యర్థన మేరకు స్విస్ బ్యాంకులు భారతీయ ఖాతాదారుల జాబితాను మరో సారి విడుదల చేశాయి. భారత్‌కు లభించిన నాల్గవ జాబితా ఇది. ఇందులో అనేక ట్రస్టులు, కంపెనీల ఖాతాలు కూడా ఉన్నాయి. దర్యాప్తు ప్రభావితం కాకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వీటి వివరాలను బహిర్గతం చేయలేదని తెలుస్తోంది. స్విట్జర్లాండ్ భారతదేశంతో పాటు 101 దేశాలకు, 34 లక్షల ఖాతాదారులకు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇందులో భారత్‌కు చెందిన వందల మంది ఖాతాదారుల వివరాలు ఉండడం విశేషం. వరుసగా నాలుగో సారి వివరాలు పంచుకున్న దేశాల్లో భారత్ కూడా ఉంది. ఈ సమాచారాన్ని గత నెలలో అన్ని దేశాలకు పంపినట్లు తెలిసింది. దీని తర్వాత జాబితాను సెప్టెంబరు 2023 స్విట్జర్లాండ్ అందించనున్నట్లు తెలుస్తోంది. స్విస్ బ్యాంకుల్లో ఉన్న ఖాతాల వివరాలను ఆ దేశం కొన్ని దేశాలతో మాత్రం ఇప్పటి వరకు పంచుకోలేదు. రష్యాతో సహా 27 దేశాలకు ఈ వివ రాలను పంచుకోలేదని తెలు స్తోంది. భారత్ కూడా ఈ వివరాలను మోడీ ప్రభుత్వ హయాంలోనే తెలుసుకోగలి గింది. నాలుగో జాబితాలో ఆగ్నేయాసియా దేశాలు, అమెరికా, ఇంగ్లండ్, కొన్ని యూరప్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది. నరేంద్రమోడీ ప్రధాని కావడానికి ముందు బ్లాక్ మనీని మన దేశానికి తెచ్చి అందరి బ్యాంకు ఖాతాల్లో వాటిని వేస్తానంటూ ఎన్నికల వాగ్దానం చేసిన విషయం అందరికీ తెలిసిందే. అలా సెప్టెంబరు 2019లో స్విస్ బ్యాంకుల నుంచి ప్రభుత్వం తొలి జాబితాను అందుకుంది. ఆ తర్వాత ప్రతి సంవత్సరం ఈ వివరాలు పంచుకుంటామని అనేక దేశాలతో ఒప్పందాలపై స్విస్ ప్రభుత్వం సంతకం చేసింది.

## ఇ-కామర్స్ సంస్థల్లో పెరిగిన కొనుగోళ్లు



**ముంబై, అక్టోబరు 11:** దసరా, దీపా వళి ఇలారెండు పెద్ద పండుగలు ఒకే నెలలో రావడంతో పెద్ద ఎత్తున వస్తువు లను కొనుగోలు చేశారు. అంతే కాకుండా ఇ-కామర్స్ సైట్లు పెద్ద ఎత్తున ఆఫర్లను ప్రకటించడంతో ఏడాదంతా ఎదురుచూస్తున్న వాళ్లు ఈ సీజన్‌లోనే వస్తువులు కొనుగోలు చేశారు. అయితే సహ జంగా షాపింగ్ చేసిన వారిలో ఎక్కువగా పెద్ద పెద్ద పట్టణాలకు చెందిన వారుంటారని అనుకుంటాం. కానీ దీనికి భిన్నంగా చిన్న నగరా ల్లోనే ఎక్కువ షాపింగ్ జరిగిందని ప్రముఖ కన్స ల్టెంట్ సంస్థ రెడ్‌సీర్ తెలిపింది. ఈ యేడాది పండుగ సీజన్‌లో ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌పై జరిగిన అమ్మకాల్లో దాదాపు 60 శాతం వాటాను చిన్న నగరాలే దక్కించుకున్నాయని పరిశ్రమ వర్గాలు వెల్లడిం చాయి. దీని విలువ రూ.24వేల కోట్లుగా తేలింది. ఇదిలా ఉండగా, గతేడాది ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తం అమ్మకాల్లో 50శాతంతో టైర్ 2 పట్టణాలు మెట్రో, టైర్ 1 నగరాలతో సమానంగా అమ్మకాలను సాధించా యి. ఈ యేడాది ఇ-కామర్స్ సంస్థలు 27శాతం వృద్ధితో రూ.40 వేల కోట్ల విలువైన అమ్మకాలను నమోదు చేశాయి. ఈ మొత్తం ఒక్క ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ 62శాతం వాటాను కలిగి ఉండడం విశేషం. టైర్ 2 నగరాల్లో ఎక్కువగా షాపింగ్ చేశారు. ముఖ్యంగా ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, జియోమార్ట్ వంటి కంపెనీల్లో జరిగిన విక్రయాల్లో టైర్ 2 నగరానికి చెందిన వారే చేయడం విశేషం.

# టీమిండియాదే సిరీస్



## 99 పరుగులకే కుప్పకూలిన దక్షిణాఫ్రికా

## ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ కుల్దీప్‌యాదవ్

## ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ మహ్మద్‌సిరాజ్

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల సిరీస్ డిసైడర్‌మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై టీమిండియా చెలరేగిపోయింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టును ఏడు వికెట్ల తేడాతో చిత్తుచేసింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 100 పరుగుల టార్గెట్‌ను మూడు వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలోనే ఛేదించింది. మరో 185 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యం సాధించింది. గబ్బర్‌సేన సిరీస్ కైవసానికి అహరహం శ్రమించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కుల్దీప్‌యాదవ్, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా మహ్మద్‌సిరాజ్‌లు ఎంపికయ్యారు. 19.1 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 105 పరుగులుచేసింది. శుభ్‌మన్ గిల్ 57 బంతుల్లో 49 పరుగులు, శ్రేయస్ అయ్యర్ 23 బంతుల్లో 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ధావన్ ఎనిమిది, ఇషాన్‌కిషన్ పదిపరుగులతో నిరాశపరిచారు. దక్షిణాఫ్రికాలో బౌలర్ ఫార్చ్యూన్ ఒక వికెట్‌సాధించాడు. 100 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన టీమిండియాకు గిల్ అదిరిపోయే బోణీ ఇచ్చాడు. శిఖర్‌తోకలిసి స్కోరుబోర్డు పరుగులు తీయించాడు. అనవసరపు రన్‌కు ప్రయత్నించిన కెప్టెన్ శిఖర్ఎనిమిదిపరుగులకే రనౌట్ అయ్యాడు. దీనితో 42 పరుగులకే తొలి వికెట్ నష్టపోయింది. తర్వాత వచ్చిన ఇషాన్ రెండు బౌండరీలు కొట్టి మంచి టచ్‌లోకి వచ్చాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్ ఫార్చ్యూన్ బౌలింగ్‌లో డీకాక్‌కు క్యాచౌట్ అయ్యాడు. దీనితో 58పరుగులకు రెండో వికెట్ నష్టపోయింది. ఇక తర్వాత గిల్, శ్రేయస్ అయ్యర్ మరో వికెట్ పడకుండా టార్గెట్ దగ్గరకు తీసుకువెళ్లారు. అయితే అర్ధసెంచరీ దిశగా వెళుతున్న గిల్‌ను ఎంగిడి పెవిలియన్ బాటపట్టించాడు. దీనితోమూడు మ్యాచ్‌ల ఇరీస్‌ను టీమిండియా 2:1 తేడాతో కైవసంచేసుకుంది. ఇక ఛేజింగ్‌లో టీమిండియాకు ఇది 301వ విజయం. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 17.1 ఓవర్లలో 99 పరుగులకే ఔట్ అయింది. కుల్దీప్‌యాదవ్ 18 పరుగులకు 4 వికెట్లుతీసాడు. వమ్మద్‌సిరాజ్ 17 పరుగులిచ్చి రెండు, వాషింగ్టన్‌సుందర్ 15పరుగులిచ్చి రెండు, షెహ్‌బాజ్‌అహ్మద్ ఏడుపరుగులిచ్చి రెండు వికెట్లు దక్షిణాఫ్రికా పతనం శాసించారు. 4.1 ఓవర్లుమాత్రమే వేసిన కుల్దీప్ యాదవ్ ఓ ఓవర్ మెయిడిన్‌చేసి నాలుగు వికెట్లు తీసాడు. తన ఆటతీరుతో పాత కుల్దీప్‌ను తలపించాడు. వికెట్లకోసం భారత బౌలర్లు పోటీపడటంతో దక్షిణాఫ్రికా 99 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా అంతర్జాతీయ వన్డేల్లో అతితక్కువ స్కోరునమోదుచేసిన చెత్తరికార్డును సాధించింది. వన్డే క్రికెట్ చరిత్రలోనే ఆ జట్టుకు ఇది నాలుగో అత్యల్ప స్కోరు. ఇక టీమిండియాపై దక్షిణాఫ్రికాకు అదే అతితక్కువ స్కోరు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాజట్టుకు ఆదినుంచే టీమిండియా బౌలర్లు చుక్కలుచూపించారు.వరుస విరామాల్లో సఫారీ బ్యాటర్లు వికెట్లు నష్టపోయారు. మధ్యలో క్లాసెన్‌ప్రతిఘటించినా కుల్దీప్ దెబ్బకి మిగతా బ్యాటర్లు కుదేలయ్యారు. ఫామ్‌లో ఉన్నా తాత్కాలిక కెప్టెన్ డేవిడ్‌మిల్లర్‌కూడా నిరాశపరిచాడు.



## ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్ హార్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఇంగ్లండ్‌పై వన్డే సిరీస్‌ను గెలుచుకోవడంలోకీలకపాత్రపోసించిన భారత మహిళలజట్టు కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌సింగ్‌కౌర్‌కు అరుదైన ఘనత దక్కింది. ఐసిసి ప్రకటించిన 2022 సెప్టెంబరు ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించింది. పురుషులవిభాగంలో పాకిస్థాన్ వికెట్ కీపర్ మహ్మద్‌రిజ్వాన్‌ను ఎంపికచేసింది. వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన, బంగ్లాదేశ్‌కెప్టెన్ నిగర్‌సుల్తానాను పక్కకునెట్టి ఈ అవార్డును అందుకున్న మొదటి భారత మహిళాప్లేయర్‌గా హార్మన్‌ప్రీత్‌చరిత్ర సృష్టించింది. స్మృతినగర్‌లతో పాటు నామినేట్‌కావడమే కాకుండా ఈ అవార్డు గెలుచుకోవడం గర్వంగా ఉంది.

నాదేశానికి ప్రాతినిధ్యం వహిం చడం, ఇంగ్లండ్‌పై చరిత్రాత్మక వన్డేలో విజయంసాధించడం నాకెరీర్‌లో ఒక మైలురాయి అని పేర్కొంది. 23 ఏళ్ల తర్వాత లండన్‌గడ్డపై టీమిండియా గెలుపు నమోదు చేసింది. అప్పటికే 2:1 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ చివరి వన్డేలో క్లీన్‌స్వీప్‌చేసింది. 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌తో తన కెరీర్‌లో చివరిమ్యాచ్ ఆడిన సీనియర్‌పేసర్ ఝులన్‌గోస్వామికి వీడ్కోలుపలికిన సంగతి తెలిసిందే.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.